
ఆంధ్ర సచిత్ర వార

పత్రిక

28-4-67 40 పైసలు




నాకున్నది ఒకటే హృదయం. అది చేసినదొకటే స్నేహం
నేనెరిగినదొకటే ధర్మం. అది చూపినదొకటే మార్గం.
పద్మశ్రీ వారి
ప్రాణమిత్రులు
నిర్మాత: వి. వెంకటేశ్వర్లు • దర్శకత్వం: పి. పుల్లయ్య
కథ: మాటలు: ముళ్లపూడి వెంకటరమణ • సంగీతం: కె.వి. మహదేవన్ • ఫొటోగ్రఫీ: సెల్వరాజ్
ఆర్టు: ఎస్. కృష్ణారావు, సూరన్న • కూర్పు: ఎం.ఎస్. శంకర్ • స్టూడియో: శ్రీ సారథి
శ్రీఫిలింస్ రిలీజ్



కుటికురా
ఆయింట్‌మెంట్
మీ చర్మాన్నిగురించి
మంచిశ్రద్ధ వహిస్తుంది

కుటికురా ఆయింట్‌మెంట్ మొటిమలు, నూరేడుకాయలు మరియు పొక్కులను తొలగించేందుకు మీ చర్మంలో చాలా లోతుకు వెడుతుంది. కాలుట, ఒరసిన లేక పొడి చర్మము, కందిన చర్మము, కోసుకొనుట, పురుగు కాట్లు, గజ్జి మొదలైన చర్మ వ్యాధులకు ఉపశమనము కలిగిస్తుంది. బడలిన శరీరాన్ని ఉత్తేజపరచి మృదువుగా నున్నగా వుండేలా వుంచుతుంది.



2 సైజులలో లభిస్తోంది

కుటికురా ఆయింట్‌మెంట్

చర్మ రక్షణకు ప్రపంచమంతా ప్రఖ్యాతి పొందింది.

ఇది మీకు తెలియదా? ఎవరూ చెప్పలేదా?

చదివే అలవాటువల్ల అనేక కొత్త విషయాలు తెలుస్తాయి. అనుభవం, విజ్ఞానం ఎక్కువయి జీవితం ప్రతిభ ప్రజ్ఞలతో అనేకవిధాల అభివృద్ధి అవుతుంది అయితే నిత్యజీవిత తాపత్రయాలతో వందలకొలది ఖర్చుపెట్టి, ప్రతిదీ కొనిచదివే తీరికఉండదు. దానితో తెలుసుకోవలసిన అనేక మంచి విషయాలు తెలియకుండా పోతాయి. మీకా శ్రమలేకుండా యీలోటును భర్తీ చేయుటానికి ప్రతిసంవత్సరం అన్నిమంచి పత్రికలు, పుస్తకాలు, సంవత్సరమంతా అదేవృత్తిగా చదివి, వాటిలో అనుభవాన్ని ఆనందాన్ని, విజ్ఞానాన్ని, ఆశ్చర్యాన్ని ఎక్కువచేసే అనేక గొప్పవిషయాలు ఏరికూర్చి, "తెలుసుకో దగ్గవి" అనే పుస్తకరూపంలో సంవత్సరానికోభాగంగా తెలుగులో ప్రచురింపబడుచున్నది. చి రకు మిగిలేది, మనతోవచ్చేది, మనంచదివి తెలుసుకొనే విజ్ఞానం మాత్రమే. మొదటి భాగం తయారుగా వున్నది. ఇందులో మీరు వెంటనే తెలుసుకోదగ్గ అనేక రకాల అద్భుత విషయాలున్నాయి. పది సామాన్య జన్మలలోరాని అనుభవ ఆనందాలను, దీనొక్కసారి కాలక్షేపంగా, చదివినంతలో పొందగలరు. కుటుంబంలో అందరికీ ఉపయోగిస్తుంది. మీ యింట్లో విద్యార్థులకుకూడా ఎంతో లోకజ్ఞానం తెస్తుంది. చదవటం మొదలిడితే పూర్తి అయ్యేవరకూ మానరు. చదువులో యిదివరకు మీరుచవిచూడని ఎన్నో గొప్పరుచులు చూపిస్తుంది. దానెత్తు బంగారం అయినాసరే యివ్వకొని చదవదగ్గ విషయాలెందున్నాయి. ఒకసంవత్సర శ్రమఫలితం. రచన ఎ. యస్. మూర్తి, యం.ఏ. 320 పేజీలు. ధర పోస్టు ఖర్చులతోసహా రూ. 5. ఇది మీరు చదివేక, మీమనసాక్షిగా మీరనుకొన్నట్లు లేదనుకొంటే, మీకు పుస్తకం అందిన మూడు రోజుల్లో తిరిగిపంపిస్తే, ధరలో పోస్టుఖర్చు రూ. 1 పోను, మిగతా రూ.4 యదార్థంగా మీకువెంటనే తిరిగి పంపబడును. ప్రతిపేజీలోను రత్నాలలాంటి అనేక అమూల్య విషయాలున్నాయి. ఇవే మీరు స్వంతంగా తెలుసుకోవాలంటే అనేకవందలరెట్లు ఖర్చు శ్రమ అగును. అలాంటి శ్రమలేకుండా యిది మీకు అమర్చి పెట్టినట్లు అందుబాట్లో ఉంది. ముందుగా డబ్బు పంపనవసరంలేదు. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే పోస్టుఖర్చులతో సహా రూ. 5 లకు వి. పి. పోస్టులో పంపబడును. ఇదిమీరు త్వరపడవలసిన చక్కటి అవకాశం.

Swastik


అమూల్ నుంచి క్రొత్త పదార్థము!


అమూల్‌స్ప్రే

ప్రోటీన్లు అధికంగాగల బేబీ ఫుడ్



ఏ ఇతర పాల ఆహారంలోను
శరీర నిర్మాణ ప్రోటీన్లు
ఇంతకు మించి లేవు!





20 సెకండ్ల లోపుగా కరుగుతుంది...సులభంగా జీర్ణమవుతుంది!

బిడ్డ తన మొదటి రెండేళ్ళలోను బరువును నాలుగు రెట్లు అధికం చేసుకుంటూ త్వరగా పెరగాలి. ఇందుకు ఆధారమైన ప్రోటీన్ అమూల్‌స్ప్రే నుండి లభిస్తుంది. దీనిలో విటమిన్‌లు, ఇతర మంచి పదార్థములు కూడ వున్నాయి.

అమూల్‌స్ప్రేలో విటమిన్‌లు వున్నాయి. కార్బొహైడ్రేట్స్, క్రొవ్వు పదార్థములు, లోహపదార్థములు తదితర పోషకత్వపు పదార్థములు కూడ సరియైన మిశ్రమముగా వున్నాయి. నియాసిన్, సోడియమ్ అయొడైడ్, ఫోలిక్ ఏసిడ్ సహజ స్థితిలో వున్నాయి.


సులభంగా జీర్ణమవుతుంది

అమూల్‌స్ప్రే, యూరప్, యు.ఎస్.ఏ.లలో చేసే ఉన్నతమైన 'స్ప్రే డ్రైయింగ్' పద్ధతి ప్రకారం చెయ్యబడుటచే బాగా జీర్ణమగుటయే గాక పాలలోని ప్రోటీన్ యొక్క విశిష్టత, ఉత్తమత్వము ఉన్నతస్థితిలో వుంచబడతాయి.

అద్భుతంగా కరుగుతుంది

పేస్టు చెయ్యనవసరం లేదు. కావలిసిన వేడి నీటిలో అమూల్‌స్ప్రేను బాగా కలపండి. 20 సెకండ్ల లోపుగా మీ బిడ్డకు పాలు తయారవతాయి! పాలపీక అడ్డుకు పోదు.

మీ బిడ్డకి తగినది అమూల్‌స్ప్రే



అమూల్‌స్ప్రే మీకు
(500 గ్రాముల డబ్బాలు
(1 పౌనుకు పైగా
48 గ్రాములు)లో లభిస్తుంది

ASP/AS-1/67-TL

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

కయిరా డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ఆనంద్‌చే తయారు చెయ్యబడినది
మద్రాస్, ఆంధ్ర స్టేట్‌లలో పంపిణీ చెయ్యబడుతోంది.

ఉత్తరాలు

కథలు

కే నవీనూరించే మీ వారపత్రికలో 7.4.67 ప్రచురించిన 'ఆరనివగ' కథ చదివిన నాకు 'తీరని వ్యథ' కల్గింది. ఉదాహరణకి—ఆయన నడుస్తూ వుంటే ఎవరినైనా శపించగల మహిమవున్న 'రజర్షిలా' కనపడతాడు. (2) ఆయన బ్రాహ్మడయినా... పై వాక్యాల్లోవున్న మహిమ ఆయనకే (రచయితకు) తెలియాలి. బ్రాహ్మడనే పదం వాడటంలకీ, పైగా ఆ బ్రాహ్మడు రాజర్షిలా వున్నాడనటంలో మల్యాద్రి గారి (రచయిత) ఉద్దేశ్యం ఏమిటో!...(3) బాబా ఖాన్ కీడున్న ముసలబు పిలిచి.....అన్నాడు. (4) వెలిగిన చిచ్చుబుడ్డి చప్పుడు అంతరాయం కలిగించింది.

ఎస్. ఎన్. ఒ. ర్. ఆంజనేయులు (తెనాలి)

సీరియల్

ఈవారము సీరియల్ "జాహ్నవి హైమవతులు" ముగింపు చాలా చక్కగా రచయితగారు తీర్చి దిద్దారు. సీరియల్ కథ చాలా చిన్నదైనా అందులోనే కథనంతా యిమిడ్చి చక్కని శైలిలో రచయిత్రిగారు పాఠకలోకానికి అందజేశారు. యిలాంటి కథలు (సీరియల్స్) ప్రచురిస్తున్న మీకు ధన్యవాదములు, మరియు రచయిత్రి గారికి అభినందనలు. మున్ముందు యిటువంటి చక్కని సీరియల్స్ మీ (మా) పత్రిక ద్వారా మాలాంటి పాఠకులకు అందజేయగలరని ఆశిస్తాము.

"సుప్రభాతం" సీరియల్ కూడా చాలా బాగుంది. కాని మీరు తక్కువ పేజీలు మాత్రమే వేస్తున్నారు. త్వరత్వరగా ఎక్కువ పేజీలలో వేస్తే తొందరగా సీరియల్ ముగుస్తుందని భయపడుతున్నరని తలుస్తాము!

కుమారి కె. సునీలాకుమారి, సుశీలా. (హైదరాబాద్)

న్యూఢిల్లీ లేఖ

14-4-67 ఆంధ్ర సచిత్రవారపత్రికలో శ్రీకృష్ణ గారి న్యూఢిల్లీ లేఖ చక్కగా వున్నది. కొత్త పోకడలో పోయిన యీ లేఖలోని అధికార రాజకీయాలు గొడవ అస్మదాదులకు అనవసరం. కాని "తనకు నచ్చని రాజకీయవేత్తల కార్యకలాపాలను విమర్శించే పత్రికా రచయిత వ్యక్తి మర్యాదలను ఉల్లంఘించరాదు" అని ప్రముఖ రాజకీయ వ్యాఖ్యాతలలో ఒకరి అభిప్రాయం. శ్రీకృష్ణగారికి ఈ మాత్రం తెలియదనేటంత సాహసం నాకు లేదు. తెలిసే కూడా మరి "మదామ్ గాంధి" అనే వ్యంగ్య బిరుదును ఈ లేఖలో (శ్లేషార్థం) వారు అంత ఎక్కువగా, జుగుప్సాకరంగా ప్రయోగించడంలోని రాజకీయమేమిటో వివరించితే బాగుంటుంది. లేఖ ప్రారంభంలోనే "మదామ్ గాంధి" రెండుసార్లు ప్రయోగించారు. మొత్తం లేఖలో సుమారు ఇరవైసార్లు ఈ ప్రయోగం జరిగినది. ఇట్లు కవితాధోరణిలో, వ్యంగ్యధోరణిలో యీ పదాన్ని ప్రయోగించిన ఫలితంగా యీ లేఖలో శ్రీకృష్ణగారు సాధించినదేమి? విమర్శించడంలో తప్పులేని మాట నిజమే. మరి తిట్టడంలో కూడా తప్పు లేదా యేమి? ఇంతకూ 'మదామ్ సన్ యెట్ సెన్' "మదామ్ చాంగ్ షేక్" అనడంలోనూ "మదామ్ గాంధి" అనడంలోనూ తేడా లేదా! "మదామ్" అనే పదంలో అనౌచిత్యం లేకపోవచ్చు. పత్రికలలో వాడుతున్న పదమే కావచ్చు. కాని, ఇంగ్లీషులో యీ మాటకు ఉన్న సొంపు "మదామ్" లో కనిపించదు. పైగా "మదము"— మదంతో మదామ్ కుపయుక్త సంబంధం వ్యాకరణం ప్రకార మేర్పడి అర్థం అపార్థమవుతుందా అనిపించుతుంది. తెలిసో తెలియకో చాలకాలం పత్రికలో ప్రయోగించినంతమాత్రాన ఒక పదం రూఢి అయిపోదు. "తప్పును సరిదిద్దుకునేందుకు" వ్యవధి ఎప్పుడూ ఉంటుంది. అట్లాకాక ఈ లేఖలో మదామ్ గాంధి అని ప్రయోగించడంలో విశేష విభూదార్థమేమైనా ఉంటే విశదీకరించగోర్తాను.

వి. ఎస్. అవధాని (మద్రాసు)

పాఠకులకి మనవి

'1966 నవలల పోటీ' లో మూడవ బహుమతి పొందిన నవల వివరాలు ఈ సంచికలో ప్రచురిస్తామని గతవారంలో తెలిపాము. మూడవ బహుమతి పొందిన నవల "ఒడిది". రచయిత్రి శ్రీమతి కె. రామలక్ష్మి గారు. ఆమె పంపిన ఫోటో జీవిత విశేషాలు ఈ క్రింద యిస్తున్నాము.

"జననం: డిసెంబరు 31, 1930 (తూ. గో. జి.) మద్రాసు స్టెల్లా మేరీస్ కళాశాలలో బి. ఏ. పట్టా పుచ్చుకున్నాను. కీ. శే. శ్రీ ఖాసా సుబ్బారావుగారి స్వతంత్ర పత్రికలో ఉప సంపాదకత్వం వహించాను.

1955 లో శ్రీ ఆరుద్రతో వివాహం. మాకు ముగ్గురు ఆడపిల్లలు. 1957 లో గృహలక్ష్మి స్వర్ణ కంకణం పుచ్చుకున్నాను. రచన వృత్తిగా స్వీకరించేదాకా నేనేం వ్రాయనేలేదు. పత్రికాఫీసులో చేరిన తరువాతే వ్రాయడం ప్రారంభించాను. చిన్న నవలలూ, కథానికలూ చాలా వ్రాశాను.



శ్రీమతి కె. రామలక్ష్మి

రచించిన ప్రతి వ్యాసం ఉత్తమసాహిత్యం అవదని వ్యాస సంపుటాలు ప్రకటించలేదు. వ్రాయడానికి నాకు మూడ్సు సదుపాయాలలాంటివి అక్కరలేదు. వ్రాయదలిస్తే రాయడం, లేకుంటే వూరుకోడం నాకు అలవాటు. రచించడానికి నాకు పెద్ద ప్రోత్సాహమంటూ అవసరంలేదు. ఆధునిక సాహిత్యం మాత్రమే ఇదివరకు చదివేదాన్ని. శ్రీ ఆరుద్ర ఆంధ్ర సాహిత్య చరిత్ర వ్రాయడం ప్రారంభించిన దగ్గర నుంచి ప్రాచీన సాహిత్యం కూడా చదవాలని కొత్త అభిలాష ఏర్పడింది. వ్రాయడం ఒక సాంఘిక బాధ్యత అని నేను అనుకోకుండా సరదాకిమాత్రమే వ్రాస్తాను. తెలిసినవాళ్లని పాత్రలుగా స్వీకరించడం అలవాటు లేదు. సంఘటనలే నా కథలకి ప్రాతిపదికలు. ఇంతకంటె చెప్పుకోతగిన విశేషాలు మరేమిలేవు. అన్నట్టు నేను అడపాదడపా 'మగపేరు'తో సీరియల్స్ వ్యాసాలూ అవి వ్రాశాను!"

* * *

నవలల పోటీని జయప్రదంగా నిర్వహించడానికి తోడ్పడిన రచయిత(త్రు)లందరికీ మా కృతజ్ఞతలు.

—సం||

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 28—4—'67
ప్లవంగనామసం॥ చైత్రమాసం బహుళ చవితి

సంపుటము : 59 సంచిక : 33

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60
విడిప్రతి	0.40

ఇతరదేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	42.00
అర్ధసంవత్సర చందా	21.00

విషయానుక్రమణిక

ముఖచిత్రం: శ్రీ కమీరా
(చిత్రకారుడు: శ్రీ కె. శేషగిరిరావు)

కథలు :

మాడితే దనిదారం — 16
ఏది నిజం? — 38
భ్రమ — 48
విజయ — 54

సీరియల్ నవలలు:

మట్టిబొమ్మలు — 24
పూర్వాసంధ్యా ప్రవర్తతే... — 32

శీర్షికలు, వ్యాసాలు, సినిమా.

ఉత్తరాలు — 4, ఉమెన్-కార్నర్ — 5, వ్యాధిశ్రీలేఖ — 6, లోకంపోకడ — 7, గోల్డ్ ఫింగర్ — 8, అవీ-ఇవీ — 10, అహో — 12 పెదడాకి మేత — 14, వారఫలం — 22, వనితాలోకం — 31, చిత్రసమీక్ష — చిత్రలహరి — 60, పుస్తకాలు — 64.




శ్రీకృష్ణ

రాష్ట్రపతి ఎన్నికలో
ప్రతిపక్షాన్ని కూడగట్టుకోవాలన్న ప్రధాని యత్నాలు

మనుషులకీ, ఒక దేశానికి సంబంధించి గంతవరకూ విధి అన్నది తన అధ్యాయాన్ని ముగించదు. వెయ్యి సంవత్సరాల అనంతరం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడం భారత దేశం గమ్యం. భారతదేశానికి మూడవ ప్రధానిగా రావటం శ్రీమతి ఇందిరాగాంధీ గమ్యం. ఆమె యొక్క, తద్వారా దేశంయొక్క గమ్యం అంధకారంతో కూడి గతుకులతో ప్రమాద భరితమై యున్న బాటపై పరుగులు తీస్తున్నది. ప్రధానిగా ఆమె పదవి స్వీకారంచేసిన నాటి నుంచి ఆమె ఎన్నో పోరపాట్లను చేస్తూ వచ్చారు. అది స్పీకర్ ఎన్నికతో ప్రారంభం అయింది. తర్వాత డెప్యూటీ స్పీకర్ ఎన్నిక, పార్టీ కార్యాచరణ సంఘం ఎన్నిక. రాష్ట్రపతి పదవికి పోటీచేయడానికి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎన్నుకోడం అన్నింటినీ మించినది.

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ కార్యాచరణ సంఘం ఎన్నిక ఒక రహస్యకథ. లోక్‌సభలో కొత్తవారు ఉన్నారు కాబట్టి బడ్జెట్ సమావేశం జరుగుతున్న సమయంలోనే ఈ ఎన్నిక జరపాలని మొదట సూచింపబడింది. మరోవైపు గతవారం చెప్పినట్లు యు. పి. లో గుప్తా మంత్రి వర్గం పతనం కారణంగా శ్రీమతి ఇందిరా గాంధీ ఎక్కువ మంది పార్లమెంటరీ సెక్రటరీలను, మరి కొంతమంది స్టేట్, డెప్యూటీ మంత్రులను వేసుకొని మొత్తం మంత్రుల జాబితాను 72కు పెంచాలను కున్నారు. ఇది యిరువైపులా పదునున్న కత్తిలాంటిది. ఆమె తనవారిని పెంచుకోడం ద్వారా పార్లమెంటరీ కార్యాచరణ సంఘంలో మెజారిటీని సాధించడానికి, వాయిదా వేయబడిన ఎన్నికలు జూన్‌లో జరిగినట్లయితే, అనుకూలంగా ఉండటానికి వీలయి వుండేవి. ఆమె ప్రధాని పదవికి ఏదైనా అంబాతరం వచ్చినప్పుడు ఆమె, ఆమె అనుయాయులు కలసి యు. పి. నాటకాన్ని ఆడదామనుకున్నట్లు ఉద్దేశ్య పడినట్లు తెలిసింది. పార్టీలోని ఆమె ప్రతిపక్షంవారు ఈ తంతుని కనిపెట్టి ఏప్రిల్‌లోనే ఎన్నికలు జరగాలని పట్టు పట్టారు.

ఈ నాటకంలోని రెండో అంకం: ఎన్నికలన్నవి. పూర్తిగా విస్మరించి ఏక గ్రీవంగా ఎన్నిక జరగడానికే ప్రాధాన్యతని యివ్వాలన్న నినాదం. దీనికి తగిన ప్రోత్సాహాన్ని యిచ్చిన ప్రధానపాత్రధరులు శ్రీ ఇందర్ గుజ్రాల్ వంటివారు. అంతకు 15 రోజుల క్రితమే పార్టీనాయకత్వానికి పోటీ ఉండాలన్నవారలూ వీరే. ఒక పథకాన్ని రూపొందించి దానిక్రింద ముగ్గురు ఉన్న ఓ సంఘాన్ని ఏర్పరిచి అభ్యర్థులు తాము పోటీ విరమించుకుంటున్నట్లు వీరికి రాసి పంపాలన్నారు, ఎవర్ని అభ్యర్థులుగా నిలబెట్టాలన్న విషయం ఈ ముగ్గురు తెలివైన వ్యక్తులకే వదిలేస్తూ.



ప్రపంచబాంక్ ఆర్థికాభివృద్ధి సంస్థ డైరెక్టర్ శ్రీ కె. ఎస్. కృష్ణస్వామి

ఈ సన్నాగంలో చాలామంది రాజ్యసభ సభ్యులు చిక్కుకున్నారు. లోక్‌సభలో యిది పనిచెయ్యలేదు. అందులోని నాయకుడు లేని ప్రతిపక్షం. పోటీఉండాలని పట్టుపట్టింది. కొత్త సభ్యులందరికీ తెలియపరిచేందుకు ఓ పట్టీ అందరి మధ్యకూ పంపబడింది. కార్యాచరణసంఘంలో ఇది శ్రీమతి ఇందిరా గాంధీకి మెజారిటీని సంపాదించి ఉండేదే! కాని విఫలమైంది, శ్రీమతి గాంధీగారి పక్షీ ఓడిపోయింది. పార్టీ కార్యాచరణసంఘంలో కనీసం ఒక సంవత్సరం ఆమెకు కలిసి రాని కాలంగా ఉంటుంది.

నెలరోజుల క్రితమే చెప్పినట్లు రాష్ట్రపతి పదవికి పోటీగా శ్రీ జాకీర్‌హుస్సేన్ గార్ని నిలబెట్టటం శ్రీమతి గాంధీగారి ఎన్నికే. దీనికి గట్టి చేయూతనిచ్చింది శ్రీ వై. బి. చవాన్. ఎందుకంటే శ్రీ మొరార్జీదేశాయి దీనికి వ్యతిరేకులు.

డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌గార్ని రాష్ట్రపతిగా ఎన్నుకొనకపోయినట్లయితే విదేశాల్లో భారతదేశంగురించి ఉన్న సద్భావానికి కళంకం ఏర్పడగలదని శ్రీ వై. బి. చవాన్ అంటున్నారు.

డి. ఎం. కె. చేత ఓడింపబడిన శ్రీ కామరాజ్ అంత బలమైన స్థానంలో లేరు. మూడునెలల క్రితం చెప్పినట్లుగా ఇప్పుడు ఏ విషయాన్ని ఆయన గట్టిగా చెప్పలేకుండా ఉన్నారు. మరాఠా కాంగ్రెస్‌లో జరిగిన కుట్ర ఫలితంగా శ్రీ ఎస్. కె. పాటిల్ కూడా ఓడిపోయారు. శ్రీ అతుల్య ఘోష్‌దికూడా అలాంటి స్థితే. దానికి విరుగుడుగా పార్లమెంటరీబోర్డులో చాలామంది తన కనుకూలమైనవార్ని—కాశ్మీర్ ముఖ్య మంత్రితోసహా – శ్రీమతి గాంధీచేర్చుకోడంలో సఫలీకృతులైనారు.

లాను రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఓటుని సంగీకరించడానికి సిద్ధంగా

లోటున్న శ్రీ కామరాజు విశదంచేశారు. శ్రీమతి గాంధీ ఎన్నిక చేసుకున్న వ్యక్తి డాక్టర్ జాకీర్ హుస్సేన్. ఈ ఎన్నిక ఫలితంతో ఆమె నిలబడగలదో లేదో తేల్చిపోతుంది.

డాక్టర్ రాధాకృష్ణన్ చాలా గౌరవనీయమైన పాత్ర నిర్వహించారు. తాను పదవిని కొనసాగించడంపై తన ప్రధాన మంత్రి ప్రవర్తించిన విధానాలతో విసుగెత్తిపోయారు. అందుకనే ఆయన దేశానికి, తాను కాంగ్రెస్ వ్యక్తికాకుండా పదవీ విరమణచేయాలని కోరుతున్నట్లు చెప్పారు

ఇక డాక్టర్ జాకీర్ హుస్సేన్‌గారి మాట : 1967 ఏప్రిల్ 2వ తేదీన న్యూఢిల్లీలో మాట్లాడుతూ "భారతీయులలో ప్రబలిపోతున్న అధికారవ్యామోహం పట్ల" ఆయన చాలా వ్యాకులతను ప్రదర్శించారు. ప్రజలు స్వార్థపరులైనారని, ఇతరులకు, దేశానికి ఏమైందోకూడా పట్టనట్లు ఉన్నారని ఆయన అన్నారు. తాను మరోసారికి, ఉపరాష్ట్రపతిగా పదవిని కొనసాగించదలుచుకోలేదని, దానికి కారణం రాజ్యసభకు అధ్యక్షతవహించవలసిన ప్రతి రోజూ తానెంతో బాధకు గురి అవుతున్నానని అన్నారు. అయినా ఒడిదుడుకులలోనున్న ఒకదేశానికి అధ్యక్షతను వహించే భారాన్ని తీసుకోడానికి యిష్టపడుతున్నారు ఇది అధికారవ్యామోహం కాదంటే ఆ మాట తన అర్థాన్నన్నా, కోల్పోయిఉండాలి, లేక మనుష్యులకే విచక్షణాజ్ఞానం నశించి ఉండాలి.

శ్రీమతి గాంధీ ప్రతి పక్షంవారి ఎత్తులను నిరసించారు. ప్రధాన న్యాయమూర్తి ఎన్నికలో కూడా అభిమానం ప్రదర్శింపబడింది.

ఇక ఎత్తులకు సంబంధించినంతవరకూ, శ్రీమతి ఇందిరా గాంధీ రికార్డు కూడా అంతసంతృప్తికరంగా ఉండదు. ఏకీభావాన్ని సాధించడానికి ప్రతి పక్షాన్ని తమ వైపు లాక్కొనటానికి ప్రయత్నించారు. డెప్యూటీ స్పీకర్ ఎన్నిక యిందుకు తార్కాణం. డెప్యూటీ స్పీకర్ పదవికి అభ్యర్థిని ఒకరిని నిలబెట్టారు. ఏకగ్రీవంగా ఎన్నిక జరగాలని ప్రతిపక్షాన్నికోరారు. ప్రతిపక్షం శ్రీ కుంతేను నిలబెట్టింది. శ్రీ చవాన్ ఆమెను వొత్తిడి చేశారు. ఎందుకంటే శ్రీ కుంతే ఆయన మిత్రబృందంలోనివారు కాదు. ఇక రెండోది శ్రీమతి గాంధీ సూచించిన వ్యక్తి ఆయన మిత్ర బృందంలోనివారు. ప్రతిపక్షంతో చేసుకున్న వొప్పందం ప్రకారం ఆయనను నిలబెట్టారా అని అడిగినప్పుడు ఆమె లోక్‌సభలోనే ఉన్నారు కానీ ఆమె నుంచి ఏ సమాధానమూ రాలేదు. అప్పుడు ప్రతిపక్షం ఒక వ్యక్తిని సూచించగా, ప్రతిపక్షం తాము అభ్యర్థిని సూచించడానికి కొంత కాల పరిమితి ఉందని శ్రీమతి గాంధీ వివరించారు. ఇదేవిధంగా యింతకుముందు ప్రతిపక్షం ఆమెను చేయమన్నప్పుడు ఆమె చేయలేక పోయారు. ఇంతకుముందు ఏ దేశంలోనూ ప్రధానమంత్రి ఎదురుగా ప్రతిపక్షనాయకుడు "ప్రధాని మన పరోక్షంలో, ఏవో కొన్ని సత్యదూరములైన కారణాలు చెప్పడానికి, ఎన్నుకున్నారు" అని అడగలేదు. రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఏకీభావాన్ని సాధించేందుకు ప్రతిపక్ష నాయకులను శ్రీమతి గాంధీ తనను కల్సుకోవలసిందిగా ఆహ్వానించారు. కానీ వారు నిరాకరించారు.

ఇక ప్రధానన్యాయమూర్తికి సంబంధించినంతవరకు కాంగ్రెసువారు, ముఖ్యంగా కీర్తిశేషులైన శ్రీ నెహ్రూ, భారత న్యాయవ్యవస్థను పాడుచేయటంలో పూర్తిగా కృతకృత్యులైనారు. బ్రిటిష్‌వారి కాలంలో పదవీవిరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు హైకోర్టులో న్యాయవాదవృత్తి అవలంబించడానికి అనుమతించేవారు కారు. కీ. శే. నెహ్రూ పదవీవిరమణచేసిన హైకోర్టు జడ్జిని గవర్నరుగా నియమించారు. మరో విషయం యేమంటే శ్రీ చాగ్లాని మొట్టమొదట రాయబారిగా నియమించారు. ప్రస్తుతం ఆయన మంత్రిపదవిలో ఉన్నారు. న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు కొన్ని నెలలో పదవీవిరమణచేయనున్నారు. కానీ తమ విరమణకాలాన్ని యింకా ముందుకు త్రోయాలని నిర్ణయించేసుకున్నారాయన.

విజయావకాశాలు పరిసమానంగా ఉన్నాయి, డాక్టర్ హుస్సేన్ ఓడిపోవటం జరిగితే శ్రీమతి గాంధీ చిక్కుల నెదుర్కోక తప్పదు. ●

లోకం పోకడ

ఈ మధ్య దేశంలోని రెండు అత్యున్నత పదవుల సందర్భంలో జరిగిన పరిణామాలు నాకు విచారం కలిగించాయి. రిటయిర్ కావాలనే నా నిర్ణయాన్ని బలపరిచాయి.

— డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 9—4—67

* * *

— 1957 లో బొంబాయి జనాభాలో మహారాష్ట్రుల శాతం 54, నేడు అది 38 శాతం మాత్రమే.

— ఆర్గనయిజర్ 9—4—67

* * *

— కాంగ్రెసులో అపసరణవాదులు చాలా మంది వున్నారు. అందుచేత అపసరణ ప్రమాదము ద్రా. ము. క. నుంచి కాక తమిళనాడు కాంగ్రెసు నుంచే వస్తుంది.

7—4—67 'నవ్' లో 'ఎం. ఆర్.'

* * *

— నిజాయితీ కలవాడనే పేరు ఉన్న శ్రీ చరణ్ సింగ్ ఒకప్పుడు ఉ. ప్ర. కాంగ్రెసు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. పదవిలో వుంటూ ఆయన ప్రజలమీద దుర్భరమయిన బరువు పడకుండా వారికి న్యాయం చేకూరేందుకు చేసిన కృషి ఏమిటి?

8—4—67 'మెయిన్ స్ట్రీమ్.'

* * *

— దేశంలో రాజకీయాలు కేవలం 'కాన్సెన్సస్' పద్ధతిమీదనే జరుగుతున్నవని నటించి లాభంలేదు.

12—4—67 టైమ్స్ ఆఫ్ ఇండియా

* * *

— ఆయన (ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఎండ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ లక్ష్మీ నివాస్ బిర్లా) సేవని రష్యన్లు కూడా గుర్తించి 19 3 లో ఒక పతకం బహూకరించారు.

12—4—67 ఎకనామిక్ టైమ్స్

* * *


— లెనిన్, స్టాలిన్‌లకింద ఇబ్బందిగా ఉండే రచయితలని కాల్చి చంపెయ్యటానికి వీలు ఉండేది. వారి వారసులకింద అటువంటి వారిని కారాగృహానికిగాని, పిచ్చాసుపత్రికిగాని పంపవచ్చు. నిజంగా అభివృద్ధి చాలా గొప్పది

స్పెక్టేటర్ పత్రికలో టిబోర్ షామ్యులె.

* * *

— మీనన్ ముఖ్య ప్రత్యర్థి జనసంఘం అభ్యర్థి ముకుందరావ్ అగాస్కర్. పోయిన సారి ఈయన పెద్ద మొత్తం వోట్లే సంపాదించుకున్నారు కాని వోడిపోయారు.

2—4—67 'లింక్' వారపత్రిక




గోల్డ్‌ఫింగర్ తన్ను తాను పరిచయం చేసుకోగానే అమెరికాలోని పెద్ద దొంగలు ఎక్కడివాళ్ళక్కడ నిశ్శబ్దంగా ఉండిపోయారు...

'అనేక అక్రమాలు చేసి ఇరవై సంవత్సరాల్లో అరవై మిలియన్ డాలర్లు సంపాదించాను...'

'ఇక యితరమైనవాటిలో బంగారు గసగసాల పంపకందారుల స్థాపకుడ్ని. ఇక హాపీ లాండింగ్ ట్రావెల్ ఏజన్సీ మీరంతా అత్యవసర సమయంలో ఉపయోగించినదే...'

'మంచిది. మాకు తెలిసిందే!'

'ఇక మిగతావి ఎన్నో ఉన్నాయి. ఏదీ విఫల యోజనం కలేదు. కాబట్టి నా—మన—ఈ వృత్తిని నేను బాగా అవగాహన చేసుకున్నానన్నది మీకు తెలుసునే ఉంది.'



బాండ్ యిష్టపడ్డాడు. మూడు నిమిషాల్లో గోల్డ్‌ఫింగర్ దొంగల ముఠావాళ్ల దృష్టిని తన వైపు పూర్తిగా ఆకట్టుకున్నాడు...'


'దాదాపు పదిహేను బిలియన్ డాలర్ల విలువ చేసే ఓ వ్యవహారంలో నీకు నేను వాటా యిస్తాను.'

'అవును. అంటే ఫెడరల్ రిజర్వ్‌బాంక్, ది ఫెడరల్ మింట్, కెన్‌టక్కీలోని ఫోర్ట్‌నాక్స్‌ని దోచెయ్యడమనా. ఏది?'

'ఫోర్ట్‌నాక్స్!'

'మిస్టర్ మీరు పొరపడుతున్నారు. మీరు నిదానంగా ఆలోచించి మాట్లాడాలి...'

'సారీ—మా వాళ్లల్లో ఎవరూ అంతపెద్ద బాంక్‌ని దోయలేరు!'



ఫోర్ట్‌నాక్స్‌ని దోయాలన్న గోల్డ్‌ఫింగర్ ప్రతిపాదన విన్న తర్వాత నిట్టూర్పులు, పరిహాసాలు బయల్పడ్డాయి. పెద్ద తలలు సమాధాన పడలేదు...

'మీలో కలిగిన ఈ సంచలనం నేనూహించనిది కాదు. నేను చెప్పేది పూర్తిగా వినండి.'

'ఇది ఫోర్ట్‌నాక్స్‌కి సంబంధించిన పూర్తి వివరాలను చూపే మాప్.'

'బులియన్ ఖజానా వివరాలు ఇంకొద్ది సేపట్లో మీకు తెలుస్తాయి. దాన్నిగురించి నాకు ఎక్కువే తెలుసు అని నేను చెప్పగలను.'




'ఫోర్ట్‌నాక్స్ మిగతా కోటలకంటే ఛేదించటం అసాధ్యమైనదేమీ కాదు.'

'వినండి, షామస్, మూడో సంరక్షకుడు అక్కడున్నాడు. మీకు తెలీదా?'

'అది బల్లెంకొన మాత్రమే మిస్టర్ రింగ్...'

బాండ్ జాగ్రత్తగా వింటున్నాడు! గోల్డ్ ఫింగర్ రహస్య సేవాదళం దేన్నీ వదిలిపెట్టినట్లు లేదు.

'ఫోర్ట్‌నాక్స్‌లో వున్న మిలిటరీ యుద్ధ రీతి ఈ క్రింది విధంగా ఉంటుంది...'



ఫోర్ట్‌నాక్స్ గురించిన వివరణను పూర్తిచేశాడు గోల్డ్‌ఫింగర్. అది చాలా సరిగ్గా ఉంది. ప్రతి విషయం పరిశీలించబడింది...

'చివరికి విలువంపుగా కట్టిన కట్టడాన్ని ఎదుర్కోవాలి. అది సాధిస్తే 15 బిలియన్ డాలర్ల విలువ గల బంగారపు అచ్చులు లభ్యమవుతాయి.'

'మిస్టర్ మీరు దాన్ని సాధిస్తే అది 'నేరాల్లో పెద్దనేరం' అనిపించుకుంటుంది.'

'మంచిది. ఈ పథకం అమెరికా చరిత్రలోనే పెద్ద కుట్రతో మనకు సాధ్యపడుతుంది.'



గోల్డ్‌ఫింగర్ తన పథకాన్ని వివరించడానికి ముందుగా బాండ్ అందరి ముఖాలను ఏకాగ్రతతో జాగ్రత్తగా కనిపెట్టాడు.

'మనం అందరం అతిరహస్యంగా ప్రవర్తిస్తామనే ప్రమాణం చేసి తీసుకోవాలి?'

'సరే'

'అలాగే మిస్టర్ హూసిట్...'

'న మాట కూడా తీసుకోండి!...'

'పాతమోటార్ల' అమ్మేవాడి గొంతులా స్ప్రింగర్ కంఠం బాండ్‌కి వినిపించింది..

పట్టిక: హాజరైనవారు: హెల్మట్ ఎం. స్ప్రింగర్ గాంగ్. డెట్రాయిట్. జెడ్ మిడ్‌నైట్. మియామి, హవానా. బిల్లీ (గ్రిన్నర్) రింగ్ మెషీన్, చికాగో జాక్ స్ట్రాప్...స్ప్రింగర్ లాగ్...

(ఇంకా వుంది)

అవీ - యివీ...

మద్రాసు మంత్రిమండలికి సన్మానం

ద్రావిడ మున్నేట్ర కజగం ఘనవిజయాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మంత్రివర్గాన్ని అభినందిస్తూ, మద్రాసు జర్నలిస్టుల యూనియన్, గౌరవ సన్మాన సభను ఏర్పాటు చేసింది. జర్నలిస్టుల హక్కులను పరిరక్షించేందుకు తామెప్పుడూ సిద్ధంగా వుంటామని శ్రీ అన్నాదురై అన్నారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ యస్. రామనాథన్ నివేదికను చదివారు. కార్యదర్శి శ్రీ యమ్. యస్. శర్మ ఆహూతులకు కృతజ్ఞతలు తెల్పారు.

సినిమా కథల పోటీ ఫలితాలు

ప్రముఖ చలనచిత్ర దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు ఇదివరలో మంచికథల కోసం ఒక పోటీని ఏర్పరచారు. పోటీకి రెండువందల కథలకు పైగా వచ్చినా, ఏ ఒక్కటీ చలనచిత్ర నిర్మాణానికి అనువైనదిగా ఉండకపోవడంచేత రెండు ఉత్తమ రచనలకు బహుమతిని ప్రకటించారు. అందులో శ్రీమతి సి. ఆనందారామం గారి 'ఆత్మబలి'కి మొదటిబహుమతి వెయ్యి రూపాయిలు, శ్రీమతి నాగులూరు శారతా దేవిగారి 'రాగవతి'కి రెండవ బహుమతి ఐదువందల రూపాయిలు ఇచ్చినట్లు శ్రీ వి. మధుసూదనరావు తెలియపరుస్తున్నారు.

ఆర్వో ఫిల్మ్

డచ్ కొమరాలండ్ ఆర్వోఫిల్మ్ ఎగుమతుల (బెర్లిన్) డిప్యూటీజనరల్‌డైరెక్టరు శ్రీ డబ్ల్యు వెడ్జైర్ ఫోటోగ్రఫీ సామానులఉత్పత్తిదారులసమాఖ్య (బెర్లిన్) డిప్యూటీ జనరల్ డైరెక్టరు శ్రీ హెచ్. డి. బ్రాన్ ఆగమనాన్ని పురస్కరించుకొని ఆర్వోఫిల్మ్ మద్రాసు విభాగానికి మేనేజింగ్ పార్ట్‌నర్‌గా వుంటున్న శ్రీ ఎ. వి. మెయ్యప్పన్ ఒక గౌరవసభను ఏర్పాటుచేశారు. శ్రీ బెర్గరి ఆర్వోఫిల్మ్ ప్రత్యేకతను వివరించి, అభిమానులకు కృతజ్ఞతలు తెలియపరిచారు.

—సికరాజు

గోద్రెజ్‌వారి యు. డి. కొలోన్

చాలారోజుల తర్వాత గోద్రెజ్‌వారి యు. డి. కొలోన్ తిరిగి బజారులో దొరుకుతోంది. చక్కటి సీసాలో వచ్చే ఈ యు.డి. కొలోన్ అలంకరణకే కాక జ్వరం తగ్గడానికి వేసేపట్టీకి కూడా ఉపయోగ పడుతుంది. (ఇ. వి.)

స్నేహానుబంధం కిసాన్ స్క్వాష్‌తో



కిసాన్ స్క్వాష్ ఆధునాతన జీవిత నిర్మాతలకు అపూర్వ కల్పన ఆహా, ఏం రుచి! ఉల్లాసవంతమైన నిమిషాలకు దీని ప్రత్యేకమైన రుచి ఉత్తేజాన్ని కలిగిస్తుంది సహజమైన విటమినులతో ఆరోగ్య దాయకంగా ఉంటుంది నారింజ నిమ్మ మామిడి ఇంకా ఇతర రకాలనుండి మీకిష్టమైన దానిని వాడండి

భారతదేశంలో విస్తారంగా అమ్ముడుపోయే కిసాన్ స్క్వాష్‌లలో అసలు పళ్ళరుచిని అనుభవిస్తారు

కిసాన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ బెంగళూరు

కిసాన్ స్క్వాష్ బ్రిటానియా క్లబ్ బిస్కెట్లతోను ఎక్సెల్ బిల్లలతోను ఎంతో రుచి!



అపోహ

(శ్రీ టార్జి విట్టాచీ ఒక సుప్రసిద్ధ పత్రికా రచయిత. ఆసియాలోని వార్తాపత్రికలలో కొత్త చైతన్యాన్ని తీసుకువచ్చిన వ్యక్తి. ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నారు. విట్టాచీ చర్మం రంగు ఏమాత్రం 'తెలుపు' కాదు. ఆయన దక్షిణభారత దేశంలో అధికభాగం ప్రజలు ఉండే రంగులో ఉంటారు. తరచు ప్రపంచంలో వివిధ ప్రాంతాలకి ప్రయాణించేస్తూ ఉంటారు. కాబట్టి ఈ వ్యాసంలోని సమస్యని గురించి మాట్లాడేందుకు కావలసిన అనుభవం ఆయనకి ఉంది. ఈ సమస్య భారత దేశానికి ఎంతో ముఖ్యమైనది. వర్ణవిచక్షణకీ, కుల విభేదాలకీ ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. వర్ణ విభేదం అధికంగా లేకపోయినా దానిని పాటించే దేశం ఒక్క భారతదేశమేనేమో! 'తెల్లగా అందంగా ఉన్నాడు లేక ఉన్నది'—'నల్లగా ఉన్నా...' అనే వాక్యాలు మన కథలలో ఎన్నిసార్లు వస్తాయో లెక్కలేదు. కనీసం మూడువేల సంవత్సరాలుగా మనసులలోఉన్న భావాలని మార్చటం తేలికకాదు కాని సుప్రసిద్ధ లోకసంచారి మంగోపార్క్ ఆఫ్రికాకి వెళ్ళినప్పుడు జరిగిన సంఘటన ఒకటి ప్రతి భారతీయుడూ చదవవలసినదే—ఒక నీగ్రో తెగవారిని కలిసినప్పుడు పార్క్ వారి నల్లతోలునీ, వెడల్పాటి ముక్కులనీ ప్రశంసించాడుట. వారు వెంటనే ముఖస్తుతి మంచిది కాదని కోప్పడ్డారుట. సుప్రసిద్ధ చరిత్రకారుడు, పండితుడు శ్రీబాషమ్ అన్నట్లు ఒకప్పుడు ఈ దేశంలో నేడు దక్షిణ ఆఫ్రికాలో ఉన్న పరిస్థితి ఉండేది. దాని ఫలితాలు ఇంకా చూడగలుగుతున్నాము—అనువాదకుడు.)

భయం ఏమిటో నేర్పుకోనండి—
కొందరి కళ్ళే అదోలా ఉంటాయి,
చర్మం రంగే వేరుకదండీ!
ద్వేషం ఏమిటో నేర్చుకోవాలి.
ఏడూ, ఎనిమిది వయసు లోపలే
తెలియకపోతే అలస్యం!
చుట్టాలందరు ద్వేషిస్తుంటే
ద్వేషం ఏమిటో నేర్చుకోవాలా?

—ఒక పాట (ఇంగ్లీషుకి అనువాదం)

కౌలాలంపూర్‌లోని సెలాంగోర్ గోల్ఫ్ క్లబ్ ఈత కొలనులో నుంచుని ఉన్నాను. ఒక గట్టుకి ఆనుకుని విశ్రాంతి తీసుకుంటున్నాను. పైన 'బ్రిటిష్ ఆర్మీ స్కూల్'లో చదుకునే ఒక అమ్మాయి కొత్తగా చేరిన మరొక అమ్మాయికి అక్కడి మర్యాదలని గురించి చెప్తోంది.

'ఈ ఊళ్ళో సినిమా తప్ప వేరే తమాషా ఏమీలేవు' అంటోంది.

'టిక్కెట్లు చాలా ఖరీదా?'

'అవును. ఖరీదే! ఎప్పుడూ బాల్కనీకి వెళ్ళాలికదా?'

'నేల టిక్కెట్లు చవకకాదటా?'

'చవక కాని—' అంటూ ఆ అమ్మాయి నా వంక ఒకసారి చూసి రహస్యంగా, 'ఇక్కడి దేశం వాళ్ళంతా నేల టిక్కెట్లకి వెళ్తారు! మన మేలా కలిసుంటాము?' అంది రహస్యంగా చెప్తున్నా నాకు వినపడింది. నాకు వినపడిందనే అనుమానం కలగటం వల్లనేనేమో ఆ అమ్మాయి కొంచెం ఇబ్బందిగా నవ్వుకుంది.

ఆ స్కూలు నాకు బాగా తెలుసు. నా కుమార్తె అక్కడే చదువుతోంది. అక్కడి టీచర్లెవరూ ఈ సిద్ధాంతాలు నేర్పరు. 'ఏడూ, ఎనిమిది వయసులోపలే చుట్టాలందరు ద్వేషిస్తుంటే' పై పాఠం ఆ అమ్మాయికి తేలికగా వచ్చేసింది!

నా చర్మం రంగు తెలుపుకాదు. ఇంగ్లీషులో 'బ్రౌన్' అనవచ్చు. (తెలుగులో దీనిని చామనచాయ అనాలి—అనువాదకుడు.) ఇటువంటి సంఘటనలు ప్రపంచంలో ఎన్నో చోట్ల చూశాను. సంఘటన జరిగినప్పుడెల్లా ఈ రకం ద్వేషం నేర్చుకున్న పిల్లలని చూస్తే నాకు జాలివేస్తుంది! ఇంత చిన్నప్పుడే వీరికి ఈ పాఠాలు నేర్పారు కదా!' అని. ఈ పాఠాల ప్రభావం నుంచి వారెప్పుడయినా తప్పించుకోగలరా?

వాషింగ్‌టన్‌లో ఒక మంగలిషాపుకి వెళ్ళాను. అక్కడ వాళ్ళ సంఘం నియమాలని గోడకి తగిలించారు. వాటిని చదివి చూశాను. మొదటి నియమం—'ఆడవారి కేశాలంకరణకి సంబంధించిన విపరీతపు కత్తిరింపులు మేము చెయ్యము.' బాగానే ఉంది. అనుకున్నాను. రెండవ నియమం—'వంకర టింకరగా ఉన్న జుట్టు కత్తిరించము.' అంటే, నీగ్రోల జుట్టు కత్తిరించరన్నమాట. ఈ నగరంలో 55 శాతం వంకరటింకర జుట్టు కలవారే!

ప్రపంచమంతా ఒకటే పిలుపు

ఒకసారి ఇస్రాయిల్‌కి వెళ్ళాను. టెల్ అవీవ్ నగరంలో డిస్నెన్ గోఫ్‌స్ట్రీట్లో వీథుగా నడుచి వెడుతున్నాను, ఒక ఇస్రాయిలీ మిత్రుడితో. ఒక చిన్న అబ్బాయిల గుంపు ఏదో అరిచారు. నాకు హీబ్రూ భాషరాదు. కాని, ఇదేరకం పిలుపు 50 భాషల్లో విన్నాను. అన్నిటిలోనూ దీని అర్థం, 'నల్ల—కొడకా!' అని. నా స్నేహితుడు తికమకపడటం చూసి నా అనుమానం సరియైనదే అనుకున్నాను. మరో రెండుచోట్ల కూడా నన్ను ఇలాగనే పిలిచారు. నాకు పెద్ద బాధ అనిపించలేదు కాని 2000 సంవత్సరాలుగా ఇతర జాతులచేత హింసించబడిన జాతిలో జన్మించిన ఈ పిల్లలకి కూడా వర్ణద్వేషరూపంలో జాతిద్వేషం నేర్పారు కదా అని ఆశ్చర్యపడ్డాను.

అయితే, వర్ణద్వేషం తెల్లవారివద్దనే చూశాననికాదు. నా రంగుకల మనుష్యులే ఇలా ప్రవర్తించటం చూశాను, ఎన్నోసార్లు. తమకన్నా నల్లగా ఉండేవారిని చూసి అభిజాత్యభావాలని పెంచుకొన్నవారు నాకు తెలుసు. వాషింగ్‌టన్‌లో సిలోన్ రాయబారిగా పనిచేసిన ఒక పెద్దమనిషి తమ అలబామాలో రోడ్డుమీద చిన్న హోటల్ నడుపుతున్న ఒక '—ని ఎలా తిట్టాడో చెప్పాడు. 'మేము నీగ్రోలం కాము, తెలుసా? ఏషియన్లం!' అని కోప్పడ్డాడుట.

ఒక ఆసియాదేశపు మంత్రి నాతో అన్నాడు. 'పొరపాటున సర్ లియరీ కాన్‌స్టెంటైన్‌ని మా ఇంట్లో ఉండమన్నాను!'

'అంత పెద్ద క్రికెట్ ఆటగాడిని అతిథిగా రమ్మనటం పొరపాటా?' అన్నాను.

'బ్లడీ నీగ్రో! బ్లడీ నీగ్రో—అవునా?' అని నవ్వాడు ఆయన!

కోబె యూనివర్శిటీలో ప్రొఫెసర్ వగాట్సుమా అనే ఆయన జపాన్‌లో 'వర్ణ విచక్షణ' గురించి పరిశోధనలు జరిపాడు. 2000 సంవత్సరాలుగా ఆదేశంలో చర్మం రంగు గురించి ఉన్న అభిప్రాయాలని పరిశీలించాడు. తన దేశంవారు ఎప్పుడూ చామనచాయ్కు, నల్లరంగువారికన్నా పొన్న

వారమనీ, తెల్లతోలు గలవారితో కనీసం సమానం లేక వారికన్నా గొప్పవారమని అనుకునేవారని ఆయన అంటాడు. (తెల్లవారితో పోల్చి చూసుకుంటే అవమానాలను కొనటం కన్నా గొప్పరనుకోనటమే ఎక్కువగా జరిగేదిట!)

శ్వేతేతర జాతులలోనూ వర్ణవివక్షణ ఉందనటానికి సందేహంలేదు. కాని, ఎందరో ఆసియావాసులు తెల్లవారు తమ కన్నా నల్లగా ఉండేవారిపట్ల వివక్షణ చూపితే కోపం తెచ్చుకుంటారు. (ఇటువంటివాడే ఎందరో 'ఆసియా' సమయిక్యత గురించీ, 'ఆసియాభావం' గురించీ మాట్లాడుతారు.) ఈ కోపాన్నే కమ్యూనిస్టు చైనా కొంతకాలంగా వాడుకుంటోంది. ఈ దేశనాయకులు ప్రపంచంలో తెల్లవారందరూ 'కలవార'నీ నల్లవారందరూ 'బీదవారనీ' అంటున్నారు. ప్రపంచాన్ని రెండు చెక్కలుగా కొయ్యాలంటున్నారు. వీరి సిద్ధాంతం ప్రకారం ఉత్తరాది తెల్లభాగం సంపన్నమయినదీ, దక్షిణాది నల్లభాగం పేదదీ!

వర్గ ద్వేషం, వర్ణ ద్వేషం

అందుకనే వర్ణ వివక్షణ లేక ద్వేషం ఎంతో ప్రమాదకరమయినది. 20వ శతాబ్దం మొదటి సగం భాగంలో జర్మన్ యుద్ధ సిద్ధాంతం, ప్రచ్ఛన్న యుద్ధం అందరినీ కలవరపెట్టాయి! రెండవ సగం భాగంలో ప్రపంచ సమస్యలలో అతి ముఖ్యమయినవి చాలా వర్ణ సమస్యమీద ఆధారపడి ఉంటాయి. ఎందుచేతనంటే, రంగుకీ, దారిద్ర్యానికీ ఎంతో సన్నిహిత సంబంధం ఉంది కాబట్టి క్రమంగా వర్గ యుద్ధం, వర్ణ యుద్ధంగా మారిపోతోంది.

వర్ణ ద్వేషానికి మూలకారణం ఏమిటి? సమాజ శాస్త్రజ్ఞులూ, మనశ్శాస్త్రజ్ఞులూ 'ద్వేషం' అనేది రక్షణకి వాడటం జరుగుతుందంటారు. అంటే, ప్రతివ్యక్తీ కొన్ని ద్వేషాల ద్వారా తన వ్యక్తిత్వానికి రాబోయే ప్రమాదాలని అతికట్టాలని చూస్తాడన్న మాట. తన వ్యక్తిత్వానికి సంభవించే ప్రమాదాలు కామానికి సంబంధించినవయి ఉండవచ్చు, చాకచక్యానికి సంబంధించినవి కావచ్చు లేదా ప్రాణానికే సంబంధించినవయి ఉండవచ్చు. ఈ ప్రమాదాలని తెలుసుకొనటం వల్ల కలిగే భయం ఇతర వర్గాల ద్వేషం రూపంలో బయటపడుతుందన్న మాట.

మరొక రకం సిద్ధాంతం కూడా ఉంది. ఒక వ్యక్తి ఇతర వ్యక్తుల నుంచి తను ఎంత 'దూరంగా' ఉంటాడో చర్మం రంగు ద్వారా అంచనా వేసుకోవచ్చుట. ఒక తెల్లజాతి విద్యార్థి తనకి ఒక నల్లజాతి (నీగ్రో) విద్యార్థి కన్నా తెల్లజాతికి చెందిన పాకీవాడే దగ్గర అనుకోవచ్చు. ఈ సిద్ధాంతాన్ని ఖండించేవారెందరో ఉన్నారు కాని 'దూరాని'కి (మనస్సుల మధ్య దూరం అనండి, దేశాల మధ్య దూరం అనండి) ఎంత ప్రాముఖ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకి, టర్కీలో 300మంది భూకంపంలో చనిపోతారు, ఫ్లారెన్స్‌లో వరద వచ్చి ఎన్నో కళాఖండాలు నాశనమవుతాయి. యూరప్‌లో ఈ విశేషాలకి పత్రికలు పతాక శీర్షికలు ఇస్తాయి. కాని, తూర్పు పాకిస్తాన్‌లో ఉప్పెనవచ్చి 15000 మంది పోతే కొన్ని వాక్యాలు రాసి వదిలి వేస్తాయి. అయిదు లక్షలమంది ఇండోనేసియన్‌లు ఒకరినొకరు చంపుకుంటే చూచాయగా పేర్కొంటారు. వేల్స్ (బ్రిటన్)లో ఇటీవల జరిగిన గని ప్రమాదం ఫిలిప్పైయిన్స్‌లో పెద్ద సంచలనం కలిగించలేదు. ఆసియాలో ప్రజలకి వేల్స్ ఎంతో దూరదేశం కదా!

అజ్ఞానం ద్వేషాన్ని పెంపొందిస్తుంది. దూరం అజ్ఞానాన్ని అధికం చేస్తుంది. అజ్ఞానం, దూరం వీటిని బుద్ధిపూర్వకంగా పెంచుకోవచ్చు. ఒక మనిషి తన కన్నా వేరుగా ఉన్న వారిని చూస్తే ఎన్నో అనుభూతులకి లోనవవచ్చు. భయపడవచ్చు. కొత్తగా ఉన్నారు కాబట్టి వారిని గురించి ఇంకా తెలుసుకోవాలని కుతూహల పడవచ్చు. భయం పోవాలంటే జ్ఞానం పెంపొందించుకోవాలి. (సర్ థియరీ కాన్‌స్టెన్టయిన్‌ని 'బ్లడీ నీగ్రో' అన్న మంత్రిగారు తర్వాత అతనికి చాలా ఆప్తమిత్రుడయ్యాడు. ఇద్దరి మధ్యా దూరం తగ్గిపోయి ఒకరినొకరు తెలుసుకోనటంవల్లనే అనుకుంటాను.)

"వాళ్ళు"

అయితే, కావాలని తెచ్చిపెట్టుకున్న అజ్ఞానం, దాటలేనంత దూరాన్ని సృష్టిస్తుంది. 'ఇతరులని గురించి నేనిక తెలుసుకోవలసింది లేద'నే మనిషిని ఎలా బాగు చేస్తాము? అతని దృఢవిశ్వాసాలు అతని చుట్టూ కోటకట్టేస్తాయి. అంతేకాక, ఈ రకం మనిషి తన ద్వేషాలని గొప్ప సత్యాల కింద ప్రచారం చేస్తాడు. ఇటువంటి వారి సంఖ్య కాస్త కూస్తా కాదు.

తనవంటి — తనకంటే — బలహీనుని ప్రోత్సాహం అతనికి లభిస్తుంది. వీరికి తమాన్ని సాకుగా చెప్తారు కొందరు — 'నాకు ఫరవాలేదుగాని మావాళ్ళేమంటారు?' అనేవాళ్ళ 'తమవాళ్ళందరూ' ఇలాగే మాట్లాడుతారని మరిచిపోతారు. ఈవిధంగా అనవసరమయిన 'వంటరితనాలు' ఎన్నో ఏర్పడుతాయని డాక్టర్ ఆర్. డి. లెయింగ్ అనే శాస్త్రజ్ఞుడు అంటాడు. అసలు 'మావాళ్ళంద'రూ ఉన్నారా అని ప్రశ్నించుకోవాలి. ఇతర వర్గాలని ద్వేషించే వారి మనస్సులలోనే అధికంగా ఉంటారు 'వాళ్ళు.' 'వాళ్ళు' ప్రభుత్వవిధానాలనీ, ట్రేడ్ యూనియన్‌ల విధానాలని మార్చి వెయ్యగలుగుతున్నారు.

బ్రిటన్ జనాభా 5.5 కోట్లు. ఇందులో శ్వేతేతరులు 8 లక్షలమంది మాత్రమే. కాని 1966 ఎన్నికలలో వీరినిగురించి ఎంతో సంచలనం లేచింది. ఎన్నికలలో ఇదొక విశేషం అయిపోయింది. 2 శాతం కూడా లేనివారూ 98 చిల్లర శాతం కలవారిని భయపెట్టేశారన్నమాట.


98 శాతం, 2 శాతం వారి మధ్య దూరం నిజానికీ, కల్పనకీ మధ్య ఉన్న దూరం. కాని, ఈ దూరమే ఒక ఎన్నికలో పెద్ద సంచలనం లేవదీసింది. పార్లమెంటులో కొత్త చట్టాలని సృష్టించవ చేసింది. కామన్‌వెల్త్‌పట్ల బ్రిటన్ వైఖరినే మార్చగలిగింది. న్యూరెంబర్గ్‌లో విచారణకి మునుపు 'వాళ్ళు' అందరు యూదులని చంపించారు. మనంకాదు. మనకీ వాళ్ళకీ సంబంధం ఏమిటి? ప్రపంచ యుద్ధం రావటానికి కూడా 'వాళ్ళే' కదా కారణం?

—టార్జీ పిట్బా చిత్ర


మెదడుకి మేత



డాక్టర్ మహీధర నళినీమోహన్



నక్షత్రం



(ఙ) నక్షత్రం :

ఇక్కడి బొమ్మలో ఐదుకోణాల నక్షత్రం ఉంది. ఇందులో ఐదు సరళరేఖలూ, అవి ఖండించుకునే పదిచోట్ల సున్నాలు ఉన్నాయి. సౌలభ్యంకోసం ఈ సున్నలు 1 నుంచి 10 వరకూ అంకెలచే సూచించబడ్డాయి.

ఒక చింతగింజగాని, గులకరాయిగాని తీసుకుని ఈ పదిసున్నలలోనూ ఏదో ఒక చోట మొదలుపెట్టి, దానిని ఒకగీత మీదుగా నడిపిస్తూ మధ్యలో ఒకసున్నను దాటించేసి, తరువాతి సున్నలోఉంచు. ఉదాహరణకు 8 దగ్గర మొదలుపెట్టేం అనుకో. ఇక్కడినుంచి 8—9—4 అనే రేఖమీదగాని, 8—7—1 అనే రేఖ మీదగాని ఈ చింతగింజను నడిపించవచ్చు. 8 దగ్గర మొదలుపెట్టి, 9 ని దాటించేసి, 4 వ సున్నలో ఈగింజను ఉంచవచ్చు. లేదా 7 ను దాటించేసి, తరువాత ఉన్న 1 వ సున్నలో ఉంచవచ్చు. ఆతరువాత మరొక చింతగింజను తీసుకుని, కాళీగాఉన్న ఏదో ఒకసున్నలో బయలుదేరి, మధ్యలో ఒక సున్నను దాటించేసి, తరువాతి సున్నలో ఆగింజను ఉంచు. ఇదివరకే గింజఉన్న సున్నలో బయలుదేరకూడదు. ఒకేసున్నలో రెండుగింజలు ఉంచకూడదు. మధ్యలో దాటించేసే సున్నలో గింజఉన్నా లేకపోయినా ఫరవాలేదు, దాటించవచ్చు. ఈ నియమాలకు కట్టుబడి, తొమ్మిది చింతగింజలను ఈ సున్నలలో ఉంచాలి. ఒక్కసున్న మాత్రమే కాళీగా మిగిలి పోతుంది.


చూడటానికి ఇది చాలా సులభమే నని పిస్తుంది కాని, మరీ అనుకున్నంత సులభమేమీకాదు, ఏడెనిమిది గింజలవరకూ పెట్టగలుగుతారు చాలామంది. తొమ్మిదో గింజ పెడదామంటె బయలుదేరడానికి కాళీగా ఉండే అనువైన సున్నలే దొరకవు ఏదీ, మీరు చేయగలరేమో ప్రయత్నించండి.



తండ్రులు కొడుకులు

(చ) తండ్రులు—కొడుకులు :

ఏవో కారణాంతరాలచేత ఇద్దరు తండ్రులు, ఇద్దరు కొడుకులు ఒకగ్రామం విడిచి మరోచోటికి వలస పోయారు. వారు వెళ్ళినందువల్ల ఆ గ్రామ జనాభాలో ముగ్గురుమాత్రమే తగ్గినట్లు తేలింది! ఇది ఎలా సాధ్యం ?



రేవు దాటడం

(ఝ) రేవు దాటడం:

ఒకడు తోడేలును, మేకను పెంచుకుంటున్నాడు. అతడు నెత్తిమీద అరటిపళ్ళగెల పెట్టుకుని, తోడేలును, మేకను వెంట తీసుకుని ఒక రేవులోకివచ్చాడు. ఈ మూడింటినీ తీసుకుని అవతలి ఒడ్డు చేరాలని అతడి ప్రయత్నం. రేవులో చిన్నది పడవ ఒకటి ఉంది. అందులో అతడు కూర్చుంటే ఇంక తోడేలు, మేక, అరటిగెల—వీటిలో ఏదో ఒక్కదానిని మాత్రమే పడవలో తనతోబాటు తీసుకువెళ్ళగలుగుతాడు. ఆయజమాని కనుక దగ్గర లేకపోతే తోడేలు మేకని చంపి తినెయ్యాలని చూస్తుంది. మేక అరటిపళ్ళను భక్షించేద్దామని ఆశిస్తోంది. ఈ ప్రమాదాలు జరుగకుండా అతడు ఆ మూడింటినీ అవతలిఒడ్డుకు చేర్చడం ఎల్లాగ?


* * *

ద్వీపమా? సరస్సా...?



(జ) ద్వీపమా? సరస్సా?

అన్నివైపులా నీటిచే ఆవరింపబడి ఉన్న భూభాగాన్ని ద్వీపం అంటారు. అన్నివైపులా భూమిచే ఆవరింపబడిన నీటిని సరస్సు అంటారు. ఇందులో అనుమానమేమీలేదుకదా! అయితే మన భూగోళం



[illegible] ఉత్తరార్ధగోళమంతా సముద్రము, దక్షిణార్ధగోళమంతా భూభాగముగా అనుకుందాం మాటవరుసకి. ఇప్పుడు ఉత్తరార్ధగోళాన్ని సరస్సు అనాలా? లేక దక్షిణార్ధగోళాన్ని ద్వీపం అనాలా?

జ వా బు లు

(క) మొట్టమొదట ఎక్కడ బయలుదేరినా బయలుదేరవచ్చు. మొదటిగింజ బయలుదేరిన సున్నలోకి రెండవగింజను చేర్చడానికి ప్రయత్నించాలి. రెండవగింజ బయలుదేరిన సున్నలోకి మూడవగింజను చేర్చాలి. మూడవగింజ బయలుదేరిన సున్నలోకి 4వ గింజనుచేర్చాలి. ఈ విధంగా అంతకు ముందు బయలుదేరిన సున్నలోకి తరువాతి గింజను చేరుస్తూపోతే తొమ్మిది గింజలన్నీ సునాయాసంగా చేర్చవచ్చు. ఉదాహరణకు: 8 వద్ద బయలుదేరి మొదటిగింజను 4వ సున్నలో పెట్టాం అనుకో. తరువాత రెండోగింజను 8వ సున్నలోచేర్చాలి. అంటే 1వ సున్నదగ్గర బయలుదేరాలి. మూడవగింజను 1వ సున్నలో వెయ్యాలి. అంటే 10 దగ్గర బయలుదేరాలి...ఇల్లాగే మిగిలిన గింజలూనూ.

(చ) ఒక ముసలితండ్రి, అతని కొడుకు, మనుమడు ఆగ్రామం విడిచివెళ్ళి ఉంటారు.

(ట) మొదట మేకను తీసుకుని అతడు పడవ ఎక్కి రేవు దాటాలి. తోడేలుకి అరటిపళ్ళు సహించవు కనుక ఆ రెండింటిని వదిలి వెళ్ళడంవల్ల నష్టంలేదు. మేకను అక్కడే వదిలి, ఇవతలి గట్టుకి వచ్చి, ఈసారి అరటిపళ్ళను తనతో తీసుకు వెడతాడు అద్దరికి తిరిగివచ్చేటప్పుడు మేకను తనతోబాటు ఇవతలి ఒడ్డుకి తీసుకువస్తాడు అరటిపళ్ళను మేక భక్షించకుండేటందుకు. మూడవసారి తోడేలును తీసుకువెళ్ళి అద్దరిని విడిచిపెట్టి వస్తాడు. నాలుగవసారి మేకను తీసుకుని రేవు దాటుతాడు.

(త) ద్వీపానికీ, సరస్సుకీ మనం ఇచ్చిన నిర్వచనాలవల్ల వచ్చిన ఇబ్బంది ఇది. ఇటువంటి పరిస్థితులలో రెండూ నిజమే. ●



ఆమె అతని చేతుల్ని విడిపించుకుని ఇవతలికి జరిగి కూర్చుంది.

అతను ఆశ్చర్యంగా, పాలోచనగా ఆమె వైపు చూసేడు.

ఆమె తలవంచుకుని, ఇసుకలో పిచ్చి గీతలు గీయటం మొదలెట్టింది. ఎదురుగా, సముద్రపు అలలు ఒక్కొటొక్కటిగా వచ్చి ఆమె పాదాల్ని ముంచించి వెళ్తున్నాయి. దూరంగా నగరంలో సంచలనం—కొంపలు తగలబడి పోయేటప్పటి అరుపుల్లా విని పిస్తోంది.

క్షణాల తర్వాత అతనే అడిగేడు, "ఏం జ్యోతీ అలా అయిపోయావేం?"

ఆమె తలెత్తి అతని వైపు చూసింది. అతని ముఖంలో ఏ భావమూ గోచరించటం లేదు. అంతలో చూపులు మరల్చుకుంటూ అంది, "నా కేదో బెరుగ్గా వుందండీ మనసుకు తెలియని భయం పట్టుకు పీడిస్తోంది."

"ఎందుకూ?" ఆత్రుతగా అడిగేడు.

"పెళ్ళి అంటేనే నాకో..." అర్ధోక్తిలో ఆపిందామె.

అతను గొల్లున నవ్వేడు. "భలే దానివి జ్యోతీ. నాకు లేనిదిగులు నీ కెందుకు? నీతో ఇలా బీచి షికార్లు చేసినంతమాత్రాన నా అంతస్తు కొన్ని విలువలు లోతున దిగబడిపోతుందనేనా — నీ అనుమానం, భయం? పిచ్చిపిల్లా, ఫక్తు ఆడదానివని పించావ్!" నోముగా ఆమె భుజం తట్టి నడుం చుట్టూ చెయి వేసి దగ్గరికి తీసుకున్నాడు.

గాలి తాకిడికి అల్లల్లాడే ఆకులా ఐందామె. "లేదండీ. మీ విషయం మరోసారి ఆలోచించటం మంచిదని హెచ్చరిస్తోంది నా మనసు."

"ఓహ్. మై ఇన్నోసెంట్ డార్లింగ్! ఎన్నిసార్లు చెప్పేది నీకు పేసీ విషయంలో దృఢమైన నిశ్చయానికి ఎప్పుడో వచ్చేను నిజం జ్యోతీ ఎందుకలా క్షణక్షణానికీ సందేహిస్తూ వుంటావ్? అసలు నిన్నివాళ బీచ్‌కి కదిలించటానికే నా తాతలు దిగొచ్చారు. వచ్చిన తర్వాత ఇదీ వరస!"

"వరసతో దిగొచ్చారన్నమాట అయితే!"

ఇద్దరూ పకపకా నవ్వుకున్నారు. అతని ముఖం ప్రఫుల్లమైంది. ఉద్వేగంగా చెప్పేడు. "అవును జ్యోతీ. నువ్విలా అడుగడుక్కీ సంశయాలు వెలిబుచ్చకూడదు. ఎందుకంటే—నే నిన్ను పెళ్ళిచేసుకోవటం సూర్యుడు పడమట ఉదయించినంత సత్యం కనుక. సరేనా?"

ఇద్దరూ మౌనంగా వుండిపోయేరు. బీచ్‌లో జనం పల్చబడసాగేరు. జ్యోతి హృదయంలో సందేహాలు మాత్రం దట్టం కాసాగినై. పెళ్ళిని గురించిన ఆలోచనలు రకరకాలుగా ఆమె మనసులో మెదలటం మొదలెట్టినై.

"సండేల్" అన్న కేకకి ఇద్దరూ ఈ లోకంలో కొచ్చేరు.

"ఇంతకీ, రేపటి ప్రోగ్రామ్‌కి వచ్చేదీ, లేనిదీ తేల్చనే లేదు." అడిగేడతను.

జ్యోతి ఉలిక్కిపడి, పరధ్యానంగా "ఊఁ" అంది.

అతను మళ్ళీ చెప్పేడు.

"ఏం ప్రోగ్రామో ఏమో! నాకలాంటివి అలవాటు లేదు. సిగ్గుగా, భయంగా వుంది. పైగా అక్కడికి వచ్చే వాళ్ళంతా పెద్దపెద్ద వాళ్ళు. చూద్దాం లెండి."

"అదుగో అదే వద్దనేది నేను. ఏ విషయాన్నిగురించి అయినా చూద్దాం, చూద్దాం అని మాత్రం చెప్పకు. చేస్తాను, చెయ్యను లేదా ఇష్టం వుంది, లేదు' అని తేల్చి చెప్పాలి. ప్రోక్రాస్టినేషనంటే నాకు తగని చిరాకు, అసహ్యం. ఈ విషయంలో మా గురువు రావణబ్రహ్మగారు."

ఆమె చిన్నగా నవ్వింది. అయితే అతనన్న మాటలు మాత్రం ఆమెను స్మృతుల సుదూరాలకు విసిరివేసినై.

మరో కొంతసేపటికి ఇద్దరూ లేచి కారు వైపు కదిలేరు.

జ్యోతిని ఇంటి వద్ద డ్రాప్ చేసి, "రేపు ఉదయాన్నే వస్తాను. బీ రెడీ" అంటూ వెళ్ళిపోయేడతను.

* * *

"అరేయ్. వాసూ, రాజూ, లక్ష్మీ, రమా రండర్రా రండి. అందరూ రండి. అమ్మా, నాన్నా రండి."

చిన్నా, పెద్దా అంతా— ఇంటిల్లిపాదీ బిలబిలమంటూ హాల్లో కొచ్చేరు.

"ఏవిట్రా అలా అరుస్తూ వస్తున్నావ్?" రంగయ్య కొడుకు నడిగేడు.

"గుడ్ న్యూస్ నాన్నా.. అన్నట్టు జ్యోతేది?" అని అటూ ఇటూ చూసి, "జ్యోతీ, ఓజ్యోతీ!" అంటూ కేకపెట్టేడు.

జ్యోతి కూడా హాల్లో కొచ్చింది.

"అంతా నిశ్శబ్దంగా వుండండి. ఏదీ పిల్లలంతా ఒక్కసారి చప్పట్లు కొట్టండి." తమాషాగా చేతులు తిప్పుతూ అన్నాడు రామం.

రంగయ్య, సుందరమ్మ—సన్నగా నవ్వుకుని, కుతూహలంగా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. పిల్లలంతా ఉత్సాహంగా చప్పట్లు కొట్టేరు.

"శుభవార్త వినటంటే— జ్యోతికి ఉద్యోగం కుదిరింది!"

పిల్లలు "అక్కకి ఉద్యోగం వచ్చింది. మా అక్కకి ఉద్యోగం వచ్చింది" అంటూ కేరింతలు కొట్టేరు. రంగయ్య, సుందరమ్మ ముఖాల నిండా సంతోషాన్ని పులుముకుని, సంతృప్తిగా ఊపిరి పీల్చుకుని— జ్యోతి వైపు చూసేరు. రామం కూడా చెల్లెలి వైపు చూసేడు.

జ్యోతి ముఖంలో ఏ భావమూ ద్యోతకం కాలేదు.

"అదేవిటి, అలా మాటలు [illegible] మాగిన మొహం పెట్టేవ్?" రామం నవ్వుతూ అడిగేడు.

"అబ్బే. ఏంలేదు" అంటూ కుర్చీలో కూర్చుంది జ్యోతి.

అక్కణ్ణించీ తల్లిదండ్రీ—కొడుకుల మధ్య ఉద్యోగ వివరాల్ని గురించిన సంభాషణ సాగింది. జ్యోతి మాత్రం మౌనంగా అన్నీ వినసాగింది.

తమ మాటలన్ని పూర్తయిన తర్వాత జ్యోతి నుద్దేశించి చెప్పేడు, రామం. 'ఎల్లుండిలోపు డ్యూటీలో జాయిన్ కావాలి. ఎంతో గొప్ప రికమెండేషన్ వలన దొరికింది ఉద్యోగం. ఈ అవకాశం మళ్ళీమళ్ళీ వస్తుందా? కావలిసినవేమైనా వుంటే ఈ రెండ్రోజుల్లోనూ ఏర్పాటు చేసుకుని ఎల్లుండి జాయిన్ అవు. ఏం జ్యోతీ?"

గట్టిగా నిట్టూర్చి, "ఊఁ. చూద్దాం. నన్నా ఆలోచించుకోనీ" అని అక్కణ్ణించీ లేచి వెళ్ళింది జ్యోతి.

రామం, రంగయ్య, సుందరమ్మ ఆశ్చర్యంతో ఒకరి మొహాలొకళ్ళు చూసుకున్నారు.

గదిలో కొచ్చి పడుకున్నదన్నమాటే గాని, జ్యోతి మనసు మనసులో లేదు. ఆమె ఆలోచనంతా—రేపటి ప్రోగ్రామ్‌ను గురించీ, ఉద్యోగాన్ని గురించీ మాత్రమే సాగుతోంది.

వంటింట్లో సుందరమ్మ రామానికి భోజనం పెడుతూ చెప్పుకుపోతోంది... "దాని వరస నాకేం బాగా లేదురా రామం. ప్రతిదానికి ఏదో తనలో తను ఆలోచించుకుంటూ . కూర్చుంటుంది. మనసులో మాట పైకి చెప్పదు. వియ్యంక్రితం సారధి వచ్చి ఎంతో బలవంతం చేస్తే తప్ప— అతనితో బీచ్‌కి పోలేదు. అతను మాత్రం ఏం తరాయివాడా? దీన్ని తప్ప మరొకర్ని పెళ్ళి చేసుకోనని తేల్చి చెప్పేడే. దీని వాలకం చూడబోతే నాకేదో అనుమానంగా వుంది. ఈ సంబంధం లాంటి సంబంధం ఈ జన్మలో మళ్ళీ మనకు దొరుకుతుందాగా సిరిరా మోకాలొడ్డినట్టుంది దీని వద్దతో. ఇప్పుడు ఉద్యోగం సంగతే చూడు. నెలకి నాలుగు డబ్బులు వచ్చే ఉద్యోగం దొరికితే ఇంకా ఏవిటో ఆలోచించుకోవా లంటుంది. విన్నావుగా."

"అదే నాకూ ఆశ్చర్యంగా వుందమ్మా. మన ఇంటి పరిస్థితులు తెలుసుకుని కూడా ఉద్యోగం చేయటానికి ఏమాత్రం ఉత్సాహం చూపటం లేదంటే చిత్రంగా వుంది."

అమ్మా, అన్నయ్యల సంభాషణను వింది జ్యోతి.

నిజమే. సారధి వంటి వరుడు లభించటం, తను చాలాలుకు, పరిస్థితులకు— ఈ జన్మలో లభ్యమైన అవకాశమే. అతను ఫారిన్ రిటర్న్డ్. నాలుగు తరాలకు సరిపోయే ఆస్తికి ఏకైక వారసుడు. అందుకే తనకు భీతి కలుగుతోంది. అతనెంత ఉదార హృదయుడు, సంస్కారం గలవాడూ అయినా—తనవంటి మధ్యతరగతి స్త్రీని భార్యగా పొంది సంతృప్తి పడగలడా? సంతృప్తి పడినా, [illegible] ఆనందాన్ని అనుభవించగలడా? విభిన్న మనస్తత్వాలతో, విభిన్న పరిధుల్లో పెరిగే తను మధ్య పొందిక అతక్కపోతే కలిగే పరిణామాలు తీవ్రంగా వుండవా? ఈ సందేహాలు, భీతి— తనని ఒక నిశ్చయానికి రానీక వూపివేస్తున్నాయి.

ఒక నిశ్చయానికి రాకుండా, అతనితో కలిసి షికార్లు, సరదాలంటూ—తిరగటం తన కయిష్టమున్న సంగతి యదార్థమే. అందుకనే సారధికి—రేపటి పిక్నిక్ ప్రోగ్రామ్ గురించి తన అభిప్రాయాన్ని ఇదమిత్థంగా తేల్చి చెప్పలేకపోయింది తాను.

పార్టీలో పాల్గొనే వారంతా సంఘంలో గొప్పపలుకుబడి, అంతస్తు, అందం చంద్య

విద్య—కళలవాళ్ళు. వాళ్ళ మధ్య తాను చంద్రుని ముందు దివిటీలా వెలవెల బోదా? పైగా అక్కడ సారధి ప్రవర్తన ఎలా వుంటుందో—తనకు కాబోయే, అర్ధాంగిగా తనను పరిచయం చేస్తే"—

ఇలాంటి శంకలే ఉద్యోగాన్ని గురించి కలుగుతున్నాయి తనకు.

కొన్ని జతల మగకళ్ళ మధ్య, వారి దౌష్ట్య, అవహాస్యాలకు గురవుతూ, 'బాస్' అని పిలవబడే ఒకరి అడుగులకు మడుగు లొత్తుతూ, వ్యక్తిత్వాన్ని చంపుకుని—ఏమిటా ఉద్యోగం? అనిపిస్తోంది తనకు. నాగరికత, సంస్కారం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ అనుకున్నా— పదిమందితో కలిగే స్త్రీని ఎందరు సమదృష్టితో చూసి ఆదరించగలరు? పెదవుల మీద నవ్వులు, మనస్సులో ఈర్ష్య, అసూయ, వక్రదృష్టి గదా—ఈ రోజుల్లో ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలకు సంభవిస్తున్న అశాంతి!

తమ కుటుంబ పరిస్థితుల దృష్ట్యా

సూదికందనీ దారం

తాను ఉద్యోగం చేయవలసిన అవసరం కనిపిస్తున్నా, తనని సందేహాలే—ముందడుగు వేయనివ్వటం లేదు.

ఉన్నట్టుండి జ్యోతి కొక ఆలోచన చప్పున స్ఫురించింది. ఈ శంకలన్నీ కేవలం తన భ్రమ వలనా, అనుభవలేమి వలనా కలుగుతున్నవేమో? లేక, తరతరాలుగా స్త్రీజాతిని పట్టి పీడిస్తున్న కొన్ని దౌర్బల్యాలు తనలో జీర్ణించి పోయి ఇలాంటి అనుమానాలను కల్పిస్తున్నాయేమో?—

ఏమైనా ఈ విషయాల్లో తానొక నిశ్చయానికి రాలేక పోతోంది.

జ్యోతికి బీచ్‌లో సారధి అన్నమాటలు గుర్తుకొచ్చినై.

'ప్రోక్రాస్టినేషనంటే నాకు తగనిచిరాకు. అసహ్యం'—

కాని, తన జీవితంలో అడుగడుగునా ఆ దౌర్బల్యమే చోటు చేసుకుని పీడిస్తోంది.

జ్యోతి మనస్సు ఆమె చిన్నతనం వైపు పరుగులు తీసింది.

అప్పటికి తనకు ఎనిమిదో ఏడో, తొమ్మిదో ఏదో! ఊహ తెలిసీ తెలియని వయస్సు. ఒకరోజు మధ్యాహ్నం తమ యిల్లంతా కోలాహలంతో నిండిపోయింది. అమ్మా నాన్నా సంతోషంగా, ఏవేవో ఏర్పాట్లు చేస్తూ తిరగసాగేరు.

సాయంత్రం నాలుగయ్యేసరికి—నలుగు రైదుగురు క్రొత్తవాళ్ళు తమ యింటి కొచ్చేరు. కొంతసేపటికి వాళ్ళలో—ఒక పెద్దబొట్టు ముత్తయిదువ, బుంగమీసాల ఆసామీ తనని తమ దగ్గరికి పిలిచేరు.

బెరుకుబెరుగ్గా వెళ్ళింది తను—అమ్మా నాన్నా, అన్నయ్యా ధైర్యం చెప్పి—వెళ్ళమని బలవంతం చేయటంవల్ల! ఆమె తనని చేతుల్లోకి తీసుకుని—కొంచెంసేపు ఒళ్ళంతా నిమిరి, పైనుంచీ క్రిందిదాకా పరీక్షించి, అడిగింది. "మాయింటి కొస్తావా జ్యోతీ? అక్కడ నీకు బోలెడు బొమ్మలున్నై ఆడుకోను బాపున్నాడు."

"నేరాను పొ"మ్మని ఒక్కదూకులో అవతల కొచ్చేసింది తను. వెళ్ళి అమ్మ ఒళ్ళో వాలిపోయింది.

తర్వాత కొంతసేపు ఏవేవో మాట్లాడి వెళ్ళిపోయారు వాళ్ళు. వాళ్ళు వెళ్ళిన తర్వాత అమ్మా, నాన్నా తనను దగ్గర కూర్చోబెట్టుకుని ఏవేవో చెప్పారు. వాటన్నిటి సారాంశం—తనను వాళ్ళింటికి పంపటానికి సొమ్మనే. తను భయంతో, అయిష్టంగా ఏడ్చింది మొదటిరోజున. కాని రోజురోజుకూ తన పట్టు సడలసాగింది. దానికి కారణం అమ్మా, నాన్నల మాటలే. చివరి కొకరోజున తనకూ పెంపుడు పోతే బాగుంటుందనే ఊహ కలిగింది. అప్పట్లో తన కళ్ళముందు—ఆ యింటివాళ్ళ పెద్ద కారు, బంగళా, తోట, పట్టు పరికిణీలు సిల్కుగౌన్లు—మాత్రమే మెదిలినై. ఈ ఊహ రాగానే నాన్నకు చెప్పింది.


తనకిప్పటికీ బాగా గుర్తు—ఆ వేళ నాన్న వాళ్ళకి ఉత్తరం రాసి, పోస్టులో వేసి వస్తూ—తన కెక్కువ యిష్టమైన పంచదార జిలేబీ తెచ్చిపెట్టి, ఆ సం—తో గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

తిరుగు టపాలో వచ్చిన ఉత్తరం—తన పాలిటి దురదృష్ట దేవతయింది. వాళ్ళు



అప్పటికే మరో పిల్లని దత్తత చేసేసు- అని. తను రోషంతో ఏడ్చేసింది! రుకుంది జ్యోతి. "ఇంకా లేదు నాన్నా
కున్నారట! "—ఏవమ్మా జ్యోతీ, ఇంకా నిద్ర ఇప్పుడే పడుకోబోతున్నాను."

రాత్రి అన్నయ్యన్నాడు, "వెళ్ళొద్దన్న పోలేదూ!?" ఆమె కంఠస్వరంలో తొణికిన కలవర
పాట ఆవేళ ఏడిస్తే బాగుండేదిగా" తండ్రి ప్రశ్నకు ఆలోచనల్లో నుంచి పాటు, వేదనన్నీ గమనించాడు రంగయ్య



బాగోగుల్ని ఆలోచించటం అవసరమే. అయినా, ప్రతి విషయానికీ ఆలోచనంతో మనసు పాడు చేసుకోవటం మాత్రం మంచిది కాదమ్మా" అని వెళ్ళిపోయేడు.

కొంతసేపు అస్థిమితంగా ప్రక్క మీద దొర్లింది జ్యోతి. ఎప్పుడు నిద్ర పట్టిందో ఆమెకు తెలీదు!

* * *

తెల్లవారుతూనే వచ్చాడు సారథి.

గడపలోనే ఎదురుపడి చెప్పేడు రామం, "గుడ్‌మార్నింగ్ అండీ గుడ్‌న్యూస్ సారధి గారూ. మా జ్యోతికి పైనో ఉద్యోగమొచ్చిందీ."

అనాలోచితంగా, యాంత్రికంగా "గుడ్" అని ఇంట్లో కొచ్చేడు సారథి. రామం ముందుకు వెళ్ళిపోయేడు.

హాల్లో కూర్చున్న సారథిని పలకరించి, లోపలికి వెళ్ళి జ్యోతికి చెప్పింది సుందరమ్మ.

పైట చెంగుకు చేతులు తుడుచుకుంటూ హాల్లో కొచ్చిన జ్యోతిని చూసి, నిరుత్సాహ పడిపోయేడు సారథి. "వాటీస్ దిస్ జ్యోతీ? నువ్వింకా [illegible] పిక్‌నిక్‌కి రావా?"

"ఉత్సాహంగా లేదండీ." అంది జ్యోతి.

'నీరసాన్ని కొనితెచ్చుకుంటే— టార్చ్ లైటేసి వెదికినా ఉత్సాహం కనిపించదు. అయినా, సైనోసైపోయావుటగా— ఇంక మేమేం గుర్తుంటాం!'' అని ఆమె కళ్ళల్లోకి చూస్తూ కంగ్రాట్స్'' అన్నాడు.

జ్యోతి ఏమీ మాట్లాడలేదు.

క్షణాల తర్వాత సారథే అడిగేడు, "అయితే జాయినవుతున్నావా?"

"ఇంకా నిర్ణయించుకోలేదు."

"అబ్బబ్బ.. అన్నిప్రశ్నలకూ నీ నుంచి ఇదే సమాధానం. అయితే, నేనో సలహా యివ్వనా?"

"చెప్పండి"

"ఇంక కొన్నాళ్ళలో నాకు పి. ఏ. అండ్ పి. యస్‌వి కాబోతుంటివి గదా, ఇంకా ఈ ఉద్యోగమెందుకు?"

"చెప్పు జ్యోతి నీ అభిప్రాయమేమిటి?"

ఒక్కక్షణం ఆగి అంది జ్యోతి. "ఆలోచించండి.. ఆలోచిస్తాం"

"ఓకే!" అని నిట్టూర్చి, చేతో

సూదికందని దారం

చిత్రంగా తల పట్టుకున్నాడు సారథి. "ఇంతకీ ఇప్పుడు రావన్నమాటేగా ?" అదన్నా కన్‌ఫమ్ చెయ్యి! 'ఒంటరినై పోయాను' అని పాడుకుంటూ వెళ్ళిపోతాను"

"ఎందుకనో రాలేననిపిస్తోందండీ"

"ఎందుకనో ఏమిటి?— ఇష్టంలేక"

ఉన్నట్టుండి కోపంగా అన్నాడు సారథి.

"కాదు" జ్యోతి అప్రయత్నంగా అంది.

కాకపోవటమేం—అసలు కారణం అదే. పెళ్ళికి ముందే నాతో సరదాగా గడపటం నీకు సుతరామూ ఇష్టంలేదు. నామీద అంత నమ్మకం లేకపోతే భద్రంగా ఇంట్లో కూర్చో" అని విసవిస వెళ్ళిపోయాడు సారథి.

జ్యోతి ఏదో చెప్పబోయిందిగానీ, ఆ మాటలు ఆమె పెదవులు దాటి బయటికి రాలేదు.

సారథి వెళ్ళిపోయిన తర్వాత, అతని ఉత్సాహాన్ని హరించినందుకు, అతని మనసును కష్టపెట్టి కోపం కలిగించినందుకూ జ్యోతి బాధపడింది.

చివరికి అతని సరదా తీర్చటానికే నిశ్చయించుకుని, త్వరత్వరగా ముస్తాబై బయల్దేరి సారథి వాళ్ళింటికి వెళ్ళింది.

టాక్సీ దిగి వరండాలో అడుగెట్టిన జ్యోతికి నౌకరు ఎదురై చెప్పాడు, "అయ్యగారు, వారి స్నేహితులూ మూడు కార్లలో ఇప్పుడే వెళ్లారమ్మా"

జ్యోతి హతాశురాలైంది!

ఆలోచనల భారంతో మనసును రగిలించుకున్న జ్యోతి జ్వరంతో మంచమెక్కింది. ఆరోజు రాత్రికే టెంపరేచర్ నూటనాలుగు డిగ్రీలుంది.

మర్నాడు ఆమె ఉద్యోగంలో చేరవలసిన రోజు. ఆ ఉదయం కూడా జ్వర తీవ్రత తగ్గలేదు. రామం ఆఫీసుకు వెళ్ళబోతూ జ్యోతి మంచం దగ్గరికి వచ్చేడు.

ఆమె అన్న వైపు నీళ్ళు నిండిన కళ్ళతో మూగగా చూసింది. రామం ఆమెనేమీ అడగకపోయినా, జ్యోతి అతని చూపుల్లోని ప్రశ్నని అర్థం చేసుకోగలిగింది. నీరసంగా క్షీణస్వరంతో అంది, "ఈ పరిస్థితుల్లో నేనేం చెప్పేదన్నయ్యా"

రామం హృదయం బరువెక్కింది. "ఛీ..ఛీ.. ఇప్పుడా సంగతెందుకు జ్యోతీ? నువ్వు విశ్రాంతి తీసుకో." అంటూ వెళ్ళిపోయేడు.

—ఆవేళ సాయంత్రం వచ్చేడు సారథి. జ్యోతి పరిస్థితి చూసి బాధపడ్డాడు. క్రితం రోజు తన కోపాన్ని, మాటల్ని మనసులో పెట్టుకోవద్దని ఆమెని కోరేడు. జ్యోతి—తానతని ఇంటికి వెళ్ళిన విషయం చెప్పాలా, వద్దా అని తటపటాయించింది. కాని చెప్ప లేకపోయింది.

ఆ రాత్రి సారథి అక్కడే వుండిపోయేడు.

రెండురోజుల్లో టెంపరేచర్ నార్మల్‌కి వచ్చింది. మరో రెండురోజులకి కోలుకుంది జ్యోతి.

ఆవేళ రాత్రి-రామం భోజనం చేస్తున్న సమయంలో తన నిశ్చయాన్ని తెలిపింది జ్యోతి. "నేను . పోస్ట్‌లో జాయినవుతా నన్నయ్యా. రేపు కనుక్కో."

సుందరమ్మ, రామం, రంగయ్య— జ్యోతి నిర్ణయానికి సంతోషించారు.

అయితే, మర్నాడు తెలిసిన వార్త— వాళ్ళనందర్నీ క్రుంగదీసింది. ఆ ఆఫీసు వాళ్ళు మరో అభ్యర్థికి ఉద్యోగమిచ్చేశారు!

ఈ సంగతి తెలిసిన జ్యోతి— కాలేజీలో సీటు దొరకని రోజున అనుభవించిన బాధను మళ్ళీ అనుభవించింది.

ఆమెకా సంఘటన గుర్తుకొచ్చింది.

స్కూల్‌ఫైనల్ ప్యాసైన జ్యోతి చదువును అక్కడితో ఆపేద్దామనుకున్నాడు రంగయ్య. అయితే సుందరమ్మ, రామం మాత్రం ఆమెను పైచదువులకి పంపాలని పట్టుబట్టేరు. చివరికి రంగయ్య కూడా వాళ్ళ మాటనే పాటించ తలచుకున్నాడు. అయితే, ఆర్థిక పరిస్థితుల్నీ, తండ్రి క్లిష్ట స్థితినీ—గ్రహించిన జ్యోతి తాను కాలేజీలో చేరనని తండ్రికి చెప్పింది.

రంగయ్య అన్నీ ఆలోచించుకుని, "వద్దు జ్యోతీ. నువ్వు కాలేజీలో చేరి చదువుకో! మనఇబ్బందులు, డబ్బు సమస్యలూ ఎప్పుడూ వుండేవే. డబ్బులేదని ఇవాళ చదువు ఆపుకుని, డబ్బు వున్నప్పుడు మళ్ళీ కాలేజీలో చేరి చదువుకుందామంటే— ఆ చదువు

రుగానే వుంటుంది. విద్యాభ్యాసానికి విఘ్నాలేర్పడితే, అనకడం. శరీరం, బుద్ధి ఒకదారి గాడి తప్పితే, మళ్ళీ మన వరుస వినవు'' అని గోపాలుడికి చెప్పాడు.

జ్యోతి సరేనంది. ఉత్సాహంగా కాలేజీకి వెళ్ళినా ఆమెకు ఏమీ అర్థంకాలేదు.

ఆ విధంగా ఆగిపోయిన కాలేజీ చదువును గురించి మళ్ళీ ఆమె ఏనాడూ తలచలేదు.

జ్యోతి కళ్ళల్లో నీళ్ళు నిండుకున్నై.

రెండు వారాలు గడిచినై. ఆ వారం రోజుల్లోనూ ప్రత్యేక సంఘటనలేవీ జరగలేదు.

మధ్యాహ్నం మూడుగంటలైంది—

జ్యోతి గదిలో కూర్చుని ఏదో నవల చదువుకుంటోంది. పిల్లలంతా బడికి వెళ్ళారు. సుందరమ్మ వంటింట్లో కొంగు పరచుకొని పడుకున్నది.

సారథి హడావిడిగా వచ్చాడు. వస్తూ వస్తూ ఓ వార్తని మోసుకొచ్చాడు. సరాసరి జ్యోతి దగ్గరకెళ్ళి ఉత్సాహంగా చెప్పాడు.

''గుడ్‌న్యూస్ జ్యోతి. నాకు ఢిల్లీలో అప్పాయింట్‌మెంటిచ్చారు. ఏడవ తేదీన మన ప్రయాణం.''

''హరిగ్గాడ్. కంగ్రాచులేషన్స్''

''ఉట్టుట్టి కంగ్రాచులేషన్సేం గాని, ఇక్కడున్నంతవరకు క్షణం తీరిక వుండదు. ఇవాళ ఒకటో తారీకు. మనిక్కడ వుండేది సరిగ్గా ఏడురోజులు. సెవెన్ జి.టి.లో టికెట్ రిజర్వ్ చేసుకుంటున్నా. కనుక'' అని గుక్క తిప్పుకున్నాడు సారథి

''కనుక............''

''కనుక, తమరు మన వివాహం సంగతి నాకీ లోపల చెప్పేయాలి.''

జ్యోతి సిగ్గుతో తలవంచుకుంది.

''ఆ. అన్నట్టు మరోసంగతి. నేను మళ్ళీ నిన్ను కలుసుకోలేకపోవచ్చు. ఎందుకంటే ఈ వారంలోనూ నేను చక్కబెట్టుకోవలసిన వ్యవహారాలు చాలా వున్నై. అందుకని నీ అభిప్రాయాన్ని నువ్వే వచ్చి నాకు చెప్పాలి. తెలిసిందా?''

జ్యోతి తలత్రిప్పి ఊరుకుంది. క్షణం తర్వాత ఆమె లేచి వంటింట్లో కాఫీ గ్లాసులో పోసి అతనికిస్తూ, ''నేనే వచ్చినా, కాకుండా లేదో?'' అంది.

కాఫీ సిప్‌చేస్తూ, ''గడుసు దానివే'' అన్నాడు సారథి. _ ఇద్దరూ నవ్వుకున్నారు.

సుందరమ్మ గారికి కూడా ఈ విషయం చెప్పి వెళ్ళిపోయాడు సారథి. వెళ్తూ వెళ్తూ జ్యోతి కొక హెచ్చరిక చేసి మరీ వెళ్ళాడు—

''ఏడవ తేదీలోపు నువ్వు నీ నిర్ణయాన్ని తెలుపకపోతే, జరిగే పరిణామాలకి బాధ్యత నీదే అవుతుంది.''

ఆ రోజు నుంచీ జ్యోతికి పుస్తకాలు చదవటం ఆగిపోయినట్లైంది. ఏ పని చేస్తున్నా పెళ్ళిని గురించిన ఆలోచనే! అయితే ఎటూ తేల్చుకోలేక సందిగ్ధావస్థలోనే రోజులు గడిపేసింది.

ఏడవ తేదీ రానేవచ్చింది. గంటలు గడుస్తూనే వున్నై. జ్యోతికి సత్యం అవగతమయ్యేసరికి సాయంత్రమైంది. తల్లీ తండ్రీ ఆమెను చివరిసారిగా హెచ్చరించారు.

''కనీసం వీడ్కోలివ్వడానికైనా రాలేదని అతనెంత బాధపడుతున్నాడో! అదేమిటే అలా బెల్లం కొట్టిన రాయిలా కూర్చుండి పోయావ్. లే. లేచి స్టేషన్‌కన్నా వెళ్ళిరా.'

జ్యోతి ఒక్క వుదుటున లేచింది. ఆమె ముఖంలో ఆనందరేఖలు పొడసూపినై. ఉత్సాహంగా తల్లి దగ్గరకు వెళ్ళి ఆమె చెవిలో ఏదో చెప్పి క్షణంలో ముస్తాబైంది.

సుందరమ్మ కళ్ళు సంతోషంతో మిలమిల లాడేయి. కూతురు చెప్పిన మాట భర్తకి చెప్పింది. తృప్తిగా నిట్టూర్చేడాయన.

టాక్సీ ఎక్కుతూ టైమ్ చూసుకుంది జ్యోతి. జి. టి. బయల్దేరటానికి మరో పావుగంట వ్యవధి మాత్రమే వుంది


సెంట్రల్ కొచ్చి, ప్లాట్‌ఫారం టికెట్ తీసికొని స్టేషన్లోకి పరిగెత్తింది జ్యోతి. రైలు కూత వినబడసాగింది. గుండె ఆత్రంతో వేగంగా కొట్టుకోసాగింది.

జ్యోతి నాలుగు అంగల్లో ప్లాట్‌ఫారం మీదికి వచ్చింది. జి. టి. అప్పటికప్పుడే ప్లాట్‌ఫారం దాటి వెళ్ళిపోయింది!

ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండి పరివళ్ళు సుడిగట్టినై!

రెండురోజుల తర్వాత, సారథి నుంచి ఒకే ఒక్క వాక్యం గల జాబునందుకుంది జ్యోతి.

'నేను నా నిశ్చయాన్ని విధిగా మార్చుకున్నాను!' ●



వారఫలం

22-4-1967 శుక్రవారం మొదలు 4-5-1967 గురువారం వరకు.

మేషం : వృత్తి వ్యాపారల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. భాగస్వామ్యమున చేసే వ్యాపారల్లో మీ ప్రయత్నాలు ఫలించగలవు. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. మిత్రులకు సహాయంచేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

వృషభం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. నూతన వ్యవహారలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిథునం : ఫలితం మాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను ఆందోళన కలిగించే పరిస్థితి యేర్పడుతుంది. ఉద్యోగంలో కార్యభారం జరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం : వృత్తి వ్యాపారల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. అకారణంగా సాటివారితో మాట పట్టింపులు రావచ్చును. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం : ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల మున్ముందుకూడా తగిన ప్రయోజనం ఉంటుంది. వ్యాపారంలో నూతన వకాశాలు లభిస్తాయి. వృత్తిలో కత్తవరి పోటీని ఎదుర్కొవలసివస్తుంది. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. సాంఘిక వ్యవహారల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య : వృత్తి వ్యాపారల్లో కొంచెం శ్రమ కలిగినా, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకూ లొస్తాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారల్లో అధికవ్యయం జరుగుతుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి.

తుల : భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగాచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో సాటివారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ప్రయాణాలు ఫలించగలవు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృశ్చికం : వ్యాపారంలో ప్రయోజనం గల వ్యక్తులను కల్సుకొంటారు. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. నూతన వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అలంకార వస్తువులుకొంటారు.

ధనుస్సు : ఇదివరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించగలవు. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానలను పొందగలరు. మిత్రులకు సహాయం చేస్తారు ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగాఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం : వృత్తి వ్యాపారల్లో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులుపోయే ప్రమాదం ఉంది. వృత్తిలో వారం మధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం : వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారలు కూడా లాభించగలవు. వారం మధ్యలో అన్ని వ్యవహారల్లోను చికాకులు యేర్పడతాయి రాజకీయ వ్యవహారల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగాఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం : మీ ఆత్మ విశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించ గలదు. వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. వృత్తిలో నూతన మార్గాలద్వారా ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. వారాంతంలో చికాకులు ఏర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగాఉంటాయి విలాస వస్తువులు కొంటారు.

—మహేష్

సైంటిస్టులు
నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును
కనుగొన్నారు
క్రొత్త మైక్రొఫైన్‌డ్ ఆస్ప్రో

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టబడినది

కొత్త మా సమస్య : "ఆస్ప్రో" యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తున్న సైంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రొఫైన్‌డ్ ఆస్ప్రోను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రొఫైన్‌డ్ అంటే ఏమిటి? మైక్రొఫైన్‌డ్ అంటే, ఆస్ప్రో లోని నొప్పిని పోగొట్టే పదార్థము ముప్పది రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పని చేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును.


అతి శీఘ్రంగా పని చేస్తుంది-చాలా సేపు వుంటుంది : క్రొత్త మైక్రొఫైన్‌డ్ ఆస్ప్రోలోని చురుకైన, పదార్థము మనాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 6 నుండి 7 గంటల దాకా వుంటుంది. అందువల్లనే, మైక్రొఫైన్‌డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలా సేపు వుంటుంది.

తీసుకోవడం చాలా సులభము : క్రొత్త మైక్రొఫైన్‌డ్ ఆస్ప్రోను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అలాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లలో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.


వీటికోసం క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను వాడండి : నొప్పి, తల నొప్పి, ఒళ్లు నొప్పి, పంటి పోటు, కీళ్ల నొప్పి, జ్వరముతో కూడిన జలుబు, ఫ్లూ, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరము, గొంతుకనొప్పి.

మోతాదు : పెద్దవారికి : రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు : ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది




బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది— అందువల్ల మీరు నొప్పి తగ్గడానికి చాలా సేపు ఆగాలి.



ఇది మైక్రొఫైన్‌డ్ చెయ్యబడుట వలన, ప్రతి క్రొత్త మైక్రొఫైన్‌డ్ ఆస్ప్రో బిళ్లలోను ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, అది అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

క్రొత్త మైక్రొఫైన్‌డ్ 'ఆస్ప్రో', నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.





క్రొత్త


మైక్రొఫైన్‌డ్

ఆస్ప్రో

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (ఇం) ఉత్పత్తి

ASA/P.



తాడిగిరి పోతరాజు

జరిగిన కథ

అనాథగావున్న ప్రసాద్‌ను చేరదీసి అతనికి చదువు చెప్పిస్తున్న వెంకట్రామయ్యగారికి బ్లడ్‌ప్రెషర్ ఎక్కువై మంచానపడడం తెలుసుకున్న ప్రసాద్ వెనువెంటనే బయలుదేరివస్తాడు. అతన్ని చూసి అమితానందం పొందుతారు వెంకట్రామయ్య. బ్యాంకులోవున్న పదివేలకాక మరో పదివేలు ప్రసాద్‌పేర రాయాలని సంకల్పించుకుంటాడు. వెంకట్రామయ్యగారి ఆప్తుడు కామయ్య మాస్టారు. శారదను ప్రసాద్‌కిచ్చి వివాహంచెయ్యమని కామయ్యను కోరతాడు వెంకట్రామయ్య.

3

వెంకుటిల్లు. వీధి వైపు వంచపాళీ. దాని చుట్టూ వెదురు బొంగులు చీల్చి 'డైమండ్' ఆకారంలో గళ్ళుగళ్ళుగా, అమర్చి పొందుపరచిన తడికలు. వాటిని ఛేదించుకొని సూర్యకాంతి గళ్ళుగళ్ళుగా గచ్చును ఆ కట్టుకొంటోంది. ఇంటి ముందు రోడ్డు వరకూ రెండు బార్లు వొట్టు తామరమొక్కలు. వాటి ప్రక్కనే పూలమొక్కలు పెరుగుతున్నాయి. ఇంటి ఆవరణ చుట్టూ పచ్చగా ఏపుగా పెరుగుతున్న పిచ్చి తమ్మచెట్లు.

వాళ్ళిద్దరూ లోనికి ప్రవేశించారు. ప్రసాద్ వంచపాళీలో నిలబడిపొయ్యాడు పరిశీలనగా చూస్తూ.

"రావోయ్.. ఆగిపొయ్యావేం" మాస్టారు కేక వేశాడు గడప దాటుతూ.

"ఈ తడికలు చూస్తున్నాను సార్. వీటికి రంగువేసి పూలమొక్కలు పాకిస్తే చాలా వచ్చటగా ఉంటుంది"..మరీ వయిలెట్ రంగ గ్రామఫోన్ పూలతీగ."..

"చేద్దాం.. చేద్దాం.. ఒక్కొక్కటే.. స్నానం చేసివస్తా.. కుర్చీలో కూర్చొని చదువుకొంటూండు.. నా తరవాత నీ వెళ్ళుదువుగాని".. అంటూ మాస్టారు అటువెళ్ళిపొయ్యారు.

ప్రసాద్ కుర్చీలో కూర్చోబొయ్యాడు అది క్రిందబడటానికి సిద్ధమైంది. లేచి నిలబడి పరీక్షగా చూశాడు. దాని కాళ్ళల్లో ఒకటి విరిగిపోయింది. విరిగినచోట నవారు ముక్క కట్టి ఉంది వదులు వదులుగా. దాన్ని సరిచేసి అటువైపు ఎక్కువ బరువు మోపకుండ జాగ్రత్తగా కూర్చొని ఎదురుగా ఉన్న పుస్తకంలో పేజీలు తిరగవేయసాగాడు.

పూలసెజ్జలో పసుపుపచ్చ కనకాంబరాలు వేసికొని లోనికొచ్చింది. ఓణీ వేసుకొన్న అమ్మాయి.

మిలమిల మెరిసే ఇంతింత విశాల నేత్రాలు, సంపెంగపూవులాంటి ముక్కు, విల్లులా వంపు తిరిగిన పెదవులు—ఇవేమీ లేవు పిల్లముఖంలో.

సన్నని పొడుగాటి ముక్కు ... అందమైన చిన్నకళ్ళు.. ఎర్రటి చెంపల పైన నల్లటి లోతైన స్ఫోటకం మచ్చలు, బక్క పలచగా పొడుగ్గా ఉంది. తొలి యవ్వన దశలో అడుగుపెట్టిన వయస్సు.

"నమస్తే".. అంటూ టేబిల్‌పైపూల సెజ్జ పెట్టింది.

అతను ప్రత్యభివాదం చెయ్యలేదు.. ఆ పిల్ల కేసి అలానే చూస్తూ ఉండిపొయ్యాడు. విచారంతో అతని ముఖం నల్లబారిపోయింది.

"అదేమిటమ్మా శారదా.. ముఖం అలా అయిపోయిందేం!"

"అమ్మవారు పోసిందిలే కాని.. మరి మా అక్కయ్య రాలేదేం.. వాళ్ళకు పిలుపు లివ్వలేగా?"

అతను ఇంకా అలానే అమ్మాయిని ఆపాదమస్తకం పరిశీలించసాగాడు. కనుబొమలు పైకెత్తుకొని. అంతలో మాస్టారు స్నానం ముగించుకొని టర్కీ టవలుతో ఒళ్ళు తుడుచుకొంటూ లోనికొచ్చారు. భాను పూలన్నీ పరికిణీలో పోసికొని కూర్చొని సూదిలోకి దారం ఎక్కించుకోసాగింది.

"అమ్మా వచ్చావా! మరి వంట సంగతి చూడు. ప్రసాద్ కూడవచ్చాడు..అవగాలి నేను కుట్టి పెడతాలే.. చూడు ఎంత ప్రొద్దెక్కిందో..ఎక్కడివి ఈ పూలు. పిన్ని గారింట్లోవా?" కామయ్యగారు అన్నాడు.

ఔనన్నట్లు తలవూపి "ఈపూలు నేనే కుట్టుకొంటా నాన్నా.. నీకు చెండ్లు కట్టటం రాదు" అంటూ వాటిని బల్లమీద పెట్టి "అక్కయ్య రాలేదేం నాన్నా.. అన్ని సార్లూ కబురు పంపిస్తే అక్కయ్య వాళ్ళకు ఎందుకివ్వలేదూ?"... ప్రశ్నించింది.

"పండుగరోజుకి అక్కయ్య కూడ వచ్చేస్తుందమ్మా.. వాళ్ళకేవో 'ప్రాక్టికల్స్' జరుగుతున్నాయంట"

"అహా" అంటూ జడ వూపుకొంటూ వెనక గదిలోకి వెళ్ళింది. వెళుతున్న ఆ అమ్మాయి కేసి తదేకంగా చూసి ప్రసాద్ వైపు తిరిగాడు. మాస్టారు నిలబడి ఉండటం స్ఫురించి ప్రసాద్ వెంటనే లేచి నిలబడ్డాడు. వెంటనే గోడకు ఆన్చి ఉన్న పొడుగు చేతుల ఇనప మడత కుర్చీ వాల్చి పట్టూ విదిలించాడు. మాస్టారు దానితో చేరగిలా పడి కాళ్ళు చెక్క మీద పెట్టు

అన్నాడూ

"భానుకి స్ఫోటకం పోసిందని ఎప్పుడూ వ్రాయలేదేం సార్"

"ఎవరికి వ్రాసినా ప్రయోజనమేముంది ప్రసాద్. నాకు ఈ పిల్లదే దిగులు. పుట్టుకతోనే తల్లిని పోగొట్టుకొంది. అది పోనివ్వు. పదిసంవత్సరాల వరకూ ఒకటే జబ్బులు.. నీకు తెలియనిదేముంది మూడునాల్గు సంవత్సరాల నుండి అమ్మాయి అలా బొటబొట లాడుతుంది కదా—ఇక దానికి గండాలన్నీ గడిచిపోయ్యాయనుకొంటే ఇదొకటి దాపురించింది... ఇంకా నయం. కళ్లల్లో పోసింది కాదు. ఒళ్లంతా కుండ పోత పోసింది.

"అయితే భానుకూ.. చాలా బాధపడి ఉండవచ్చు మాష్టారూ అప్పుడు." విచారం నిండిన కళ్లతో మాష్టారి పెదవులపై ఏకాగ్రతతో కూడిన చూపు నిలిపి అన్నాడు.

"బాధా.. చిట్టితల్లి.. అదెలా భరించిందో కానీ.. మనమయితే ఏ నుయ్యో గొయ్యో చూసికునే వాళ్లం... పైగా మంటలు మండే వడగాలి.. తపనకు కొట్టుకలాడిపోయింది. మన వేపచెట్టు ఆకంతా దూసి దాని ప్రక్కలో పోశాం.. అరటాకులు పరిచాం.. ఒక్కటా... నానా యాతనలూ పడ్డామంటే నమ్ము. తరువాత ఎర్ర చీమలూ.. బొబ్బలు పగిలి మంట పుట్టి అది మూల్గుతూంటే ఎర్ర చీమలు పీక్కు తినేవి.. నేనూ కోటయ్యా.. పెద్దమ్మాయి. ఒకరు నిదిస్తే ఇంకొకరు.. విసురుతూ వేప మానె రాస్తూ కూర్చోవాల్సి వచ్చింది. చచ్చి బ్రతికిందనుకో.. ఏది.. ఆ దిండు ఇలా ఇవ్వు"....

దిండు తలక్రింద పెట్టుకొంటూ "బహుశా నీవు భారత్ సేవక్‌సమాజ్ క్యాంప్‌కు వెళ్లావనుకొంటా.. అప్పుడు అవునా?' నీకు వ్రాస్తే పరుగెత్తుకొస్తావ్. వచ్చి నీవు మాత్రం చేసేదేముందని వ్రాయలేదు".. అన్నాడు.

"భానుకూ కన్న నాకది ముఖ్యమా మాష్టారూ?".. కోపంగా తల ప్రక్కకు తిప్పుకున్నాడు. మాష్టారు తనకు తెలియపర్చకపోవటమొక అనుచిత కార్యమని భావిస్తున్నట్లు.....



"నాన్నా.. ఏం కూర చెయ్యమంటావ్?" గడప మీద కాలు పెట్టి అవతల గదిలో నుండి ఆ అమ్మాయి అడిగింది.

"ఏదో ఒకటి చెయ్యమ్మా?... దానికి కూడ నా సలహా కావాలా?.. పొట్లకాయ ఉంది కదా పందిరికి"... ఆ అమ్మాయి తల వూపుకొంటూ మళ్ళీ అదృశ్యమైంది.

"భానూ.. ఇప్పుడు ఫిఫ్త్‌ఫారమ్ కదా మాస్టారూ?"

"ఈ వేళ పేపరింకా రాలేదే.. టపా ఇంకా రాలేదామ్మా..వీడు—గురవయ్య ఇంకా రాలేదూ?"... బిగ్గరగా గొంతు హెచ్చించాడు.

"రాలేదు.. నాన్నా".. లోపల నుండి సమాధానం వినిపించింది.

"ఎప్పటో తిరిగి వచ్చేది" మీ కోసం వెంకట్రామయ్య గారింటికాడ చూశాను. అడ చూశాను, అది చూశానని 'లబిద్దాలు.. ఆ... ఏమిటి అడుగుతున్నావ్"

"భానూ?.. ఈ సంవత్సరం ఫిఫ్త్ ఫారం కదూ."

"ప్యాసయితే సిక్స్త్‌ఫారమ్ చదివేది... కాని ఆ జబ్బు.. ఈ స్ఫోటకం వచ్చి దాని చదువు పాడు చేసాయి. పైగా రోజులు కూడా చాల్లేదు."

"డాక్టర్ సర్టిఫికేట్ తెచ్చి ఫస్ట్ టరమ్ సెకండ్ టరమ్ మార్కులతో పెట్టి ప్యాసు చెయ్యొచ్చు గదా..."

ఆ మాట వినటంతోనే మాస్టారు తేరగిలా పడుకొన్నవాడల్లా ముందుకు లేచి కూర్చున్నాడు.

"ఒరేయ్.. ప్రసాద్.. అక్కడికే సీరంతా సీరపాటు పడుతున్నారు. మనం చెప్పే విషయాలు ఏమైనా సరే, ముందు మనసే ఆవరణలో పెట్టి చూసారు.. చేతల్లో చూపకుండ కేవలం ఉపన్యాసం కోసమైతే... మనపై [illegible] చేసి చూపిస్తారు."..

"అది కాదు మాస్టారూ! అందులో పాప మేముంది? డాక్టర్ సర్టిఫికేట్ ఉంటే 'ప్యాస్' చెయ్యొచ్చని గవర్నమెంటు 'రూలు'న్నప్పుడు మీరు భయపడాల్సిన అవసరమేముంది?

"అవసరమేముంది?.. అటు పోయిన సంవ

మట్టి బొమ్మలు

త్సరం..ఆ వెంకటరెడ్డి మనుమడుండే వాడు చూడు.. గారాబాలపట్టి.. వాడ్ని పరీక్షలప్పుడే ఎక్కడికో పెళ్ళికి పంపించారు. వాడికి ఆ ఏడు హాజరు కూడ చాల్లేదు.. ఆ తరువాత వాడ్ని ఎలాగైనా ప్యాసు చెయ్యమని తిరిగారు నా చుట్టూ. ఒక దొంగ సర్టిఫికేట్ పట్టుకొని.. పైగా ఆ వెంకటరెడ్డి కమిటీ మెంబరు మళ్ళీ... మనం చిన్నమ్మాయిని 'ప్యాస్' చేస్తే తన కూతురని పక్షపాత బుద్ధి చూపెట్టాడని అంటారా?.. అనరా?" మళ్ళీ దిండు సరిచేసికొని వెనక్కి వాలాడు.

"అయితే వాళ్ళకు భయపడి భానూని కావాలని తప్పించారన్నమాట"

"ఒకరికి భయపడాల్సిన పనేముంది? రోజులు చాల్లేదు.. తప్పింది.. ఆ సర్టిఫికేట్, అవన్నీ ఫ్రాడ్యూల్ చెయ్యటమా.. స్ఫోటకం పోసినప్పుడు అమ్మాయిని ఏ డాక్టరుకూ చూపించలేదు.. అంతే"... మాస్టారి మాటల్లో కొద్దిగా ఆవేశం కనిపించింది.

"సరేలెండి.. అయిపోయిందానికి మనం ఇప్పుడు తల పగలగొట్టుకోవటమెందుకు? మరి ఈ సంవత్సరమైనా మన స్కూల్లో యస్. యస్. యల్. సి. పెట్టుకోటానికి అనుమతి వస్తుందంటారా?" మాస్టారి శ్రద్ధను మరొక విషయంపైకి మళ్ళిస్తూ అడిగాడు.

"అదే ప్రయత్నం చేస్తున్నాం. ఇంతలో వెంకట్రామయ్యగారు మూలబడ్డారు. ఇక ఆ పని అలాగే ఉండిపోయింది. అయినా ఫిఫ్త్‌ఫారానికే పిల్లలు సరిగా లేకపోతే ఇంకా యస్. యస్. యల్. సి. ఎందుకు? పిడి దుంపతెగ ఉత్తరాలు తీసుకు రాకుండా ఎక్కడ తిరుగుతున్నట్లు... సరే... గీతాంజలి ఇటు తే. పద్దులే నువ్వు చదువు.. "లీడ్ కయిండ్‌లీ లైట్"..అది.." అన్నాడు కునుకుపడుతోన్నా— కళ్ళు [illegible] తెరుచుకొంటూ.

భానూని కనుగుణ్యంగా, కంఠస్వరంలో మార్పులు కలిగించుకొంటూ వినసొంపు కలిగే మధురమైన ఉచ్చారణతో ఆ గీతాలు చదువసాగాడు. వెనక్కి వాలి వింటున్న మాస్టారు లాలిపాట విన్న పసివాడిలా కను రెప్పలు మూసికొన్నాడు. ఆపైన కొన్ని నిముషాలకు సన్నగా పెదవులు విచ్చుకొన్నాయి.

"ఇంకా చదవమంటారా..."

శ్రోత నుదుటిపై చిరుచెమట పోయసాగింది. ఈగ ఒకటి ముక్కుపై వాలి వెంటనే తుళ్ళిపడి లేచాడు "రాత్రంతా కంటిపై కునుకులేదు స్నానం చేశాను కదా... రెప్పలు వాలిపోతున్నాయి" అంటూ ముఖంపై తువ్వాలు కప్పుకొని కాళ్ళు స్టూలుపై పెట్టుకొన్నాడు మాస్టారు.

"భానూ...వంట ఎంతవరకు వచ్చింది. ఆకలి మండిపోతోంది ఏమిటి? ఇంకా పచ్చిమిరపకాయలు వేయించటం కాదనే ఉందా" అంటూ ప్రసాద్ లోనికెళ్ళాడు.

"ఆ రోటి మీద కూర్చోండి" అంది బియ్యం కడుగుతూ.. కొంటెగా "ఆ పొట్లకాయ ఇటు తే.. నే తరుగుతా".. అంటూ దాన్ని ఆ చేత్తో గిరి ముక్కలు తరగటం మొదలెట్టాడు. ఆ అమ్మాయి బియ్యం కడిగిన నీళ్ళు వంచి రావటానికి బయటికి వెళ్ళింది.. నాపరాళ్ళ మీద బొట్లు, బొట్లుగా నీరు కార్చుకొంటూ. మళ్ళీ తిరిగి వచ్చేసరికి సున్నితంగా పొట్లకాయను ముక్కలు తరిగి పళ్ళెంలో పోసి కొబ్బరికాయ పీచు తియ్యసాగాడు ప్రసాద్.

"అరె.. ఎంత బాగా తరిగేశావ్... నాన్నతో మీకు ఇది కూడ నేర్పుతారా"..

"నేర్పరూ మరి?" అంటూ ప్రేమగా ఆ పిల్ల నెత్తిన ఒక మొట్టికాయ వేశాడు.

మధు ఇంటికి వెళ్ళిన వ్యవధి లేదు. కంఠానికి బిగించుకొన్న ఉచ్చు—నెక్ టై పీకేసుకొని కొత్త దిరుసు తగిలించుకొన్నాడు. కెమెరా, కళ్ళద్దాలూ, సరంజామా అంతా తగిలించుకొని, రెక్కలు కట్టుకొని తిప్పున మాస్టారి ఇంటి ముందు వాలాడు. ఏ విధమైన సంకోచం లేకుండ సుపరిచితమైన ఇంటికి వచ్చినట్లు లోనికి రాసాగాడు.

వసారాలో మడత కుర్చీలో కూర్చున్న రామయ్యగారు, వస్తున్న అతిధికేసి దృష్టి సారించి చూశాడు.

'నమస్కారం సార్' అంటూ వినయంగా చేతులు జోడించాడు, ఒక్క క్షణం ఆగి.

'నమస్తే...రా...రా...రా మధు. ఆగిపోయావేం?' మాస్టారు ఆహ్వానించారు

ఆ పిలుపులో ఆప్యాయత ఆదరణా లేవు. లాంఛనప్రాయంగా పిలిచినట్లుగా పిలిచాడు. ఓ నిముషంపాటు ఆపాదమస్తకం నిశితంగా పరిశీలించాడు.

[illegible] వెడల్పయిన వైమానికునిలాటి కళ్లద్దాలు, వెంట్రుకలు నొసటపై వాల్యమాడుతున్నాయ్. బనియనుపై నడుం వరకూ [illegible] క్రింది భాగంలో ఒక్కటే బొత్తాం ఉంది. లోపలి వైపున ఉన్న బనియన్నుకు మొగనర్లు విగ విగలాడుతున్న జిప్—దానికి క్రింద



[illegible]
పిలవసాగింది.

'పిడుగులా బుడబుక్కల వేషమన్నట్లు' మాష్టారి కళ్ళు కుంచించుకు పోయ్యాయి. శ్రీమంతుల పిల్లవాడు. పైగా తన ఆత్మీయ మిత్రుడైన వెంకట్రామయ్యగారి పుత్రుడు కావటంవలన కోపాన్ని దిగమింగు కొన్నాడు.

పైగా తన విద్యార్థి కూడా కాదు పొరపాటుగా ఒక మాట అనటానికి. మాష్టారి పొరపాటైన మాటలకు తట్టుకోలేక అతనే ముందు పెదవులు కదిల్చాడు.

'భానూ...బొమ్మలకొలువు చూడటానికి నిన్నింకేసాగా సరదాగా వచ్చాను. ఎలాగూ వస్తున్నాను కదాని కెమేరాకూడ తెచ్చాను.' సంజాయిషీ చెప్పుకొంటున్న ధోరణిలో నాలుగుమాటలు పలికి తల వంచుకు కూర్చున్నాడు, వారికి దగ్గరగా కుర్చీ లాక్కుంటూ ముళ్ళమీద కూర్చున్నట్లు కూర్చున్నాడు.

'మాధవా బొమ్మల కొలువు చూడటానికి ఆహ్వానించిందా? పిచ్చి పిల్ల, కనపడిన వాళ్ళందరికీ పిలిచిపెట్టుకుంటు చెప్పి ఉంటుంది' దసరా పండుగను పురస్కరించుకొని తన చిన్న కూతురు బొమ్మల పేరంటంలో చూపించిన హడావుడి స్ఫురణ కొచ్చి అయన లోలోన మురిసిపోసాగి, 'మధు' విషయం పూర్తిగా విస్మరించారు. వారి ముఖ కవళికలో కలిగిన మార్పును గ్రహించి 'మధు' ఒక చిరునవ్వు విడిచి, తలదాన్ని సవరించుకొన్నాడు.

'బావా...ఇప్పుడు 'టీ' పట్టుకొస్తాను. కాఫీ పెడతాను. ఇప్పటివరకూ ఎండలో తిరిగి వచ్చారు కదా?' లోపలినుండి తొంగి చూసి గభాలున తెరచాటుకు ముఖం తిప్పుకొంది శారద. ఆమె కనుకొలకుల్లో మెరుపులా ప్రతిఫలించిన పిహ్వలభావాన్ని అతను పసికట్టాడు. ఆమె విసురుగా లోని కెళ్ళి కాఫీగిన్నె పైమూత తీసింది. గిన్నెలో నీళ్ళు కుతకుత లాడుతున్నాయి. ఇంత కాఫీ పొడి నీళ్ళల్లో చల్లింది.

'భామా! భామా!' చిన్న గొంతుతో కోపం రహస్యం మిళితంచేసి పిలిచింది.

'అయిపోయింది... అయిపోయింది... ఈ క్రిందివరసలో ఈ రెండు బొమ్మలూ పెట్టేసి వస్తా' ప్రక్క గదిలోనుండి సమా-

మట్టి బొమ్మలు

ధానం వినిపించింది.

'త్వరగా రమ్మంటే' కసురుకొంది.

'ఏమిటి?' దీర్ఘం తీసుకొంటూ శారద ముందు ప్రత్యక్షమైంది.

'ఏమిటా ఏ ముఖం' అని చిన్న గొంతులో విసుక్కొని, చెల్లెని దగ్గరకు పిలిచి ఒక మొట్టికాయ చిన్నగావేసి 'అతనొచ్చాడే 'మధు'? రమ్మని పిలిచినదానివి ఇంకా బొమ్మలు అమర్చుకొంటూ కూర్చుంటావా?' అంది.

ఆమె మాటలు పూర్తిచెయ్యక ముందే భాను విప్పారిన కళ్ళను రెప రెప లాడించుకొంటూ 'అయితే కెమేరా తెచ్చాడా?' అని కట్టలు తెంచుకు వస్తున్న సంతోషంతో పొంగిపోయి అడిగింది.

'ఏమో....ఎవరికి తెలుసు....త్వరగా కాఫీచ్చి—చూపించి పంపు...ఇంకా చిన్న పిల్లలా బొమ్మలాటలు...బొమ్మల కొలువులు— ఉండు— నీవు నీ పని చెప్తా—ఆ బొమ్మలన్నీ తీసి దిబ్బలో పడవెయ్యకపోతే చూడు?'...

'ఏలా పడవేస్తావో...నే చూస్తాముగా' అంటూ అక్క బెదిరింపులు పెడచెవిన పెట్టి అతిధిని చూడటానికై ఉత్సాహంగా ఎగురుకొంటూ ముందుకు నడిచిన భాను ఏదో అనుమానమొచ్చి వెనుతిరిగింది.

'అక్కాయ్!.....బయట ప్రసాద్‌తో మాట్లాడుతున్నాడా.....నాన్నగారితోనా?' అంది.

'హుష్...పెద్దగామాట్లాడకే దయ్యమా నాన్నగారితోనే'...

'అమ్మ బాబోయ్...'అంటూ మునిగాళ్ళపై మెల్లగా పిల్లిలా నడుచుకొంటూ వెళ్ళి కిటికీచెంత నిలబడింది.

కిటికీ పరదామండి తండ్రితో ముచ్చటలాడుతున్న 'మధు'ని పరిశీలనగా చూసి వెనుతిరిగింది.

'అక్కాయ్...అక్కాయ్'అంటూ మెల్లగా వంటగదిలో చేరింది.

'పిన్ని చూడలేదూ...కెమెరా తెచ్చాడు... కుర్చీ ప్రక్కనే ఉంది—పది ఫోటోలు తీస్తానని చెప్పాడు జ్ఞాపకముందా...బొమ్మల్ని, నన్నూ కలిపి ఒకటి—నీవూ నేను కలిసి ఒకటి—నీవూ నేనూ ఊర్మిళ ఒకటి—ప్రసాద్,నాన్న—నాన్నగారితో కలిసి మరొకటి ఇప్పటికి ఎన్నయిపోయ్యాయి...అదా—ఇదంతా నాకు మన చిన్నిమ్మచెప్పు కాదు నేనొక్క దాన్నే ఒకటి దిగుతానుందు'...ఎవరో తన మాటకు అడ్డువస్తున్నట్లు భాను తనలో తానే భాగుముకొని మాట్లాడటం చూసి శారదకు నవ్వొచ్చింది. చెల్లెలి అమాయకత్వానికి మురిసిపోయింది.

'అవును...నీకీ ఫోటోల పిచ్చి పట్టుకొందేం, తల్లీ...ఉండు ముందు నా కో గుటుకాను తీసికెళ్ళి, ఎన్ని ఫోటోలంటే అన్ని తీయిస్తా'...

'అవునా...నస్యాడియోతో నైతే నేను తీయించుకోను పెద పెద్ద తెల్లటి కళ్ళు, ముందు సక్క పెద్ద హడావుడి చేసారంట...ఇవి జరగవని, ముఖం అటు తిప్పమని...నా కసలే భయం'...

'అలా కాకపోతే...నా ఫ్రెండ్ ఒకరి దగ్గర ఆదే సరళ అని చెప్పాను చూడు...తన దగ్గర కెమేరా ఉంది'...కాఫీ గ్లాసు ఫ్లాస్కులో పంచుతా అంది.

'అయితే మరి ఇప్పుడు మనం ఫోటో దిగొద్దా?'అంటూ బుంగమూతి పెట్టుకొని 'నే నిప్పుడే దిగుతా...ఎప్పుడో తీయించుతానంటే నే మాటనేను'అని గారాబం చేయసాగింది.

'సరే...నీవు ఒక్కదానివే ఫోటో తీయించుకో ఇప్పుడే. తరువాత మన మెప్పుడైనా అందరమూ కలిసి తీయించుకొందాం... ఇదిగో ఈ రెండు గ్లాసులు తీసికెళ్ళి నాన్న కొకటి—ఆయన కొకటిచ్చి ప్రసాద్‌ను లోనికి రమ్మను... పూలమొక్కలకు నీళ్ళు పోయటం ఇంకా కాలేదా?'...గ్లాసులు చేతికిస్తూ అంది.

'సరే' అంటూ భాను గ్లాసులు తీసికొని బయటకి వెళ్ళింది. అంతలోనే 'శారదా...శారదా'అంటూ పిన్నిని కంఠం పిలిచింది. శారద కళ్ళెత్తి అటు చూసే సరికి ఊర్మిళ లోనికొచ్చింది.

'రా...రా...' అంటూ ఆహ్వానించింది శారద.

'ఏమిటే... కాఫీలూ...ఫలహారాలూ ... పండుగ పిండివంటలు క్షణం తీరికలేకుండ హడావిడిగా ఉన్నట్లున్నావే' ... కనుబొమలు

ఆడించుకొంటూ ఊర్మిళ అంది.

'పిండీ లేదూ, వంటలూ లేవు.. మామూలు కాఫీనే...తీసుకో' మరో గ్లాసు చేతి కందించింది.

'నేను తాగనుగానీ...'అంటూ గ్లాసు కిటికీలో పెడ్తూ ఈ మనిషి ఎందుకొచ్చాడట'...వేలు బయటికి చూపెట్టింది 'మధు ని ఉద్దేశించి.

'మా భానూ, బొమ్మల కొలువు చూడటానికి రమ్మని ఆహ్వానించిందిలే...అదీ కథ.

'ఓహో అలా చెప్పు...ఆ బస్తీబాబు ఈ పల్లెటూరి సరదాలంటే అంత ఇష్టపడుతున్నాడంటె...ఇదొక వింత విషయమేనే... పదే ఎక్కడ పెట్టింది బొమ్మలు పోయి చూదాం పద'...

శారద కాఫీ ముగించుకొని గ్లాసు స్టూలుపై పెట్టింది. ఇద్దరూ గడప దాటి మధ్యగదిలో అడుగు పెట్టారు. బయట వాకిలినుండి మాస్టారు, ప్రసాద్, మధు, భానువాలు ప్రవేశించారు. వాళ్ళ వెనగ్గా భాస్కర్ తలవంచుకొని మెల్లగా వినయంగా లోనికొచ్చారు.

అందరికళ్ళూ ఒక్కసారే ఆ బొమ్మల వైపు మళ్ళాయి. మొత్తం. మూడు మెట్లు. ఆ మెట్లపైన బొమ్మలన్నీ అందంగా పొందికగా అమర్చబడ్డాయి. రంగురంగు బొమ్మలు, మట్టి బొమ్మలు కొలువుతీర్చి ఉన్నాయి.

ఆబొమ్మలను చూసీ చూడకముందే 'ఫైన్—ఆర్టిస్టిక్' అంటూ తన అభివందనలను తెలిపాడు మధు. తన అభినందనలపై అనుకూల వ్యాఖ్యానాలు వినిపిస్తాయని ఆశించి అందరి ముఖాల్లోకి చూశాడు. తనమాటలు ఎవరూ పట్టించుకోనట్లు కనిపించారు. వెంటనే ముఖం గంభీరంగా మార్చుకొన్నాడు.

అన్నిటికన్నా పై మెట్టుపై వినాయకుడు. నల్లనిరంగుపూసికొని కదలలేని పరిస్థితుల్లో కూర్చున్నాడు. ఆ క్రింది వరుసలో లక్ష్మి, సరస్వతి—ఇంకాదేవతలు—జరీ అంచు చీరెలు కట్టుకొని, విలువైన ఆభరణాలు ధరించి ఒకే భంగిమలో నిలబడి ప్రేక్షకులకేసి ముచ్చటగా చూస్తున్నారు. ఆ క్రింది వరుసలో మామూలు బొమ్మలు.

కడవ చంకన పెట్టుకొని వయ్యారం ఒలకపోస్తున్న పల్లెపడుచు. తలపాగా చుట్టుకొన్న ఉపాధ్యాయుడు. దాని ప్రక్కనే స్థూలకాయంతో ఉన్న కోమటిబొమ్మ. వికృతమైన బొజ్జతో, చెవులవరకూ సాగదీసిన నోటితో పగలబడి నవ్వుతోంది—ఆనవ్వుకు అంతంలేదు. ఆ బొమ్మకేసి చూస్తే భీతి కల్గుతూంది. వేదాంతులు చెప్పే 'విధి' ఆ బొమ్మ నవ్వులో తోచరిస్తుంది.

ఆ బొమ్మచెంత కుమ్మరివాడు. ఇంకా ఇతరత్రా పల్లెజీవితాన్ని ప్రతిబింబింపచేసే మరి కొన్ని బొమ్మలు. ఆ బొమ్మలకు ప్రక్కనే జింక, ఎద్దు, సింహం, కోతి మొదలైన జంతువులబొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి.

ఏవరసకూ చెందక ఆ మూలనున్న ఎత్తైన రాకుమారుని విగ్రహం మాస్టారిదృష్టిని ఆకర్షించింది.

మొనతేరిన నాసిక. విల్లులా వంపు తిరిగిన పెదవులు. విశాలమైన వక్షస్థలం—ఒక కాలు ముందుకు పెట్టి రౌద్ర రూపంతో అనన్య సామాన్యమైన ఠీవితో గంభీరంగా నిలబడ్డాడు.

'ఈబొమ్మ ఎవరిదమ్మా?' ఆవరించిన నిశ్శబ్దతను భంగపరుస్తూ ముద్దుగా మాస్టారు అడిగారు. సమాధానం చెప్ప



టానికి ఆ అమ్మాయి సిగ్గుపడింది. కళ్ళు దించేసుకొని ఆలోచించింది. చిరునవ్వుతో భాస్కరుకేసి చూసింది—చెప్పమన్నట్లు—

'దానకర్ణుడట' సంకోచిస్తూ మెల్లగా సమాధానమిచ్చాడు. 'పిచ్చితల్లీ ... ఇది కర్ణుని బొమ్మని ఎవరుచెప్పారమ్మా నీకు' కుతూహలంగా అడిగాడు.

'ఎవరూ చెప్పలేదునాన్నా... నాకే అలా అనిపించింది. ఆగంభీరత చూస్తే అచ్చం కర్ణుడులానే అనిపించి ఆరణాలిచ్చి పట్టుకొచ్చానునాన్నా తిరునాళ్ళలో' సిగ్గుతో కుంచించుపోయింది.

'సరే... నీవూ సెందుకు కాదనాలి... కర్ణుడే'... మాస్టారుగారు అభిప్రాయంతో ఏకీభవించాడు. అందరూ భాను మనో ప్రవృత్తులను తెలిసికోటానికి ఉత్కంఠను ప్రదర్శించారు. ప్రసాద్ కనుబొమలు పైకెత్తుకొని ప్రశ్నించాడు.

'అయితేభానూ ... నీకు కర్ణుడంటే ఎందుకంత ఇష్టం'

'కర్ణుడంటేనా?'..కళ్ళుతిప్పుకొంటూ, ఒకచేత్తో ఓణీ లాక్కుంటూ సమాధానం చెప్పటానికి ఉపక్రమించింది.

'పాపం...అతనికి పుట్టిన నాటినుండీ కష్టాలే...కన్నతల్లి నిర్దాక్షిణ్యంగా నీటిపై వదిలిపెట్టింది. గురువుగారికి నిద్రాభంగమౌతుందని, రక్తం కారుతున్నా కాలు కదపలేదు. దానికి ఫలితం శాపం—ఇలా ఎన్నో అవమానాలూ, కష్టాలూ పొందాడని నాన్న చెప్పాడు.. పాపం చివరకు యుద్ధంలోకూడా... రథ చక్రం భూమిలో దిగబడిపోతూంటే.. తన బలాన్నంతటినీకూడా తీసికొని దాన్ని పైకి లేవనెత్తుతూన్న సమయంలో అర్జునుడు బాణంవేసి చంపాడుట...అసహాయుడైనవాడ్ని అలా చంపటం అన్యాయం కదూ?...' ఆ మాటలు పల్కుతున్నప్పుడు ఆ అమ్మాయి కళ్ళలో గిర్రున నీరు తిరిగింది.

తన వేదనానుభూతి స్పష్టంగా కనిపించింది. అందరూ ఉదాసీనవదనాలతో ఆపిల్ల పెదవులకేసి చూడసాగారు.

'ఇంకొకటి భానూ...వాళ్ళ అమ్మవచ్చి నీవు కొడుకువు...వచ్చి పాండవులతో కలిసి పోరాడు...వాళ్ళు నీకు తమ్ముళ్ళనిచెప్పినా

కర్ణుడు వినలేదు. అంత మంచివాడు కర్ణుడు...'' భాస్కర్ తన అభిప్రాయాన్ని చెప్పాడు.

ఆ పసిహృదయాలతో కర్ణునికి గల ఉన్నతస్థానం—వారి నిశితమైన న్యాయబుద్ధి పరికించి 'ఊర్మిళ'— 'మధు'లు ఒకరిముఖాలొకరు చూసికొన్నారు. శారద తండ్రికేసి చూసి చిరునవ్వు నవ్వింది. ప్రసాద్‌మాత్రం గంభీరంగానే ఉన్నాడు.

'అసహాయుడైన కర్ణుడు. శాపగ్రస్తుడైన కర్ణుడు..రథచక్రాన్ని పైకి లేవ లేసనెత్తుకొంటూవుంటే అర్జునుడు బాణం వేశాడు...ఇది న్యాయం కాదంటావ్?... అవునా భానూ?... 'సత్యాని'కి ముళ్ల కిరీటం పెట్టారు.

'సమత'కు గుండెల్లో తుపాకులు పేల్చారు.

''అధర్మం' కాలంలా అనంతంగా సాగుతోంది...'ఆ బొమ్మకేసి చూస్తూ తనలో తాను మాట్లాడుకొంటున్నట్లు చిన్నగా గొణుక్కున్నాడు—ప్రసాద్.

'శారద' 'ఊర్మిళ' అతన్ని చూసి ఓ క్షణం విస్తుపోయ్యారు. 'మధు' ప్రసాద్ మాటలను పట్టించుకోలేదు.

''అయితే ఈ బొమ్మలన్నీ—ఎన్నాళ్ల నుండి పోగుచేస్తున్నావ్'' 'మధు' అడిగాడు.

''ఇవన్నీ నావికాదు—కొన్ని భాస్కర్‌వి, కొన్ని నావి.. ఇద్దరమూ [illegible] [illegible] కొలువుపెట్టాం''...

''అలానా..భాస్కర్'' ప్రేమగా అడిగాడు 'మధు'.

భాస్కర్ పేరెత్తగానే ఆడపిల్లలా సిగ్గుపడి తలవంచుకున్నాడు. ప్రసాద్ వేలు పట్టుకొని [illegible] [illegible] పోయ్యాడు.

''ఆల్‌రైట్ ..మీ ఇద్దరూ ఆబొమ్మల కొలువుకు అటూ ఇటూ నిలబడండి... ఒక ఫోటోతీస్తాను... 'ఆకిటికీ బాగా తెరువు ప్రసాద్''... అంటూ ఒక కన్ను మూసికొని—కెమేరా ఇంకొక కంటివద్ద పెట్టుకొని వెనక్కు ముందుకూ నడవ సాగాడు.

ఊర్మిళ—శారదలు వంట గదిలోకి వెళ్లిపోయ్యారు.

''అరెరె — నేను మరిచిపోయాను.

మట్టిబొమ్మలు

ఆ 'లెటర్'కు ట్రూ కాఫీలు తయారు చేద్దామని అలానే ఉంచేశా... మొక్కలకు నీళ్లుపోయటం అయిపోతే స్కూలువైపు పోదాం ప్రసాద్...వస్తా మధూ?'' అంటూ మాస్టారు బయటికి నడిచాడు.

'అయిపోయింది సార్',... అంటూ చొక్కా చేతుల్తో దూర్చుకొంటూనే 'హనుమంతుడు నమ్మినబంటులా' ప్రసాద్ మాస్టార్ని అనుసరించాడు.

'మధు' ఫోటోలు తియ్యటంలోనే పూర్తిగా నిమగ్నమయినట్లు నటించినా, ఓరగంటితో మాస్టారి నిష్క్రమణను గమనించాడు; ఆ ఇంటిలో స్వేచ్ఛగా తిరిగే సదవకాశం చేజిక్కినందుకు పరవశం చెందాడు.

'ఓ. కె. ఒకటయిపోయింది...ఇంకా ఎవరెవర్ని తియ్యాలి.. లైట్ ఫెయిల్ అయిపోతుంది.. త్వరగా చెప్పు.'

సమాధానం చెప్పటానికి 'భాను' తటపటాయించింది.

'నన్ను ఒక్కర్తెనే— దానిమ్మచెట్టువద్ద ఒక ఫోటో తియ్యాలి.'

'ఓహ్..దొడ్డివైపా...అటంతా చెట్లు—గోడలడ్డం 'షేడ్'లో ఫోటో సరిగారాదు—రేపు ఉదయం తీస్తాను — పది ఫోటోలు తియ్యాలని చెప్పావుగా...ఎవరెవర్ని.'

భాను — వయస్సులో చిన్నదైనప్పటికీ అతను ఎవరి నుద్దేశించి ఆమాట పదేపదే వత్తి పలుకుతున్నాడో గ్రహించకపోలేదు— కానీ ఏమని సమాధానం చెప్పాలో తెలియక తికమకపడింది. చివరకు సాహసించి చెప్పింది.

''మా అక్కయ్య నడిగితే తన కిష్టం లేదని ఇందాకనే చెప్పింది ... మరి ఊర్మిళక్కయ్య ఏమంటుందో తెలిసికోనా?''... భానుకి అంత అయోమయంగా కనిపించింది.

అతని ముఖం తెల్లబారింది. ఆవిషయం పట్టించుకోనట్లు ఆ కెమేరాను సరి చేస్తున్న మిషతో దానివి అటూ ఇటూ తిప్పుకోసాగాడు. ఓ క్షణమయ్యాక అతని కళ్ళలో ఆలోచన వెలిగింది.

'ఊర్మిళను — మా అక్కయ్యను నే రమ్మంటున్నానని పిలువు—ఫోటో తీయించుకోటానికి ఇంత సిగ్గయితే ఎలా?... 'విలేజిగాల్స్' అలవాట్లు ఎక్కడికిపోతాయి. భాస్కర్ నేను తెమ్మంటున్నానని భద్రయ్యకొట్టుకెళ్ళి ఒక స్వీట్స్‌డబ్బా పట్రా.'

భాస్కర్ బయటికి పరుగెత్తాడు.

మధ్య తలుపు ఓరగా తీసికొని ఊర్మిళ తొంగిచూస్తూ.

'పిలిచావా—బావా?' అంది.

తెచ్చిపెట్టుకొన్న చిరునవ్వుతో ఆహ్వానిస్తూ 'అవును ఫోటోలు తీయించుకోరా? ఏది శారద? ... శారదనుకూడ రమ్మను... మీకోసం ఎయిట్‌స్నాప్స్ అలాగే ఉంచా? త్వరగా రమ్మను లైట్ -ఫెయిల్ అయిపోతోంది.'

అతనుమాటలు పూర్తి కాకముందే తలుపు తెరచుకొని శారద ఈవలికొచ్చింది.

'భానూతోపాటు — మమ్మలనుకూడ తియ్యాలని మీరు సంకల్పించుకొన్నారని నాకు తెలియదు ... 'థ్యాంక్స్' నాకు తలనొప్పిగాఉంది. కావాలంటే ఊర్మిళనూ—భానూని తియ్యండి' తెచ్చిపెట్టుకొన్న చిరునవ్వుతో అచంచలమైన చూపుతో సమాధాన మిచ్చింది.

అతని ముఖం వెలవెలాపోయింది. చేతిలో కెమేరా ఒణికింది. ఉత్సాహమంతా చచ్చిపోయి భుజాలు వాలిపోయ్యాయి. తీవ నిరుత్సాహాన్ని పైకి ప్రదర్శించక.

'మీ ఇష్టం—రీలు త్వరగా పూర్తయితే వెంటనే కడిగించుదామని' అన్నాడు మెల్లగా.

సరియైన కోణాలు ఎన్నుకోవటంగానీ... వెలుగు సరిపోతుందో లేదో పరిశీలించటంగానీ — పరిసరదృశ్య ప్రాముఖ్యతనుగానీ— అన్నిటినీ విస్మరించి వరసగ్గా వాల్గయిదు 'స్నాప్స్' ముగించాడు.

రొప్పుతూ—రోస్తూ భాస్కర్ వచ్చాడు 'స్వీట్స్' డబ్బా పట్టుకొని.

'భానూ...ఇదిగో నా దసరాపండుగ బహుమతి—వస్తా. ఊర్మిళా నీవు కొద్దిగా ఆగి వస్తావ్‌కదూ అంటూ ఆ పిల్లచేతిలో స్వీట్స్ డబ్బాపెట్టి కెమేరా చేతిలో పట్టుకొని బరువుగా అడుగులువేస్తూ వాకిలి దాటాడు.

(సశేషం)

షీబా రాణి

సుమారు మూడువేల ఏళ్ళక్రితం ఇథియోపియా రాజ్యాన్ని మాకేడా పరిపాలిస్తూ వుండేది. ఆమె 'క్వీన్ ఆఫ్ షీబా'గా చరిత్ర ప్రసిద్ధిగాంచిన రాణి.

[ప్రపంచంలోని దూరాదూర తీరాల నుంచి ఆమె వాణిజ్యం నెరపుతూ వుండేది. వర్తకానికి సంబంధించిన వ్యవహారాలను టామరిన్ చూస్తుండేవాడు. అతను వంద నౌకలకు, ఐదువందల ఒంటెలకు అధిపతిగా వుండేవాడు.]

'జయముజయము మహారాణి! ఈసారి వ్యాపార పర్యటన నుంచి ఆలస్యంగా దర్శనం చేసుకున్నందుకు మహారాజ్ఞి మన్నించాలి. అసలు విషయం చెబుతాను. నా విధిని నిర్వర్తించడంలో లోపం జరిగినా మా మహారాణి దయకు పాత్రుడినవుతానని నాకు తెలుసు'. —టామరిన్.

[వ్యాపారంమీద దేశదేశాలు తిరుగుతున్న టామరిన్ జెరూసలెమ్‌కుచేరుకున్నాడు. అది ఇస్రయేల్ దేశానికి రాజధాని. ప్రపంచంలోని సంపన్న రాజ్యాలలో ఇస్రయేల్ ఒకటి. దాని ప్రభువు సోలమాన్. అతను విజ్ఞాన ఖని. బృహస్పతి వంటి జ్ఞాని. తత్వవేత్త. అతన్ని దర్శించినప్పుడు, అతని తత్వోపదేశాల్ని విన్నప్పుడు టామరిన్ వివశుడయ్యాడు. సోలమాన్‌రాజును, ఇస్రయేల్ రాజ్యాన్ని విడిచిపెట్టి స్వదేశం చేరుకోవడానికి టామరిన్‌కి ఆలస్యమయింది. తాను చూచినదంతా పూసగుచ్చినట్టు షీబారాణికి నివేదించాడు.]

'నీ మాటలు వింటుంటే నా హృదయం ఆనందంతో ఉప్పొంగుతూ వుంది. సంపద మోసుకువచ్చే వ్యాపారాని కంటే విజ్ఞాన సంపదను నేను ఎక్కువగా ప్రేమిస్తాను. భారతదేశం నుంచి తీసుకువచ్చే పరిమళ ద్రవ్యాలకంటే, లంక నుంచి మోసుకు వచ్చే వజ్రవైడూర్యాల కంటే, పర్షియా నుంచి చేర్చే ముత్యాల కంటె, నీవు తీసుకు వచ్చిన వార్త ఎక్కువ విలువయింది. నేను ఇస్రయేల్ వెళ్ళాలి. సోలమాన్‌రాజును దర్శించి పాండిత్యాన్ని, బుద్ధి వికాసాన్ని ప్రసాదించమని ఆ ప్రభువును వేడుకోవాలి. వెంటనే ప్రయాణానికి సిద్ధం చేయించు.'
—షీబారాణి.

[ఇథియోపియానుంచి ఇస్రయేల్ ప్రయాణించాలంటే కొన్నివేలమైళ్ళు వెళ్ళాలి. అయినా సరకుచేయకుండా ఒంటెలమీద సపరివారంగా ప్రయాణమయింది షీబారాణి. నగరాల్ని, అడవుల్ని, కొండల్ని, నదుల్ని, ఎడారుల్ని దాటి ఎలాగైతేనేం జెరూసలెమ్ చేరుకున్నారు. సోలమన్ రాజు, షీబారాణిని ఆమె పరివారాన్ని సాదరంగా ఆహ్వానించాడు. షీబారాణి ఆయనకు లెక్కలేనన్ని కానుకలు చెల్లించి అభిమానాన్ని సంపాయించుకుంది. అంతే కాదు సోలమన్ శక్తిని పరీక్షించి అతనికి దాసురాలై పోయింది!]

'ప్రభూ, సోలమాన్! నీ దర్శనంచేత నా జన్మ పావనమయింది. నీవు అప్రతిమాన ప్రతిభాశాలివి. జ్ఞానివి. నీ కాంతికిరణాల్ని నాపైఁబరపి నా జన్మసార్థకం చేయ కోర్తాను.''—షీబారాణి.

'ఓ ఇథియోపియారాజ్ఞీ, షీబా! నీ యంతటి అందగత్తెను నేనిదివరలో ఎక్కడా చూచివుండలేదు. నీ సౌందర్యం చేతనే కాకుండా, పాండిత్యంమీద మోజుచేత యింతదూరంవచ్చిన నిన్ను చూస్తుంటే సమ్మోహితుడనై పోతున్నాను. నా వివేకాన్ని పొగడకు. భగవంతుణ్ణి స్మరించు. మంచి చెడుల మధ్య నలిగిపోతున్న ప్రజలకు జ్ఞానాన్ని ప్రసాదించి, నిత్యమేదో అనిత్యమేదో తెలియచెప్పగలవాడు ఆదేవుడొక్కడే! దేవుడు ప్రసాదించిన వరాన్ని నేను సద్వినియోగం చేసుకుంటున్నాను తప్పితే ఇందులో నా ప్రజ్ఞ యిసుమంతయినా లేదు.'
—సోలమాన్ రాజు.

[షీబారాణి సోలమన్ రాజును వివాహం చేసుకుని జెరూసలెమ్‌లో కొంతకాలం నివసించింది. ఆమెకు ఒక కుమారుడు కలిగాడు. అతనిపేరు మాన్‌లిక్. కొన్నాళ్ళకు కుమారుణ్ణి తీసుకొని ఇథియోపియావచ్చి, సోలమాన్‌రాజు ఉపదేశాలను దృష్టిలో వుంచుకుని రాజ్యాన్ని పాలిస్తూ వుంది.]

'తల్లీ, నాకు పదహారేళ్ళు నిండాయి. ఒక మనిషినయాను. నాకు దేశాటనం చేయాలనేకోరిక గాఢంగావుంది. ఇస్రయేల్ వెళ్ళి నా పితృపాదులయిన సోలమన్ ప్రభువును ముందుగా దర్శనం చేసుకుంటాను. నువ్వు నా తండ్రిని గురించి యెంతో గర్వంగా చెబుతుంటావ్. ఆయన్ను నేను తప్పక చూడాలి. నాకు ఇంతటి సంపద, రాజభోగాలు ఉన్నా తండ్రిని చూడలేక పోతున్నందుకు ఎంతో చింతగావుంది. యశోకాంత దేశదేశాల ప్రజ్వరిల్లుతూవున్న తండ్రిని సామాన్య ప్రజలాగా వినడమేగాని, కొడుకునైన నేను ఆ పావనచరితుణ్ణి చూడడానికి నోచుకోలేదా తల్లీ! నన్ను అనుగ్రహించి నా యాత్రకు సమ్మతించి దీవించి పంపరాదా?' —మాన్‌లిక్.

[షీబారాణి కుమారుణ్ణి దగ్గిరచేర్చుకొని, అతని చేతికి ఒక ఉంగరం తొడిగి టామరిన్‌ను తోడిచ్చి తండ్రివద్దకు సాగనంపింది. మాన్‌లిక్ జెరూసలెమ్‌కు వెళ్ళి సోలమన్‌రాజుకు తల్లి తొడిగిన ఉంగరాన్ని చూపించాడు. ఉంగరాన్ని చూడగానే సోలమాన్‌రాజు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కొడుకును గాఢాలింగనం చేసుకున్నాడు. మాన్‌లిక్‌ను జెరూసలెమ్‌లోనే వుండిపొమ్మని కోరాడు. ఇస్రయేల్‌కి రాజ్యాభిషిక్తుణ్ణి చేస్తానన్నాడు సోలమాన్.]

'తండ్రీ, పుత్రవాత్సల్యం ఎంతటివాడినైనా మైమరపింపజేస్తుంది. మీ ప్రేమకు నేనెంతగానో సంబరపడి పోతున్నాను. మీ నుంచి వేరుపడినది లగాయతు గత పదహా

(64 వ పేజీ చూడండి)



తేజోవతి

గంటకొట్టారు! పరీక్ష హాల్లో నిశ్శబ్దం అలుముకొంది. వాచర్లు వెంటనే 'ఆన్సరుబుక్స్' పంచడం మొదలుపెట్టారు. విద్యార్థుల గుండెలు దడదడలాడుతున్నాయి. మొదటిసారి పబ్లిక్‌పరీక్ష వ్రాస్తున్న వాళ్ళముఖాలు కొద్దిగా పాలిపోయినట్లున్నాయి. అది మొదటిసారి కాని వాళ్ళు మాత్రం 'మాకేం భయంలేదు.' అన్న విషయం నలుగురికీ తెలియడానికి నానా తిప్పలూపడుతున్నారు. 'ఆన్సరు బుక్స్' అందుకోగానే తమతమ రిజిస్టరు నెంబరు వేసుకునే వాళ్ళు వేసుకుంటున్నారు. ఇంతలో మరోవాచరు సీలువిప్పిన పరీక్షాపత్రాలు పంచడం మొదలెట్టాడు. విద్యార్థుల గుండెలు ఒక్కసారి ఆగి మళ్ళీ కొట్టుకోడం మొదలెట్టాయి...'పేపరు' అందిన కుర్రాళ్ళు కొందరు పైనుండి క్రింద దాకా ప్రశ్నలన్నీ చూసుకుంటున్నారు. ఒకటే అలా ముక్కున పెట్టుకువచ్చిన వాళ్ళు ప్రశ్న కనిపించగానే కాగితంమీద పెట్టేస్తున్నారు కాస్సేపాగితే అది కాస్తా ఎక్కడ మర్చిపోతామోనని, యింకో ప్రశ్న వైపు చూడకుండానే అన్నీ తాము చదివిన ప్రశ్నలే వచ్చినవాళ్ళు, నిమ్మకు నీరెత్తినట్లు తలవంచుకు వ్రాసుకుపోతున్నారు. అదృష్టం అడ్డం తిరిగి తాము చదివినది మినహా మిగిలిన ప్రశ్నలు వచ్చిన వాళ్ళు పెన్‌క్యాప్ గడ్డాని కానించి దిక్కులుచూస్తున్నారు ఆలోచిస్తున్నట్లు! వాచరు దగ్గరకు రాగానే వ్రాస్తున్నట్లు నటిస్తు

వ్నారు. రూమ్‌లో తిరుగుతున్న వాచర్ల చెప్పుల చప్పుడు తప్ప మరే సవ్వడీ విన్పించటం లేదు.

ఇంతలో మొదటి అరగంటకొట్టారు. గదిలో కాస్త కలకలం బయలుదేరింది. 'అప్పుడే అరగంటయిందా?' అంటున్నారు వ్రాతలోపడి గంట గమనించని కొందరు. 'హమ్మయ్య. అరగంటయిపోయింది అనుకున్నారు' దానికోసమే ఎదురుచూస్తున్న వాళ్ళు. 'హాఫెనవర్ ఐజ్ ఓవర్. అరగంట గడచింది.' అంటూ ఒక వాచరు విద్యార్థులను హెచ్చరించాడు, ఆ హెచ్చరికతో తలలో తిరుగుతున్న 'పాయింట్సు' అన్నీ చెల్లాచెదరుకాగా వాచరుకేసి వోసారి తీక్షంగాచూసి చెదిరిపోయిన 'పాయింట్సు' గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నిస్నారు కొందరు. తిరగడం మానేసి రెండో వాచరు వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు. అప్పటిదాకా కూర్చున్నందుకే విసుగెత్తిన ఒకరిద్దరు పేపరు యిచ్చేసి వెళ్ళిపోయ్యారు. మరి కొందరు తమకుద్దేశించిన సంకేతాలు యింకా రానందుకు ఆదుర్దాపడుతున్నారు. కొందరు కాస్తదగ్గినట్లు దగ్గి పువ్మేను కోడానికన్నట్లు వరండాలోకి వెళుతున్నారు. కదిలితే, ఎండుటాకులు రాలినట్లు కాగితాలు రాలుతయ్యని యింతదాకా కదలకుండా జాగ్రత్తగా కూచున్నవాళ్ళు కాస్త సర్దుకుని రెండోకంటికి కన్పించకుండా 'బాణాలు' బయటికి లాగుతున్నారు చొక్కా మడతల లోంచి.

అటువంటి అవసరంలేని బుద్ధిమంతులు తమకు తోచింది చక చకా వ్రాసుకుంటున్నారు. 'స్టోరీ'లు కంఠస్థంపెట్టి పరీక్షకు వచ్చినవాళ్ళు సగందాకా వ్రాసి ఎక్కడో ఓ చోట ఓ వాక్యం మర్చిపోయి అది గుర్తురాక, అక్కడ ఎలా యింకో వాక్యం వ్రాయాలో అంతకంటె తెలీక అవస్థపడుతున్నారు కొందరు. వాళ్ళ వాళ్ళ ముఖకవళికలను బట్టే వాళ్ళ అవస్థలు గ్రహించి చిరునవ్వు నవ్వుకున్నారు హాల్లో అటూ యిటూ తిరుగుతున్న ఒక వాచరు, 'అడిషినల్ షీట్స్' పట్టుకుని. అసలు వాచర్సు దగ్గర పిల్లల మనోభావాల్ని పసిగట్టే యంత్రాలు ఉంటాయేమో ఖర్మ! వాళ్ళ వునికినే గమనించని వాళ్ళ దగ్గరకు వాళ్ళు వెళ్ళనే వెళ్ళరు! వాచరు ఎక్కడున్నాడానని దొంగచూపులు చూసేవాళ్ళను వొదిలి యువతలకు రానేరారు! పరీక్షలకు వాచరుగా వేసేటప్పుడు వీళ్ళకు 'ఎక్సరే ఐసు' ఏమన్నా తగిలించి పంపిస్తారేమోననే అనుమానంకూడా కద్దు కొందరు విద్యార్థులకు. లేకుంటే బ్రహ్మకు కూడా కన్పించకుండా దాచిన చీటీ ముక్కలు వీళ్ళ కళ్ళబడే అవకాశం ఎలా వుంటుంది!

ఉపాధ్యాయ వృత్తిలో పదిసంవత్సరాల అనుభవం జీర్ణించుకున్న ఆ వాచరు కాళ్ళు, సంకెళ్ళుపడ్డట్టు ఒకచోట ఆగిపొయ్యాయి. ఆ కాళ్ళ తాలూకా జతకళ్ళా 'ఎక్సరే' తీసినట్లు వో చీటీని పసికట్టాయి. వెంటనే ఆయన చెయివెళ్ళి వో చిన్న 'స్లిప్'ను లాగేసింది. తలవంచుకుని, ఎవ్వరూ చూడలేదు లెమ్మని ధీమాగా వ్రాసుకుంటున్న ఆ విద్యార్థి అదిరిపడి జాగ్రత్త తీసుకునేలోపులే ఇది జరిగిపోయింది. లిప్తపాటులో జరిగిన ఈ ఘోరానికి ఆ విద్యార్థిముందు చింతించాడు. తర్వాత భయంవేసింది. కానీ తనలాంటివాడు అలా బెంబేలు పడడం నామోషీగా తోచిందేమో తీక్షణంగా వాచరు ముఖంలోకి చూచాడు.

ఇంతదాకా 'స్లిప్'ను పరిశీలిస్తున్నాడు ఆ వాచరు. ఇంకోప్పుడైతే రెండు పేజీల నిండా పట్టే 'స్టోరీ'ని రెండు చదరపంగుళాల కాగితంలో యివిడ్చగల్గిన ఆ విద్యార్థి నైపుణ్యానికి ఆనందించేవాడేమో కానీ యిప్పుడలా జరగలేదు. 'ఏమిటిపని?' అన్నట్లు విద్యార్థి కళ్ళల్లోకి చూశాడాయన. కుర్రాడి కళ్ళు ఎర్రగావున్నయి. ఆయన ఖాతరు చెయ్యనట్లే అతడిపాంటు జేబులు, చొక్కామడతలు అన్నీ సోదా చేస్తున్నాడు అలాంటివి యింకేమన్నా దొరుకుతాయేమోనని.

హాల్లో యింతదాకా 'బిజీ'గా వున్న పెన్నులన్నీ క్షణకాలం విశ్రాంతి తీసుకున్నాయి. అందరి కళ్ళూ నిలబడివున్న ఆ విద్యార్థిమీదనే కేంద్రీకరించినయి. అలా నిలబడ్డం అవమానంలా తోచింది విద్యార్థికి. సెకండ్ వాచరు కూడా అక్కడికి వచ్చి వెతకడం ప్రారంభించారు.

'మేష్టారూ! మర్యాదగా కాగితం యిచ్చేయ్యండి' అని అడిగాడు ఆ విద్యార్థి ముందు సామోపాయం ప్రయోగిద్దామని.

'నేనూ అదే అడుగుతున్నాను. మీ దగ్గర వున్న చీటీలన్నీ యిచ్చేసి మామూలుగా పరీక్ష వ్రాసుకోండి అవి' సౌమనస్యంగానే జవాబిచ్చాడు వాచరు.

'ఇవ్వకపోతే?' విద్యార్థి ప్రశ్న.

'డి బార్ చేయించుకుని రెండు మూడు సంవత్సరాలు యింట్లో కూర్చోవాలనుంటే నాకేమీ అభ్యంతరం లేదు.'

'మేష్టారూ!' విద్యార్థి కోపం తారస్థాయినందుకోగా హెచ్చరికలా అరిచాడు.

'లాభంలేదు మిస్టర్! కావాలంటే కాగితాలు అన్నీ యిచ్చేసి పరీక్ష వ్రాసుకోమని ముందే చెప్పానుగా' వాచరు ఖచ్చితంగా చెప్పేశాడు.

కోపగించుకోడానికి యిది సమయం కాదని తట్టిందేమో ఆ విద్యార్థికి. 'మేష్టారూ! ఈ ఒక్కసారికి వొదిలెయ్యండి మేష్టారు! మీ మేలు మర్చిపోలేను' అన్నాడు బతిమాలుతూ.

'ఈ పూటకు పాపం వొదిలెయ్యండి మేష్టారు. రేపటినుండి తీసుకురాడు లెండి' అంటూ అతడి తరపున హామీ యిస్తున్నారు కొందరు విద్యార్థులు. 'మేష్టారు! ఏదో మీరు చూసీ చూడనట్లుగా వుండకపోతే మా గతేమిటి మేష్టారు' అన్నా డింకో అతడు ముందు జాగ్రత్తగా.

ఆయన వెంటనే విద్యార్థుల వైపుతిరిగి 'మీకందరకూ యిదే వార్నింగ్! మీదగ్గరున్న 'కాపీ' లన్నీ యిచ్చేసి మర్యాదగా పరీక్ష వ్రాసుకోండి. లేకుంటే యితడికి జరిగినట్లే జరుగుతుంది.' అని చెప్పాడాయన కంచు మ్రోగినట్లు ఘంటాపథంగా.

'మేష్టారూ!' ఆఖరి ఆయుధంలా మళ్ళీ ప్రయోగించాడా కుర్రాడు.

'పరీక్ష వ్రాసుకుంటారా వ్రాసుకోండి. లేదా బయటికి వెళ్ళిపొండి. అది కాదంటె చీఫ్ సూపరింటెండెంటుగార్ని పిలిపిస్తాను.'

"పూర్వాసంధ్యా ప్రవర్తతే..."

జంటగా మూడు వర్గాలు ప్రతిపాదించాడాయన మరో పద్ధతి లేదని.

విద్యార్థికి చిరాకు కోపమూ ముంచుకొచ్చింది. తన దగ్గరున్న 'అమ్మలన్నీ' లాగేసి నిరాయుధుడ్నిచేసి 'ఊఁ' యిక కానీ అంటే ఏం వ్రాయాలి! మొండికేస్తే నిజంగానే డిబార్ చేయిస్తే? అప్పట్లో ఏం చెయ్యాలో పాలుపోక, మొండి ధైర్యంతో 'హుఁ! గుర్తుపెట్టుకో. నేనూ యీ స్కూల్లో చదివాను. ఎస్సెల్సీ 'డి' సెక్షన్లో వేణు పేరు వినే వుంటావు. బ్రతకాలనే ఆశ వుంటే మర్యాదగా నా కాగితం నాకు యిచ్చేసి పరీక్ష వ్రాసుకోనీ. లేదంటావా సెప్టెంబరులో వరదరాజులుకు జరిగిన సత్కారం వినేవుంటావ్.. నాలుగు ముఖంలోకి దిగబడ్డాయి...'' ఆఖరి ఆయుధంగా [illegible] వేణు.

మూడుపదుల వయసుదాటిన ఆసామీకి ఆ బెదిరింపు వింటే నవ్వొచ్చిందిగాబోలు చిరునవ్వుతో 'మిస్టర్! మీరూ నేను పనిచేస్తున్న స్కూల్లోనే చదివుంటే 'బి' సెక్షను శంకరం మేష్టరు గుణం కూడా మీకు తెలిసేవుండాలిగా — ఈ శంకరానికి రెండో మాట తెలియదనీ, ప్రాణం పోయినా యిలాంటి వాటికి ఒప్పుకోడనీ...'' అన్నారు.

'తెలుసు. తెలుసు. బయటికి రా. నా సంగతికూడా తెలుస్తుంది...'' విసురుగా జవాబిచ్చాడు వేణు.

'నేను కాదన్నానా? ఎప్పుడు రమ్మంటారో. చెబితే తప్పకుండా వస్తాను...' అని శంకరంగారు తొణుకూ బెణుకూ లేకుండా చెబుతుంటే విద్యార్థులందరికీ ఆశ్చర్యంవేసింది. ఇక లాభంలేదనుకొని గాబోలు వాళ్ళు తమ తమ 'ఆయుధాల్ని' దబారంగా విసిరేసివచ్చి మామూలుగా రాసుకోడం మొదలెట్టారు.

తోటి విద్యార్థులందరూ అలా 'శస్త్ర సన్యాసం'చేసి బుద్ధిగా వ్రాసుకుంటుంటే వేణుకు యిక గత్యంతరం తోచలేదు. 'హుఁ...' అని ఒక్కసారి హుంకరించి శంకరంగార్ని మింగేసేట్లు చూసి పేపరు వదిలేసి చక్కా బయటకు వెళ్ళిపొయ్యాడు.


వేణు అలా వెళ్ళిపొయ్యాడంటే తర్వాత ఏం జరుగుతుందో తెలిసిన అతడి మిత్రులు మనసులోనే ఆనందించారు 'యీయనకు బాగా బుద్ధిచెప్పాలే...కానీ. . .' అనుకొని తాము తెచ్చుకున్నవన్నీ బయట పారేయించాడనే అక్కసు కొద్దీ... 'వేణు అంటే ఎవడనుకున్నాడో...' అనిగూడా అనుకున్నారు.

నిజానికి వేణు అంటే మామూలు విద్యార్థికాదు. అలా అని చూడగానే నల్లటి ఒళ్ళూ, తెల్లటిపళ్ళూ, గళ్ళలుంగీ, చారల బనీనుతో కన్పించే రౌడీకూడా కాదు అందమైన పెద్ద నుదుటిమీదపడి ఆడుకునే వుంగరాలజుట్టు. పసితనం వదల్లేదని తెల్పే నున్నటిబుగ్గలు. కానయితే కళ్ళల్లోమాత్రం నిర్లక్ష్యం, పొగరు మొండితనం నింపుకునేవుంటాడు చూసేవాళ్ళు సౌమ్యుడు అనుకోకుండా...ఇంకా అతడ్నిగురించి చెప్పాలంటే గుంటూరులోని వీధులన్నీ అతడికి కొట్టినపిండి. అగ్రహారం ఏలూగొందుల సందునుండి అటు కొరిటిపాడుదాకా, అటు మహాప్రకాశం నగరునుండి యిటు 'రవీంద్రనగరం' దాకా మధ్యగల ప్రదేశంలో అతడు 'సర్వే'చేయని ప్రదేశంలేదు. కాని యీ చిన్నసామ్రాట్టు గారికి రాజధానీనగరం బ్రాడీపేట. ఒకటవ లైను ఆ పేటకు, పరిసరాల్లోని మరో రెండు పేటలకు అతడు మకుటంలేని రాజులా భావిస్తారు అతడి సమవయస్కులు. వారంతా అతడిప్రజలైతే అతడి క్రింద ఓపది మందిదాకా మంచి వస్తాదుల్లాంటి సేనానులు వున్నారు. వేణు ఎక్కడ, ఎవరిని నిలా దడువెయ్యమంటే అతడి ఆజ్ఞను అక్షరాలా అమలుపరుస్తారు వాళ్ళు. ఇక వాళ్ళబృందం సాయం సమయంలో రైలు కట్టమీద కూచుని, రోడ్డుమీదికి రాళ్ళు విసురుతూ, ముచ్చట్లు చెప్పుకుంటూంటే, ఆడపిల్లలు ప్రక్కసందునుండి తిరిగి వెళ్ళిపొయ్యేవాళ్ళు.

ఇక అతడి విద్యార్థి జీవితాన్ని గురించి చెప్పాలంటే — అతడు ఫిఫ్తుఫారందాకా శంకరంగారు పనిచేస్తున్న స్కూల్లోనే చదివాడు. ఎస్సెల్సీ క్వార్టర్లీ పరీక్షలదాకా కూడా అక్కడే చదివాడు. కాని క్వార్టర్లీ పరీక్ష మొదటిరోజున వాళ్ళక్లాసుటీచరు, తనదగ్గర ప్రైవేటు చదివిన కుర్రాడే కాపీకొడ్తుంటే చూసీచూడనట్లుగా వూరుకుని, వేణు కాపీకొడ్తుంటే పట్టుకున్నాడని కోపమొచ్చి ఎదురుతిరిగాడు. పేపరివ్వమంటే యివ్వనని మొండికి తిరిగాడు అయనకు కోపంవచ్చి చొక్కాపట్టుకుంటే ఒక్కతోపుతోసి వెళ్ళాడు...ఆ కక్షకొద్దీ ఆయన ఒంటరిగా స్కూలునుండీ వస్తున్నప్పుడు ప్రతీకారం చేశాడు...అది తెలిసి గోల జరిగింది స్కూల్లో. కార్పొరల్ పనిష్మెంట్ యిస్తే మళ్ళీ ఏం కొంప మీదికి తెస్తాడోనని, ఆ స్కూల్ హెడ్ మాస్టరుగారు మంచిమీదనే ఆ స్కూల్ నుండి టి. సి. యిచ్చి పంపించేశారు. అతడి పూర్వచరిత్ర వివరంగా తెలియక స్కూల్లో చేర్చుకున్న మరో స్కూల్ హెడ్మాస్టరుగారు అతడినిగురించి తెలిశాక, చేతులు కాల్చాక ఆకులు పట్టుకుని ఏం ప్రయోజనం అనుకుని అతడిని మంచిగానే పట్టుకొచ్చారు. ఆ స్కూలునుండే పరీక్ష వ్రాయడానికి వచ్చిన వేణు, యిదివరకో తను చదివిన స్కూలు సెంటరుకే పోవలసి వచ్చింది. ఆ స్కూల్లో తనసంగతి ఎరుగని వాళ్ళెవ్వరు?... తనను చూస్తేనే అందరూ భయపడతారులే.. అని వచ్చాడు వేణు... శంకరంగారు 'స్క్వాడు' అని విన్నాడుకాని.. తన్ను చూడగానే 'స్క్వాడు' గిక్వాడు ఏమీ వుండవులే అని ఆశించిన వేణుకు పాపం ఆశాభంగమే అయింది.

వేణు అవమానంతో పళ్ళు కొరుకుతూ యీ మేష్టరు అంతేదో తేల్చుకుంటానని, శపథంపట్టి 'సెంటరు' గేటు దాటాడు. గేటుదగ్గర మిత్రులకు సాయం చెయ్యాలని వచ్చినవాళ్లంతా అతడ్నిడిగి ప్రశ్నాపత్రం తీసుకున్నారు...వేణు బుసలు కొడుతూ సరాసరి తన 'బాచి'వాళ్లను కల్సుకున్నాడు ముందు. వాళ్ళందరూ కలిసి ఓచోట సమావేశ మయ్యారు...వేణు తనకు జరిగిన పరాభవాన్ని గురించి చెప్పగానే అంతా ఒక్కుమ్మడిగా, 'గురూ!.. ఇంక ఆలస్యమెందుకు?... నువ్వు 'ఊఁ' అను... అదేదో మేము చూస్తాం.' అని ముందుకొచ్చారు...

వేణు వాళ్లందరికీ చెప్పవలసినవన్నీచెప్పి, తగు ఏర్పాట్లు చేసుకునే హడావుడిలో పడ్డ



BENSONS/NGB-101F TE

ఆమె వివాహ సమయంలో మా ఆనందానికి అంతులేదు...

"మేము నిజంగా పరమానందభరితులమయ్యాము. మాకు వచ్చే ఆ స్వల్ప ఆదాయంతో సీత వివాహాన్ని ఇంత ఘనంగా మేము జరపగలమని ఎన్నడూ కలయినా కనలేదు. నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో కొద్దికొద్ది మొత్తాలు దాచుకోవచ్చునని మాకు ఎవరు సలహా ఇచ్చారో కూడా మేము మరిచిపోయాము. కారణం వారు సలహా ఇచ్చి చాలాకాలం కావడమే. అంతంత చిన్న మొత్తాలను ఆ బ్యాంకు తీసుకుంటుందా అని మేము ఆశ్చర్యపడ్డాము కూడా. మీరు కూడా అలాగే ఆశ్చర్యపడతారు. "అయిదే అయిదు రూపాయలతో మీరు ఖాతా ప్రారంభించినా మేము 'సంతోషిస్తాము" అని వారు మాకు చెప్పారు. నిజంగా సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడానికి అయిదు రూపాయలే చాలు. అంతేగాదు. సాలీనా నూటికి 4 రూపాయల వడ్డీతో మీరు దాచుకున్న డబ్బును వారు పెంచుతారు. మనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు వెళితే చాలు స్నేహపూర్వకమైన సలహాలు వారిస్తారు. మంచి బ్యాంకుకు వుండవలసిన లక్షణాలివే. అవే ఆ బ్యాంకుకు వున్నాయి. నేషనల్ గ్రిండ్లేస్ బ్యాంక్‌కు వెళ్ళి మీరే స్వయంగా తెలుసుకోండి.

మీరూ, నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకు మంచి స్నేహితులవుతారు

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడినది ● సభ్యుల బాధ్యత పరిమితం
"అసోసియేటెడ్ బ్యాంక్స్ ● లాయడ్స్ బ్యాంక్ లిమిటెడ్ నేషనల్ ప్రావిన్షియల్ బ్యాంక్ లిమిటెడ్"

బ్రాంచిలు: మద్రాసు: 5, నార్త్ బీచ్‌రోడ్: 378, నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డు (జార్జిటౌన్ బ్రాంచి) 18, ఆర్మీనియన్ స్ట్రీట్: 158, మౌంట్ రోడ్డు. హైదరాబాద్: అబీడ్ రోడ్,

"పూర్వాసంధ్యా ప్రవర్తతే..."

పోయ్యాడు...ఆ రోజు మధ్యాహ్నం పరీక్షకు కూడా వెళ్ళలేదు వేణు...ఇంటికికూడా రాకుండా మిత్రులతోనే పొద్దుపోయేదాకా గడిపాడు.

తెలుపు నలుపు కలనేతచీరలా చీకట్లు వ్యాపిస్తున్న సమయం. నిర్జనంగా వున్న వీధి. మలుపు తిరుగుతూ సైకిలుబెల్లు గణగణ మ్రోగించారు శంకరంగారు.

'మేష్టారూ!...' అన్న పిలుపు విని పక్కకు చూశారాయన. అంతదాకా మూసి వున్న కిళ్ళీకొట్టు వెనకాల కూర్చున్నారేమో నలుగురైదుగురు కుర్రాళ్ళు ఒకరి వెనకాలే ఒకరు యివతలికి వస్తున్నారు. శంకరంగారు సైకిలు దిగి స్టాండువేసి దగ్గరిగా వచ్చారు ఏమిటన్నట్లు చూస్తూ.

కుర్రాళ్ళు నలుగురున్నారు. నలుగురూ మంచి దృఢకాయులు. వాళ్ళ ఆకట్టే చదువుకున్నవాళ్ళలా కూడా కన్పించలేదాయనకు. వాళ్ళలో పొడుగ్గా నల్లగా చింత మొద్దులా వున్న ఓ అతడు అందరికంటే ముందుకొచ్చి 'శంకరం మేష్టారంటే నువ్వేనా?...' అని అడిగాడు కారాకిళ్ళీతో గారపట్టిన పళ్ళు బయటపడేట్లు వెటకారంగా నవ్వుతూ.

'అవును నేనే... ఏం ఎందుకు?...' శంకరంగారు నిర్భయంగా చెప్పారు. కిళ్ళీ కొట్టు వెనక నక్కివున్న వేణును ఆయన ఎప్పుడో చూసి అంతా గ్రహించుకున్నారు.

'అహా... మా కుర్రాణ్ణి పరీక్షరాయకుండా బయటికి పంపించావుట. నువ్వేనా?...'

'అవును. నేనే కాపీకొడ్తుంటే కాగితాలు తీసేసుకున్నాను. కాపీకొట్టకుండా పరీక్ష వ్రాయలేనని అతడే బయటికి వెళ్ళిపోయ్యాడు.'

'మా వాడ్ని కాపీపట్టుకుంటే ఏం జరుగుతుందో తెలిసే పట్టుకున్నావా?...'

'ఆహా...తెలిసే పట్టుకున్నాను. నన్ను రావాలయగా నేసింది, యిచ్చిన రెమ్యూనరేషను పుచ్చుకుని కాపీలు జరుగుతుంటే చూస్తూ కూచోమని కాదు. నా వుద్యోగ ధర్మం నేను నిర్వర్తించాను. ఇక మీ యిష్టం. మీరు చెయ్యదల్చుకున్నది చేసుకోవచ్చు.'


ఈ మాటలకు నలుగురు కుర్రాళ్ళూ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. వాళ్ళల్లో కొంచెం చదువుకున్నవాడిలా కన్పిస్తున్న మరో కుర్రాడు కొంచెం ముందుకు వచ్చాడు.

'మేష్టారు! ఏదో కుర్రాడు. చదివిన ప్రశ్నలేవీ రాకపోతే పరీక్షపోతుందనే భయంతో ఏదో తప్పు చేశాడనుకోండి... అయినా మీరు ఏదో చూసి చూడకుండా పోనిచ్చి వుంటే సరిపొయ్యేది. ఇప్పుడు చూడండి... అన్యాయంగా వాడి పరీక్ష పోయింది. పొద్దున ఒక్కటే తెలిసిన ప్రశ్న రాలేదుట. మిగతావేవీ ఒక్క ప్రశ్నగూడా రాసుకోనివ్వలేదుట. వాడు బయటకొచ్చేశాడు. మధ్యాహ్నం అసలు పరీక్షకే వెళ్ళలేదు' అంటూ మంచిగా నచ్చచెప్పబోయ్యాడు

శంకరంగారికి నవ్వొచ్చింది 'ఏమండీ మీ పేరేమిటో నాకు తెలియదు. నా మూలాన అతడు పరీక్ష కెళ్ళడం మానుకున్నాడన్నారు. కాని నేను పరీక్షకు రావద్దని ఏమీ అనలేదే. కాపీ మాత్రం వీలుకాదన్నాను. అంతే.' అన్నారు.

'ఒక పేపరు పూర్తిగా చెడగొట్టా. యిక శ్రమపడ్డం ఎందుకని మావాడు మానేశాడు. అయినా మీరు మావాడి భవిష్యత్తును పాడుచేశారు. మీమూలానే వాడికీ యేడు పరీక్ష పోయింది. అది మీరు ఒప్పుకు తీరాలి మేష్టారూ. మా వాడ్ని క్షమాపణ అడగాలి.' అన్నాడు మళ్ళీ ఆ కుర్రాడే ఆవేశంగా.

'నేనా మీ స్నేహితుడి జీవితం నాశనం చేసింది! కాదండీ. అతడు చేజేతులా తన భవిష్యత్తును పాడుచేసుకోబోతుంటే వారించాను. అంతే. అతడిమీద నాకే కక్ష లేదు అతడి భవిష్యత్తు పాడుచెయ్యడం యిష్టం లేకనే 'డిబార్' చేయించకుండా వూరుకున్నాను. ఇవ్వాళ కాపీకొట్టి పాసయి 'సర్టిఫికెట్' తెచ్చుకుంటాడు. కానీ విద్య యొక్క వుద్దేశ్యం సర్టిఫికెట్లు సంపా



...లాయకా లాయియూక కాదండి. దురలవాట్లను పోగొట్టి సత్ప్రవర్తనను అలవర్చని విద్య విద్యకాదు. దుర్మార్గతలను ప్రోత్సహించడం ఉపాధ్యాయుడిగా నా ధర్మమూ కాదు.' అన్నారాయన.

దీనికి ఏం జవాబు చెప్పాలో తోచలేదు కుర్రాళ్ళకు.

'కాదు మేష్టారు. మరలా అంటే బాగుండదు. ఆనక ఏమనుకున్నా ప్రయోజనం వుండదు. మీరూ పిల్లా జెల్లా కలవాళ్ళు. కాస్త చూసీ చూడకుండా పోవాలి. లేకుంటే మా కుర్రాళ్ళసంగతి మీకు తెలిసేవుంటుంది. వాళ్ళు మంచోళ్ళు కారు.' అంటూ పరోక్షంగా బెదిరించాడు మరో కుర్రాడు.

'ఏమండీ! మీరు యివ్వాళ ఏం చేసినా, యిక ముందు మీ కుర్రాళ్ళు ఏం చెయ్యదల్చుకున్నా సరే. నా గొంతులో ప్రాణముండగా మాత్రం నేను యిలాంటివి సహించను. అంతే కాదు ఒకవేళ మీ స్నేహితుడు అక్బరు పరీక్షకు వచ్చినా నేను మళ్ళీ అతని రూమ్‌కే పడడం జరిగి మళ్ళీ కాపీ కొట్టడానికి అతడు ప్రయత్నిస్తే మళ్ళీ పట్టుకునేది ఖాయం. ఆ తర్వాత మీరు నన్ను ఏం చేసినా నా కిష్టమే.'

అవతలనుండి చూస్తున్న వేణుకు పిచ్చిలా నొప్పడం నచ్చలేదు. ఏమయితే అయిందని యివతలకు వచ్చాడు శంకరం గార్ని మింగేసేలా చూస్తూ. శంకరం గారు అతడ్ని చూసి నవ్వుతూ దగ్గరకు వచ్చి చనువుగా భుజంమీద చెయ్యివేశారు. వేణు ఒక్క విదిలింపు విదిలించి దూరంగా జరిగి నిలబడ్డాడు. అతడి కళ్ళు ఎర్రగా తీక్షణంగావున్నాయి. కోపంతో తాచుపాములా బుసలు కొడుతున్నాడు వేణు. శంకరంగారికి అతడ్ని చూస్తే జాలేసింది.

'మిస్టర్! వేణుగోపాల్!...ముందు చాలా భవిష్యత్తువుంది. మీకు ఇలాంటి దుర్మార్గ తలంపుమీద పరీక్షలన్నీ పాసవగలమని వృద్ధిలోకి రాగలమనీ అనుకోడం పొరబాటు. [illegible] అన్నారు. కష్టపడి చదవండి. మంచి భవిష్యత్తును నిర్మించుకోండి. మీకు నా ఆశీర్వాదం, అండదండలు ఎప్పుడూ వుంటాయి. మీ కభ్యంతరం లేకపోతే సాయంత్రం పూట మా యింటికి రండి. మీకు తెలియని వేమన్నావుంటే చెబుతాను. కృషిచేస్తే తప్పక పాసవుతారు యీసారి. 'విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్' అంటూ అతడి చెయ్యి అందుకుని కరచాలనంచేసి 'వస్తాను' అంటూ అతడివైపు తిరిగి చెప్పారాయన. తర్వాత సైకిలుమీద వెళ్ళిపోయ్యారు శంకరంగారు.

ఆయన వెళ్ళంగానే 'కన్పించగానే చొక్కాపట్టుకు నాలుగు వుతకమంటే ఏందిరా కబుర్లతో పోనిచ్చారు? ఇందుకట్రా మీరు హోటల్లో మెక్కి తిన్నది?' అంటూ మండిపడ్డాడు వేణు.

'అది కాదురా..వేణాయ్!...' 'కొడితే కొట్టు చంపితే చంపు చంపు' అని అంత నిర్భయంగా తెగేసి మాట్లాడుతుంటే ఎట్లారా చెయ్యిచేసుకునేది. నువ్వే చెప్పు...' అన్నాడొకడు:

'అవున్రా వేణాయ్!... ఇన్నాళ్ళనుండి ఎన్నో కొట్లాటలు చూశాం. కాని యిలాంటోళ్ళను చూళ్ళేదురా...అసలు మనల్ని చూడగానే సైకిలు తిప్పుకు వెనక్కి పారిపోయ్యేవాళ్ళు. పొరబాట్నదిక్కితే మాకేమీ తెలియదని బుకాయించేవాళ్ళు. కాస్త దబాయించగనే గజగజలాడుతూ 'యింకెప్పుడూ చెయ్యమని' బతిమాలేవాళ్ళు... ఈయనేంటి యింత చిత్రంగావున్నాడు!'' అంటూ మరొకడు ఆశ్చర్యపోయ్యాడు.

'అదేకాదురా, మనం కొట్టడానికొచ్చామని తెలిసీగూడా ఎంత మర్యాదగా మాట్లాడాడో చూడు...అసలలాంటి వాళ్ళను మేమే గాదురా, మా పరిస్థితిలో నువ్వున్నా ఏమీచేసేవాడివికాదు.'అని తేల్చేశాడు మరొడు.

నిజానికి వేణుగూడా శంకరంగారు యింత నిర్భయంగా యిలా ప్రవర్తిస్తారని అనుకోలేదు. అతనికీ ఆశ్చర్యంగానే వుంది. కాని తనంతటివాడ్ని కాపేసట్టుకుని 'తగిన శాస్తి' జరగకుండా ఆయన తిరగడం [illegible] నామోషీ అనిపించింది వేణుకు.

తన 'బాచి'వాళ్ళను యిళ్ళకు పంపేసి యింటికివచ్చి పడుకున్నాడు. 'పరీక్ష ఎలా వ్రాశావని' ఎవ్వరడగినా జవాబుచెప్పకుండా.. తనకసి తీర్చుకోడం ఎలాగా అని ఆలోచిస్తున్న వేణు 'బాబూ!...పడుకున్నావేం?..' అంటూ వస్తున్న అక్కను చూసి తలపట్టుకున్నాడు

'తల నొప్పిగా వుందక్కా...' అన్నాడు.

'తల నొప్పా?...అయితే వేడివేడి కాఫీ తెస్తానుండు....' అంటూ వెళ్ళిపోయింది. వేణు ఆలోచనలో పడిపోయ్యాడు. 'జ్యోతి అక్క బి. ఎ. పాసయింది. ఎక్కడా తప్పకుండా. అదిలించో బెదిరించో తనూ యిప్పటిదాకా పాసవుతున్నాడు. కాని యీ పరీక్ష పోతుందని అక్కకెలా చెప్పడం?...చెబితే ఏమంటుంది?...అసలీ శంకరం మేష్టరు సైంధవుడిలా అడ్డుపడకపోతే యిది నెట్టుకొచ్చేవాడే...! అనుకుని బరువుగా నిట్టూర్చాడు వేణు.


అప్పుడే కాఫీకప్పుతో వచ్చిన జ్యోతి 'ఏం బాబూ!....తలనొప్పి ఎక్కువగావుందా? అంటూ కాఫీ యిచ్చింది. తర్వాత అమృతాంజనం తెచ్చి తలకురాస్తూ 'వేణూ!..., పరీక్ష బాగా వ్రాశావా?' అని అడిగింది.

వేణుకు ఏం చెప్పాలో తోచక 'ఊc...' అనేశాడు. అతడి మనసులో మాత్రం అక్కకు అబద్ధం చెప్పాల్సి వచ్చినందుకు చాలా బాధగా వుంది....'

'కాసేపు విశ్రాంతి తీసుకో.., రేపు లెక్కల పరీక్షగా...కాస్సేపు చూసుకుంటే చాల్లే...' అని చెప్పి వెళ్ళిపోయింది జ్యోతి.

శంకరం మేష్టరుమీద పగ తీర్చుకోడం ఎలాగా అని ఆలోచిస్తున్న వేణుకు మెరుపులా ఓ వుపాయం తట్టింది. [illegible] హుషారుగా ఈల వేసుకుంటూ బయలుదేరాడు.

(సశేషం)



గాదె వెంకట్రామారెడ్డి

(ఏ)నిటి ఒడ్డునేవున్న మామిడి తోట చేరుకునే సరికి సాయంత్రం మూడు గంటలయింది. నేను వెళ్ళవలసిన వూరు అక్కడికి అరమైలు మాత్రమే వుంటుంది. దాదాపు రెండు సంవత్సరాల క్రితం చూసినా కూడా నామనసులో ఆ విషయం బాగా జ్ఞాపకం వున్నది. ఆకాశం నిండా మేఘాలు క్రమ్ముకొని వుండడం మూలాన గాలి చల్లగా వీస్తోంది. వరుగు చెట్ల నుండి వచ్చే తియ్యని శబ్దంకాని, చల్లటి గాలి గాని నా మనస్సును ఆకర్షంగా ఆహ్లాదపరచలేక పోతున్నాయ్. అడుగులు త్వరగా పడడంలేదు. ఇసుకలో నడుస్తూండడంవలనో లేక, ఊరు దగ్గరకు వస్తుందనో!— ఖచ్చితంగా చెప్పలేను. కాని ఒకటి మాత్రం నిజం. నా అడుగులు యాంత్రికంగా పడుతున్నాయ్.

"ఎలాంటి స్థితిలో 'జ్యోతి'ని చూడవలసి వస్తుందో!" అనే సంశయం నన్ను బాధ పెడుతోంది. ఈ సంశయానికి కారణాలు లేకపోలేదు.

.... మొన్న నేను సెలవులకు యింటికెళ్ళినపుడు ఒకసారి మామయ్య గారి యింటి కెళ్ళక తప్పింది కాదు. జ్యోతి పెండ్లయిన తర్వాత వాళ్ళింటికి వెళ్ళడం నేను విధిగా మానుకోవలసి వచ్చింది. ఎపుడన్నా బజారులో కనిపిస్తే మామయ్యతో తప్పదన్నట్లు రెండు మాటలు మాట్లాడేవాడిని. అంతే! దీనికి కారణం మామయ్య విచారంగా వున్నపుడు చూడలేకనే! అప్పటికే జ్యోతి సంసారాన్ని గురించి వూళ్ళో అనుకుంటున్న మాటలు నేను వినడం తటస్థించింది. అందుకే వాళ్ళ యింటికి వెళ్ళడం మానివేశాను.

కాని ఆ రోజున తప్పలేదు. మామయ్య బజారులో కలిసి "మీ అత్తయ్య పిలుస్తుంది వెళ్ళు." అన్నాడు. ఆయన మాటను కాదనే ధైర్యం నాతో లేదు. నేను వెళ్ళేసరికి అయిదు సంవత్సరాల 'ఉష' "అవ్వా బావ వచ్చాడు." అని యింట్లోకి పరుగెత్తుకు వెళ్ళింది. నేను వసారాలో మంచం పైన కూర్చున్నాను.

"ఇటు తిరిగి చూడు..... ఇల్లాగా కూనివేశావేం?" అన్నది క్రొత్తగా పెట్టుకున్న కళ్ళజోడును సవరించుకొని అత్తయ్య నవ్వుతున్నట్లుగా ఆ కళ్ళజోడును చూస్తే

ఎంత వాళ్ళు వెక్కిరయ్యా అంత నవ్వు వచ్చింది. అదే రెండు సంవత్సరాల క్రితం అయితే యెంతగా నవ్వేవాడినో! ప్రయత్న పూర్వకంగా నవ్వుని ఆపు చేసుకుని—

"తీరిక లేదు." అని తడబడుతూ ఒక మాట అడ్డువేశాను. కానీ, నాకు తీరిక లేనంత పని, యింటి దగ్గర యేమీ వుండదు' అని ఆమెకు తెలుసు.

'మళ్ళీ వెళ్ళేది ఎప్పుడు?" అన్నది, పై మాటకు సంబంధం లేకుండా.

"నాల్గు రోజుల్లో వెళ్ళి పోతాను." అన్నాను. అత్తయ్య కంటే ముందు నేనే 'జ్యోతి' ప్రస్తావన తెస్తే బాగుంటుం దనే వుద్దేశంతో,

"మొన్ననే జ్యోతి వచ్చి వెళ్ళిందటగా! బావున్నదా?" అన్నాను. జ్యోతి ప్రస్తావన తెచ్చేసరికి మా అత్తయ్య ముఖంపై విచార రేఖలు అలుముకున్నాయి. ఆ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. దాంతో నా మనస్సు చివుక్కు మంది. ఇందుకే ఆ ప్రస్తావన తీసుకరాను.

'బాగులేదు, పాడులేదు. మీ మామయ్య దాని గొంతు కోశాడు. నేను చెప్పినట్లు చేస్తే కడుపులో చల్ల కదలకుండా హాయిగా బ్రతికేది. చూసి చూసి యమకింకరుల మధ్యలో పెట్టాడు. ఇంక యిప్పుడు యేమనుకొని యేం లాభం? దాని బ్రతుకు యెట్లా వెళ్ళారుతుందో!" అన్నది విచారంగా.

'పరవాలేదులే. అవే సర్దుకుపోతాయ్." అన్నాను. ఆ మాటలు నేను మనస్ఫూర్తిగా అనలేదు.

ఏం సర్దుకు పోతాయ్ బాబూ! రోజు రోజుకు ఎక్కువయిపోతున్నాయ్." అన్నది నిట్టూరుస్తూ. ఏం జరుగుతున్నాయని నేను ప్రశ్నార్థకంగా చూశాను.

'ఏం లాభం యెంతచేసి? ఇంట్లో జరగవలసినవన్నీ బజారు కెక్కి నలుగురితో నగుబాట్లు అవ్వక తప్పడం లేదు. అమ్మాయి వలన కలిగే బాధ కంటే ఈ బాధ యెక్కువయింది. ప్రతివాళ్ళు యిష్టం వచ్చినట్లు......" అని అత్తయ్య పూర్తి చెయ్యకముందే నేను అందుకొని,

'ఎవళ్ళో యేవో అనుకుంటారు? అవన్నీ మన మెందుకు పట్టించుకోవటం?' అన్నాను నేను. కానీ యెదుటి వాళ్ళు మనను గురించి విపరీతంగా మాట్లాడు కొంటూ వుంటే, యెంత నిగ్రహించుకున్నా ఒకసారి కాకపోతే మరొక సారయినా బాధ కల్గక తప్పదు— అని నాకు తెలుసు.

'చూసే వాళ్ళకు అలానే వుంటుంది. అనుభవిస్తే గాని తెలియదు. మొన్న, అంటే నెలరోజుల క్రితం పెద్ద తగాదా జరిగింది. పండుగకు పంపించమంటే వియ్యపురాలు పంపించ నన్నది. ఒకటికి మూడు సార్లు అడిగాడు మీ మామయ్య. అయినా పంపించ నన్నది. వూళ్ళో ప్రెసిడెంటుతో చెబుతా మంటే........ ప్రతిదీ బజారులో జరిగి పోవలసిందే. చేసేది లేక మీ మామయ్య యింటికి వచ్చాడు. మా దౌర్భాగ్యం యిలా తగలబడింది కాబోలు, అని నేనెప్పు ఏడ్చి వూరుకున్నాను. అమ్మ యేంది చెబితే అది అంటాడు ఆ అబ్బాయి. ఆమేమో బెడ గొండ రాక్షసి. ఇదంతా తెలిసినప్పుడు, ఆ యబ్బాయికి నోట్లో నాలుక లేదని, అసలేం తెలియదని నం మొత్తుకున్నా కూడా మీ మామయ్య వింటేగా!" అన్నది.

'అదంతా జరిగిపోయిందిగా. తిరగ దోడు కొని విచారపడడ మెందుకు?" అన్నాను నేను.

"దాని మాట పట్టి త్రాగుబోతు. చేయరానిపన్లు అదేపని. ఇంటి విషయాలు యేమీ పట్టించుకోడు. ఒకసారి మీ మామయ్య ఆ అబ్బాయికి యేదో చెప్పేసరికి, 'అమ్మకూ, కొడుక్కూ కాకుండా చేసి మీరు పెట్టడానికి చూస్తున్నారు'— అని మొన్న వెళ్ళినప్పుడు పెద్దగానే తగవు వేసుకుందట. అదేం కాదని మీ మామయ్య చెప్పినా వినలేదట! అక్కడే నిల్చొని చూస్తున్న అతడు దిష్టి బొమ్మలాగా చూస్తూ నిల్చున్నాడట! ఆఖరికి రేపు దాన్ని చావగొట్టి పడేసినా అట్లానే చూస్తూ ఉంటాడు. దాని గొంతు కోశాడు."

ఆవేశంగా మాట్లాడుతున్న మా అత్తయ్య కళ్ళ వెంబడి అశ్రుకణాలు రాలు తున్నాయ్.

"అసలేం జరిగింది?" అన్నాను నేను ఖంగారుగా.

"మొన్న ఈ మధ్య నుంచి తిట్లు కూడా మొదలెట్టిందట! అయినా జ్యోతి మాకు ఈ సంగతి చెప్పలేదు. ఒకరోజు చేనులోకి వెళ్ళి గడ్డి తీసుకురమ్మన్నారట! అదీ వెళ్ళలేనని, తలనొప్పిగా వుందని చెప్పిందట. నీకూ తెల్సుగా! మన యింటి దగ్గరవుండగా కనీసం బావిలో నీళ్ళు కూడా తోడేది కాదు, అని. ప్రతిరోజూ ఎండకు వెళ్ళడం మూలాన తలనొప్పి పుట్టిందేమో! దానికి, యేదో కొంప మునిగి పోయినట్లు కేకలు వేయడం మొదలెట్టిందట! ఆ సమయానికే అల్లుడు కూడా అక్కడికే వచ్చాడట! అయినా నోరు మెదపలేదట! వున్నవీ లేనివీ కల్పించి అతడితో చెప్పిందట! ఎందుకు అబద్ధాలు చెబుతావ్?" అని అనేసరికి యింకా పెద్దగా అరుచుకుంటూ తిట్టడం మొదలెట్టిందట! ఒకసారి చెయ్యికూడా యెత్తిందట! అమ్మాయి చేసేది లేక యింటికి వుత్తరం రాసింది. తన సంసారంలో కష్టాలు వచ్చాయని అప్పుడే మొట్ట మొదటిసారిగా రాసింది. ఇంక నేను యేడ్వ డము మొదలెట్టి మీ మామయ్యను చాలా యిదిగా మాట్లాడాను. ఆ కష్టాన్నీ తీసుక వస్తాను వుండు. మన కళ్ళ యెదుటే వుంటుంది.' అని వెళ్ళాడు. అసలే కోపం మీద వున్న మీ మామయ్య, వెళ్ళడంతోనే ఆమెను నాలుగు మాటలు అన్నాడట! దాంతో యిక, యిల్లూ వాకిలీ లేచిపోయేలా తిట్టడం మొదలెట్టిందట! చుట్టూ జనం చేరారట! జ్యోతి, యింట్లోకి వెళ్ళి యేడ్వడం మొదలెట్టిందట! మీ మామయ్య, ప్రెసిడెంటును పిల్చుకు వచ్చి అన్నీ అడిగించాడట! అంతా నా యిష్టం! మీ రెవరు నన్నడగడానికి" అని కసిరి కొట్టిందట. "మీ అమ్మాయిని తీసుకు వెళ్ళండి. తరువాత కథ నేను చూసుకుంటాను. మూడవ నాటికి మీ కాళ్ళ పైన వచ్చి పడాలో ఉండో!' అన్నాడట ప్రెసిడెంటు. అయినా ఆమె భయపడక పోవడంతో, యింట్లో యేడు స్తున్న జ్యోతిని పిల్చి బయలుదేరారు. పరువు ప్రతిష్టలకోసం మనం ప్రాకు లాడుతూ వుంటే, ఇదేమో బజారు కెక్కు తోంది. ఇక నిన్ను చూడనిదే మీ అమ్మ వుండలేదు. బయలుదేరు.' అన్నాడట!".. అని అత్తయ్య పూర్తి చెయ్యకముందే నా నోటి వెంట "ఆఁ"...... అన్న మాట వెలు వడింది. ఇదంతా యేదో పీడకలగా వుంది

వాళ్ళు. అమ్మో! వచ్చేస్తే యింకేమయినా వుందా? లోకం యింకా కోడి అంబ కూయలేదు! మళ్ళీ అత్తయ్య మొదలెట్టింది.

"జానీ జ్యోతి అలానే నిల్చుంది పోయిందట. 'బయలుదేరు' అని మీ మామయ్య గట్టిగా అనడంతో,

"నాన్నా......" అన్నదట. 'ముందు బయలుదేరు. ఎన్నాళ్ళని వోర్చుకుంటాం.'' అన్నాడట! అక్కడ నిల్చున్న వాళ్ళంతా, తలొక మాట అనుకుంటున్నారట! జ్యోతి వెళ్ళి బట్టలు పెట్టెలో సర్దుకొని వెనక వసారాలో వున్న అల్లుడి దగ్గరికి వెళ్ళి,

"వెడుతున్నానండి." అన్నదట! అయినా ముఖం త్రిప్పలేదట! "మళ్ళీ నాలుగు రోజులలో రండి.'' అన్నదట! ఆ మాటకు తల త్రిప్పి చూశాడట! నీళ్ళు నిండిన కళ్ళతో చిన్నపిల్లవాడిలా,

"నన్నేం చేసి వెడతావు జ్యోతీ?'' అన్నాడట! జ్యోతి మనసు యెలాంటిదో నీకూ తెల్సుగా! 'వెళ్ళను. మిమ్మల్ని విడిచి వెళ్ళను అని వెలుపలికి వచ్చి రేపువుదయం.వెడదాంలే నాన్నాగారండి లేదు.'' అని చెప్పిందట! ఆ రాత్రి జరిగినదంతా మీమామయ్యతో చెప్పి తరవాత వస్తానులే. నువ్వు వెళ్ళు.'' అని చెప్పిందట! చేసేదిలేక మీ మామయ్య తిరిగి వచ్చాడు. తరవాత పది రోజులకు వచ్చి నాలుగు రోజులు వుండి వెళ్ళింది. అపుడు అత్త యేదో మాట 'పోయిందట'' ఇల్లా వుంది బాబు'— అని పూర్తి చేసి దీర్ఘంగా నిట్టూర్చింది.

మొదట అతగాడి మీద యెంత కోపం వచ్చిందో ఈ మాటలు విన్న తర్వాత అంతకు రెట్టింపు జాలి కలిగింది. మనసు లోనే జోహారులర్పించుకున్నాను. నిజంగానే ఆ సమయంలో వస్తే జ్యోతి జీవితం యేమయి వుండేది!

"ఏవి లేవులే అత్తయ్యా." అనగలిగాను. మా అత్తయ్య కళ్ళజోడు తీసి కొంగుతో కన్నీటిని తుడుచుకుంది.

"ఇదంతా మీ మామయ్య చేసిన పని. అపుడు నేను యేడిస్తే అందరూ నానా మాటలు అన్నారు. ఇపుడు తెలుస్తుందిగా!'' అన్నది. ఇంక ఆ టాపిక్ మార్చాలనే వుద్దేశంతో,

ఏది నిజం?

"మళ్ళీ యెపుడు వస్తుంది?'' అన్నాను. అంతలోనే ఉష లోపలి నుండి పరుగెత్తుకొని వచ్చి

"బావా! ఈ లెక్క చెప్పు.'' అన్నది. అత్తయ్య లోపలికి వెళ్ళి కాఫీ తీసుకువచ్చింది. నేను వెళ్ళడానికి లేచినపుడు,

'నిన్ను తప్పకుండా ఒకసారి రమ్మన్నది. వెళ్ళేటపుడు కూడా రెండుసార్లు చెప్పింది. అన్నది.

"సరే. రేపు వుదయం వెడతాను.' అని యింటికి వచ్చాను. కాని ఆ రాత్రి నిద్రకూడా నాకూ చాలసేపటివరకు దూరమయింది. ఆ సంబంధం చెయ్యడానికి అక్షరాల యెవరు కారణమో వూహించుకోలేక పోయాను. అప్పట్లో మంచి సంబంధం కనపడక తిరుగుతున్నాడు మామయ్య. కానీ యింట దగ్గర వత్తిడి యెక్కువవడం మూలాన చిట్టచివరకు ఈ సంబంధాన్ని తీసుకువచ్చాడు. అందరికీ యిష్టమయింది అంటే జ్యోతికి యిష్టమో అయిష్టమో ఆమెకు ఒక్కదానికి మాత్రమే తెలియాలి గాని ఆఖరికి మా అత్తయ్యకు మామయ్యకూ కూడా తెలియదు. ఈ క్రొత్త నిబంధనల ప్రకారం— అడిగారు, ఇష్టమే అన్నది. జ్యోతి హృదయంలో ఒకవేళ కలిగిన భావాలు, యెట్టి పరిస్థితులలో నైనాసరే, ఆత్మీయులకు కూడా చెప్పదు. అమ్మా నాన్నకు వ్యతిరేకంగా నడుచుకోదు— అన్న సంగతి అందరకూ తెలుసు.

బంధువులంతా వచ్చేశారు. ఇంకా ఒక్క రోజు మాత్రం పెండ్లి వుంది. అపుడు జరగరాని ఒక దుస్సంఘటన జరిగింది. అప్పటివరకు అలాంటివి, కథలలోనే వుంటాయనుకున్నాను కాని, నిజ జీవితంలో జరుగుతాయని అనుకోలేదు. అక్షరాల ఈ సంఘటన నా కళ్ళ యెదుట జరిగింది—

ఆ ఉదయం ఒక ఆకాశరామన్న వుత్తరము రానే వచ్చింది.

"అత్త మహా గయ్యాళి. చుట్టుపక్కల వూళ్ళవాళ్ళకు ఈ సంగతితెలుసు. మామ యెప్పుడూ త్రాగుతూనే వుంటాడు. మీ అల్లుడిగారికి నోట్లో నాలుకలేదు. అందుకే యిన్ని రోజులనుంచి వాళ్ళకు సంబంధాలు రాలేదు. అంత ఆస్తి కలిగి, ఒకడే కొడుకు అయివుండి కూడా మీరు యిచ్చే నాలుగు వేలకు ఒప్పుకున్నారంటే అర్థం అదే. చూస్తూ చూస్తూ మీ అమ్మాయిని నట్టేట్లో ముంచకండి.'' అని వుంది.

దురదృష్టవశాత్తు అక్కడ నేను వుండడము వలన చదవడం తటస్థించింది. దాంతో మా అత్తయ్య యిల్లు లేచిపోయేలా శోకాలు మొదలెట్టింది. ఎక్కడి వాళ్ళక్కడ కంగారు పడి పోతున్నారు. మా అత్తయ్య వైపు చుట్టాలంతా చిన్నగా రాగాలు తియ్యడం మొదలెట్టారు. ఇంకో మహా తల్లి వచ్చి మళ్ళీ ఆ వుత్తరాన్ని చదవమన్నది. నేను చదువుతున్నాను. ఎక్కడి నుంచో మామయ్య విసురుగా వచ్చి చేతిలో కాగితాన్ని లాగి ముక్కలుచేసి—

"పిప్పు పగుల్తుంది— జాగ్రత్త.'' అని చెయ్యి యెత్తాడు.

అలాంటి వుగ్రరూపంతో మామయ్యను నేను యేనాడూ చూడలేదు. ఎంతో ఆప్యాయంగా పిలుస్తుండే వాడు నన్ను.

రాను రాను ఇంట్లో శోకాల స్థాయి మించుతోంది. మామయ్య కాలుగాలిన పిల్లిలా అటూ యిటూ తిరుగుతున్నాడు. అంతకంటే ఆయన ఆ సమయంలో చేసే దేమీ లేదేమో! ఆయన విచారపడటాన్ని చూస్తుంటే నా గుండె తరుక్కుపోయింది. కానీ నేను మాత్రం యేం జేస్తాను? గుడ్లప్పగించి చూస్తున్నాను. అంతలో యెవరో నా తెలివైన సలహా యిచ్చారు.


"అమ్మాయిని అడుక్కోండి. దాని యిష్ట ప్రకారం చేద్దాం.'' అన్నారు. కానీ ఆ మాట యీ విషమ పరిస్థితిని తీరుస్తుందా! ఇంత జరిగిన తరువాత, అందరూ యిలా అనుకుంటున్న సమయంలో యే అమ్మాయి మాత్రం ఆ బంధానికి యిష్ట పడుతుంది?


ఒక మహానుభావుడు వెళ్ళి—


"జరిగిందంతా చూస్తూనే వున్నావు. ఇపుడు ఈ సంబంధాన్ని తిరస్కరిస్తే నలుగురిలో నవుబాట్లు కావడమే కాకుండా యిక నీకు.............. పెళ్ళి. ఏ యిష్ట

ప్రకారం చేస్తాం." అన్నాడు.

"మీ అందరికీ యిష్టమయితే నాకూ యిష్టమే." అన్నది జ్యోతి. కానీ ఆ మాట తర్వాత కనుకొలకుల్లో కన్నీటి బిందువులు స్పష్టంగా కనిపించాయి. అక్షరాల ఆ రోజు జ్యోతి అన్న మాటలు యివి. ఆ వయసులో వున్న ఆడపిల్లలు అంత చక్కగా జవాబు చెబుతారా? అని ఆశ్చర్యం కల్గింది నాకు. తరువాత ఒక్క క్షణం కూడా అక్కడ వుండకుండా యింటికి వెళ్ళిపోయాను. ఈ సంగతి పెళ్ళికొడుకుకు కూడా తెలిసిందట! కానీ అంతగా







పట్టించుకోలేదు.

మరునాడు ఒక వైపు పెండ్లి జరుగుతుంటే, మరో వైపు మా అత్తయ్య యేడుస్తూ యింట్లో పడుకొంది. గుండె నిబ్బరం చేసుకుని అంతా మామయ్యే జరిపించాడు. మామయ్యను ఆరోజు ఎంతగా మాట్లాడిందో తల్చుకుంటుంటే అసహ్యంతోపాటు ఏదో విధమయిన జాలి కూడా వేస్తుంది. ఈ విధంగా జ్యోతి పెండ్లి జరిగింది. — ఏ అర్ధరాత్రికో నిద్ర పట్టింది.—

మరునాడు పుదయాన్నే బయలుదేరాను.

* * *

జ్యోతిని గురించి అత్తయ్య చెప్పిన మాటలనే నెమరు వేసుకుంటూ వూరు చేరాను.

ఆ వూరు, జ్యోతి అత్తవారి యిల్లు యిదివరకు ఒకసారి (పెండ్లిసమయంలో) చూసివున్నదే కనుక సరాసరి అంటే మధ్య ఏ ఒక్కరిని వాకబు చెయ్యకుండా వాళ్ల యింటికి వెళ్లాను.

జ్యోతి అత్తవారిది మేడ. రంగులు క్రొత్తగా వేశారులాగుంది. కొట్ట వచ్చినట్లు కనబడుతున్నాయి. అప్పట్లో పగిలి వున్న ప్రహరీని బాగు చేయించారు. ఇంటి

ఏది నిజం?

ముందు పూల మొక్కలు, అవన్నీ కలిసి యేదో క్రొత్త శోభను కూరుస్తున్నాయి.

మొట్టమొదట జ్యోతిని చూడటమే తటపటాయిస్తుందేమో! ఆ విచార వదనాన్ని యెలా చూడాలి? అన్న సంశయం పీడిస్తోంది. ఎట్టకేలకు కాంపౌండు దాటి గుమ్మంలోనికి వెళ్లాను. వరండాలో వున్న జ్యోతి అత్తయ్య నన్ను చూసి,

"ఎన్నాళ్టికి వస్తున్నావేం బాబు! నీళ్లు తొట్టినుండు కాళ్లు కడుక్కుందువుగాని" అని నవ్వుతూ లోనికి వెళ్లింది.

'ఇది యేమిటి?' అన్న ప్రశ్న యెదురయింది. కనిపించడంతోనే పెడసరంగా ప్రవర్తిస్తుందనుకున్నాను. కానీ యిలా జరిగింది. తరువాత కాఫీ యిచ్చింది. కుశల ప్రశ్నలు అయిపోయిన తర్వాత,

"అమ్మాయి, యిపుడే మామిడి తోట లోనికి వెళ్లింది. జ్యోతి మా కోడలుగా రావడం ఒకవిధంగా అదృష్టమే." అన్నది. ఆ మాటలలో వ్యంగ్యం వినిపించడం లేదు. హృదయపూర్వకంగానే చెబుతున్నట్లుంది.

"చాల సంతోషమండి." అన్నాను నేను చిరునవ్వుతో.

"చూడు బాబు — మన పనులు మనం చేసుకుంటే తప్పా? తీరికలేని సమయాల్లో యెలా పుట్టింటికి పంపించడం? ఒక రోజు మీ మామయ్య వచ్చి సంసారంగుట్టును రచ్చ కెక్కించాడు.—" అన్నది. ఆమె చెప్పే మాటలు కూడా నిజంలాగానే కనిపిస్తున్నాయి.

"హాహా" — అని ఆశ్చర్యం [illegible] గతిగాను.

"మీ మామయ్య నన్ను గురించి విపరీతంగా చెప్పి వుంటాడు. కావాలంటే నన్ను గురించి జ్యోతిని అడుగు." అన్నది.

'అరే! హాస్యం కూడా వచ్చిందే!' అనుకున్నాను. తరువాత యేవేవో మాట్లాడి యింట్లోకి వెళ్లింది.


'అయితే అత్తయ్య చెప్పిందంతా అబద్ధమేనా? ఈమె అలా ప్రవర్తించడానికి ఆస్కారమేలేదు!' అనుకున్నాను. సాయంత్రం నాలుగు గంటలయింది. నా మనస్సు పరిపరి విధాల పోతోంది. అత్తయ్య చెప్పిన మాటలకు అర్థంలేదా? ఈమె అన్న మాటలలో నిజం లేదా? అదే నా సందేహము. మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. గాలి హోరు యెక్కువయింది. అకస్మాత్తుగా నా దృష్టి గుమ్మం వైపు మళ్లింది.

"ఎంత చేసినా యింతే! ఛీ! ఈ బ్రతుకు పాడుగాను." అని అనుకుంటూ జ్యోతి వచ్చి గుమ్మంలో షాక్ తగిలినదానిలా ఆగిపోయింది. తల దించుకొని,

"ఎపుడు వచ్చావ్?" అన్నది. నేను చెప్పాను. అప్పటికీ యిప్పటికీ జ్యోతిలో యెంతో తేడా వుంది! తరవాత జ్యోతి మాట్లాడకుండా లోనికి వెళ్లింది. ఆమె వుద్దేశ్య మేమిటో నాకు అర్థం కాలేదు. మొత్తం మీద కేకలు వేసింది అత్త, అని స్పష్ట పడింది. నాతో మాట్లాడటానికి యెందుకంత భయమో లేక యేమిటో నాకు అర్థం కాలేదు. అపుడు తలదువ్వుకో లేదు. ఒంటిమీది బట్టలన్నీ మాసివున్నాయి. అదే కారణమేమో? అనుకున్నాను.

దాదాపు ఆరు గంటలకు తలదువ్వుకొని మంచి బట్టలు కట్టుకొని వరండాలోనికి వచ్చి,

"మా యిల్లు యెలా వుంది?" అన్నది చిరునవ్వుతో —



"బాగానే వుంది." యాంత్రికంగా అన్నాను. పిల్ల మనస్తత్వా లేమిటో నాకు బోధపడకుండా వుంది. తల యెత్తి చూశాను.

ఆ ముఖంలో రెండు సంవత్సరాల క్రితం కళ — బహుశా కృత్రిమంగానేమో! వచ్చేసింది.

"ఒక్కసారయినా యింటికి రాలేదే! ఇవాళ నన్ను మర్చిపోయావుకదూ!" అన్నది చిరునవ్వుతో. ఇపుడు నా హృదయం సంతోష

ఏది నిజం?

తరంగాల మీద తేలియాడుతోంది. నా నెత్తి మీద వున్న యేదో బరువు దించివేసినట్లు వుంది. ప్రశాంతంగా, గాలి పీల్చుకున్నాను. వాతావరణం కూడా యెంతో చక్కగా వుంది. నేను రాకపోవడానికి కారణం కేవలం నిరాధారమైనదే — అనుకున్నాను, కాని ఆ సంగతి చెప్పలేదు.

"మొత్తంమీద అదృష్టవంతురాలివి. నిన్ను యిలా చూస్తుంటే నాకు యెంత సంతోషంగా వున్నదో తెలుసా?" అన్నాను టాపిక్ మార్చి.

"మరేమనుకుంటున్నావ్?" అన్నది సిగ్గుతో తల దించుకుని. విరబూసిన చెక్కిళ్లపై ఎక్కడో నవ్వుల వన్నెల రేఖలు నా మనో నేత్రానికి కన్పించి కలత బెడుతున్నాయ్. నేను వినినదానికి, చూసిన దానికి యే మాత్రం సంబంధం లేకపోయే సరికి తికమక పడుతున్నాను. ఏది నిజమో తేల్చుకోలేని స్థితిలో పడ్డాను.

"సంతోషంగా వుంటున్నారు కదూ!" మా యిద్దరికీ వున్న గాఢమయిన స్నేహమే నన్ను ఈ మాట అడగడానికి పురికొల్పింది.

భయంకరంగా మేఘాలు గర్జించాయ్. జ్యోతి మాట్లాడిందో లేదో వినిపించలేదు. అప్పటివరకు ఓపిక పట్టిన వరుణదేవుడు విజృంభించాడు. ప్రక్కనే ఆడుకుంటున్న నా పసిపాప భయపడి జ్యోతి ఒడిలో పడింది. నేనూ, జ్యోతి వర్షం కేసి చూస్తూ వుండి పోయాము. కుండపోతగా కురిసిన వర్షం పావుగంటలో వెలిసింది. నేను [illegible] వచ్చి ఆకాశం కేసి చూశాను. తూర్పు వైపున యేడు రంగుల ఇంద్ర ధనుస్సు పెద్దది వేసింది. చిన్నప్పుడు మేము వర్షంలో ఆడుకుంటుంటే పెద్ద వాళ్లు కేకలేసేవాళ్లు —

"జ్యోతీ యిలా రా." అని సంతోషంగా పిల్చాను. చిన్న పాపను యెత్తుకుని వచ్చింది.

"ఇంద్రధనస్సు చూడు, ఎంత అందంగా వుందో!" అన్నాను. సూర్య కిరణాలు గడ్డి మీద వున్న నీటి బిందువులపై పడి వేలకు వేలు యింద్రధనుస్సులు యేర్పడుతున్నాయ్. అబ్బ! యెంత సంతోషం? సంతోషంతో జ్యోతి ముఖంలోకి చూసిన నాకు కళ్ళు తిరిగి పడిపోయినంత పనయింది. కాళ్ళ క్రింద భూమి బ్రద్దలై అంతు దొరకని అగాధాలలో కూరుకు పోతున్నట్లనిపించింది. ఈ సారి జ్యోతి తల దించలేదు. రెండు కనుకొలకుల్లో నీటి బిందువులు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. రెండు చిన్న యింద్రధనస్సులు యేర్పడ్డాయ్. ఆ చిన్ని కన్నీటి బిందువులలో యే బ్రహ్మాండ విషాద సాగరాలు గర్భితమయి వున్నాయో. ఇంద్ర ధనస్సు వేస్తే సకల చరాచర ప్రపంచం సంతోషిస్తుంది, అంటారు. మరి యిప్పుడు నేను నవ్వాలా? యేడ్వాలా? అంతు పట్టకుండా వుంది. నేను వికలంగా చూశాను.

"ఆ కన్నీటి చుక్కలేమిటి జ్యోతీ?" అన్నాను.

"మనం చిన్నప్పుడు వర్షంలో ఆడుకున్న రోజులు గుర్తు వచ్చాయి. అంతే" అని చరచరా యింట్లోకి వెళ్ళి పోయింది.

అప్పటివరకు నాకు తెలిసింది — జ్యోతి యేదో దాస్తున్నది అని. కేవలం అది గుర్తు రావడంవలన ఈ కన్నీటి చుక్కలు రాలేదు. ఆ రోజు ఆకాశరామన్న ఉత్తరానికి అత్తయ్య చెప్పినదానికీ, అప్పుడు చూసిన దానికీ సంబంధం వున్నదన్నట్లు అనిపిస్తోంది. గుండెలు పిండే దుస్సంఘటనలతో చిత్రహింసపడుతూనే సంతోషంగా మాట్లాడటం నేర్చుకుందా? లేక జీవిత కఠోర సత్యాలు నేర్పాయా?

ఇంతటితో ఆగిపోతే, అంటే నా విశ్వాసాన్ని మార్చుకుండా వుండే సంఘటనలు జరగకపోయినట్లయితే, అత్తయ్య చెప్పినదీ, ఆకాశరామన్న ఉత్తరమూ నిజమే ననుకునేదాన్ని. అంటే తరవాత అవునా నిజంకావని నిర్ధారణ చేయలేను — ఏమిటో?

రాత్రి భోజనంచేసే ముందు పెరుగు వెయ్యడానికి వచ్చిన జ్యోతితో.

"రేపు పొద్దున్నే వెళ్ళిపోతాను" అన్నాను.

"ఇక్కడ వుండ వుద్దేశ్యం లేదు గదూ! ఈ దౌర్భాగ్యురాలిని చూడ బుద్ధి కావడం లేదు కదూ!" అన్నది. దీనంగా చూసింది. కథ అడ్డం తిరిగింది అనుకొని —

"అదేం లేదు. వుండిపోతాను." అన్నాను.


"నా చర్మసౌందర్యం కోసం లక్స్ నాకు ప్రీతి"
అన్నది జమున
LUX TOILET SOAP
జమున కున్నట్టి మీకున్నూ చర్మ సౌందర్యం అమూల్యం.......లు ఆ సాధనయే దానికి తగినది.
'వనిత సొగసుకు నిష్కళంకమైన చర్మ సౌందర్యం మరి దేనికంటెనూ ఎక్కువ గుణకారి నా చర్మసౌందర్య సాధనగా సర్వదా లక్స్ వాడతాను. దాని మీగడవంటి నురగ, దాని దివ్యమైన పరిమళం నాకెంతో ఆనందకరం. అలాగే మీకున్నూ అని నా నమ్మకం.' అన్నది అతి సుందరియగు జమున. లక్స్‌తో అతి మనోహరముగా కనబడండి.
తెలుపులోను నాలుగు హరివిల్లు రంగుల్లోను వున్నది
లక్స్ టాయిలెట్ సబ్బు
సినిమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన సౌమ్యమగు సబ్బు
లింటాస్-LTS. 200-140 TL.
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

ఏది నిజం?

జ్యోతి దీర్ఘంగా నో నిట్టూర్పు విడిచి వెళ్ళింది.

వరండాలో చల్లగాలికి పడుకున్నాను. జ్యోతి సంసారంలో యెంతగా సుఖశాంతులు లేకుండాపోయాయో! అందుకే గాజులు ఆ మహానుభావుడు యింతవరకు కన్పించకుండా వుంది!' అనుకుంటూ ఆకాశంలోకి చూస్తున్న నాకు లోపల గదిలో నుండి మాటలు వినిపించేసరికి అటు విన్నాను.

"మరి అంత భయ మేమిటండీ! రేపు ప్రొద్దున్నే పలకరించండి." నవ్వుతూ, భర్తతో అంటోంది జ్యోతి.


"ఏమోనా! నన్ను గురించి యిప్పటికే మీ వాళ్ళు, చెప్పి వుంటారు." అన్నాడు. దాంతో జ్యోతి గల గల నవ్వింది.

"నీలి ఆకాశంలో చుక్కలు చూడు జ్యోతీ. చంద్రుడు చూడు, మనను చూసి సిగ్గుపడిపోతున్నాడు. పచ్చగడ్డిపై నీటి చుక్కలు చూడు యెలా మెరిసిపోతున్నాయో" అంటున్నాడు. కొంప తీసి ఆయనకు కవిత్వం కూడా వచ్చునన్న మాట! అనుకున్నాను నేను.

"పోండి. చిన్నపిల్లల్లాగ" జ్యోతి మృదువుగా అంటోంది. "మనం ఎప్పుడూ చిన్నపిల్లలమే జ్యోతీ" అన్నాడు అతను.

"అబ్బ! వుండండి!!" మత్తుగా వెలువడ్డాయి జ్యోతి నోటిమాటలు. నేను మెల్లగా లేచి కాంపౌండులోనికి వచ్చాను. ఇపుడు గాఢంగా ఆలోచనామయంలో పడిపోయాను. ఏది నిజం? ఆనాడు పెండ్లిలో జరిగిన ఘోరదుర్ఘటన అబద్ధమా? అత్తయ్య చెప్పింది నిజం కాదా? అయితే మరి సాయంత్రం జ్యోతి కళ్ళల్లో వున్న కన్నీటి బిందువులకు అర్థం? మొట్టమొదట తను చూచినపుడు విసుక్కుంటున్న దానికి వ్యాఖ్య? భయంకర దుర్ఘటనలతో పాటు, దర్పన:ఖాలు కూడా వున్నాయా జ్యోతి సంసారంలో! ఇవి రెండు ఒకేసంసారంలో వుండడం యెలా సాధ్యం? అయితే వీటి రెంటిలో యేది అబద్ధం? ఏది నిజం?

ఇంతకూ యేది నిజమో తెలియకుండా ఆ రోజు తెల్లవారింది. ●



బులుసు వెంకటేశ్వర్లు

'ఏమోయ్ శ్రీరామమూర్తీ అప్పుడే వెళ్ళిపోతున్నావేమి టెంటికి కాస్త ఆగు' అంటూ పలకరించాడు ప్రకాశం అప్పుడే నిర్మలతో ఏదో మాట్లాడి వెళ్ళబోతున్న శ్రీరామ్మూర్తిని.

శ్రీరామ్మూర్తి ఆగాడు.

'ఏమిటి విశేషం అంత తీరుబడిగా ముచ్చటించు కుంటున్నారు.' వెళ్ళిపోతున్న నిర్మల వంక చూస్తూ అడిగాడు ప్రకాశం శ్రీరామ్మూర్తి దగ్గరగావచ్చి.

శ్రీరామ్మూర్తి నొసలు చిట్లించాడు 'ఏమిటి' నీ వాగుడన్నట్లు ప్రకాశంకేసి చూస్తూ.

'మధ్యలో పానకంలో పుడకలాగా వచ్చాను కాబోలు' గుడ్లు మిటకరిస్తూ అన్నాడు ప్రకాశం.

'ప్రకాశం నీకీమధ్య పిచ్చి పడుతున్నట్లుంది.'

'అవునులే శ్రీరామమూర్తీ! నీతోకూడా తిరుగుతున్నందుకు మంచిమంచి పేర్లే పెడుతున్నావు.'

ప్రకాశం సీరియస్ ాజు చూసి శ్రీరామ్మూర్తికి నవ్వొచ్చింది.

'ఊరికే అన్నాను లేవోయ్ మరీ అంత బాధపడకు'. కాస్త కాఫీ త్రాగి పోదామా? ఈ ఊరడింపుతో ప్రకాశం చల్లబడ్డాడు.

నాయర్ కేంటీన్లో తృప్తిగాటిఫిన్ చేసి బైట పడ్డాక సిగరెట్లు కొట్టుకేసి ఆశగా చూశాడు ప్రకాశం. శ్రీ రామ్మూర్తి రెండు సిగరెట్లు కొని ఒకటి ప్రకాశాని కిచ్చి తనూ ఒకటి ముట్టించుకున్నాడు.

'సరేగాని శ్రీరామ్మూర్తీ మీ నిర్మలేం అంటోంది?'

సిగరెట్టు పొగ అందంగా రింగురింగులుగా వదులుతూ అన్నాడు ప్రకాశం. ఉలిక్కిపడ్డాడు శ్రీరామ్మూర్తి.

'ప్రకాశం! నువ్విలా మాట్లాడ్డం ఏం బాగోలేదు' కొంచం బాధగానే ధ్వనించిందతని కంఠం.

'సరేలేవోయ్. ఈ దాగుడు మూతలెందుకూ? నీతో తప్ప ఇంకెవరితోటీ మాట్లాడదు కదా ఆ మహారాణీ! అందులోనూ కాస్త ఎర్రగా బుర్రగా ఉన్నావాయె. అహాఁ! నేనన్నానికాదూ ఎవరికేనా ఏమనిపిస్తుందో చెప్పు.' నవ్వాడు ప్రకాశం.

శ్రీరామ్మూర్తికి చాలా చిరాకు కలిగింది.

'ఇంక నవ్వకు ప్రకాశం. నా సంగతి తెలిసుండికూడా నువ్విలా మాట్లాడుతుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది' చాలా బాధపడుతూ అన్నాడు శ్రీరామ్మూర్తి.

'అందంగా ఉన్న ఆడది వెంటబడి తిరు

గుత్తాపుం'టే మడికట్టుకుని కూర్చున్నా నంటుంటె నాకూ చాలా ఆశ్చర్యంగానే ఉంది మరి.'

శ్రీరామ్మూర్తి కొనిచ్చిన సిగరెట్టు ఆఖరిదమ్ము పీల్చి అవతలపారేస్తూ అన్నాడు ప్రకాశం.

వళ్లంటుకుపోయింది శ్రీరామ్మూర్తికి. 'వెధవ! ఎలా వాగుతున్నాడో' అనుకున్నాడు మనసులో.

'ఐతే ప్రకాశం! నీకేమిటంత యింట్రెస్టు? అలా బాధపడిపోతున్నావ్' కొంచెం కోపంగానే అన్నాడు శ్రీరామ్మూర్తి.

'నాలాంటి వాళ్లకింత రెస్టుఉన్నా లాభమేమిటోయ్! మాలాంటివాళ్లకు తెగింపు ఉన్నా ఛాన్సురాదు నీలాంటివాళ్లకు ఛాన్సు వచ్చినా...అదే నువ్వన్నమాట నిజమైతే... చొరవ ఉండదు.'

'ప్రకాశం!..' కోపంగా ఏదో అన బోయాడు శ్రీరామ్మూర్తి.

'ఏనా నే చూడటంలేదూ! వెధవది! ఆఫీసులో చేరినప్పట్నుంచి నీతో ఎంత చనువుగా ఉంటోంది! మేమెవళ్లమూ మనుష్యులం కామనుకుందో ఏమో! మేమేదన్నా పలకరిస్తే మాట్లాడితే నోటి ముత్యాలు రాలిపోతాయేమో అన్నట్లు ఊ! ఆ! అంటుందా వన్నెలాడి. నాకేం నమ్మకంలేదు శ్రీరామ్మూర్తి నీ వ్యవహారం.'

'ప్రకాశం!' ఈసారి గట్టిగా అరిచాడు శ్రీరామ్మూర్తి.

'ఐయాంసారీ శ్రీరామ్మూర్తీ! నాకు నిజంగానే ఈర్ష్యగా ఉంది. ఏం చెయ్యమంటావ్ చెప్పు బ్రహ్మచారి ముండావాణ్ణి కదా. పెళ్లి చేసుకుందామనుకున్నాను. ఏదీ నాకేసి ఒక్కసారి ఒక్కటంటే ఒక్కసారి తిరిగి చిరునవ్వు నవ్విందా?! ఏమిటో! ఎంత వ్యవహారం లేకపోతే అలా పూసుకుని తిరుగుతుంది నీతో!' కసంతా తీర్చుకున్నట్లు గబగబా అనేసి ప్రక్కకు తిరిగాడు ప్రకాశం. శ్రీరామ్మూర్తి కొంచెం దూరంతో నెమ్మదిగా అడుగులేస్తూ కను పించాడు.

రెండడుగులు వెనక్కివేసి 'ఇక్కణ్ణుంచి మనదార్లు వేరుగా శ్రీరామ్మూర్తీ! అవకాశం వచ్చినియోగంచేసుకోడం నేర్చుకో!' అంటూ గబగబా నడిచి వెళ్లిపోయాడు ప్రకాశం.

శ్రీరామ్మూర్తి నడుస్తున్నవాడల్లా ఆగి పోయాడు.

'ఎంతెంత మాటలనేశాడు ప్రకాశం. ఎన్నాళ్లనుంచి దాచుకున్నాడో ఈకుళ్లంతా! మనుష్యుల్నింత చీప్‌గా ఎలా ఎస్టిమేట్ చేస్తారో ఛీ ఛీ!'

శ్రీరామ్మూర్తి మనసంతా పాడయింది.

'నయం తనవైతే ఎలాగో సరు! కుంటాడు. పాపం నిర్మల సంగతి ఏమైనా నిర్మలతో ఇక ముభావంగా ఉండటం మంచిది. పెళ్లి కావలసిన పిల్ల' శ్రీరామ్మూర్తిని ఆలోచనలు తేనెటీగల్లా ముసురుకున్నాయి.

పరధ్యానంగా ఇంటికి వచ్చిన భర్తను చూసి ఆశ్చర్యపోయింది శ్యామల.

ఎప్పుడూ నవ్వుతూ తుళ్లుతూ ఉండే ఆ ముఖంలో నవ్వేమైపోయింది ?

'ఏమండీ ఏమిటి ఇవాళలా ఉన్నారు?' ఆదుర్దాగా అడిగింది శ్యామల.

'అబ్బే ఎలా ఉన్నాను బాగానే ఉన్నానే!' నవ్వు తెచ్చిపెట్టుకుంటూ అన్నాడు శ్రీరామ్మూర్తి లోపలకు దారితీస్తూ.

బట్టలు మార్చుకుని ముఖం కడుక్కుని వచ్చాడు శ్రీ రామమ్మూర్తి. ప్రకాశం అన్న మాటలు గుర్తుకువచ్చి చాలా బాధగానూ చిరాకుగానూ ఉంది.

శ్యామల వేడివేడి కాఫీ తీసుకువచ్చింది. శ్రీరామ్మూర్తి మాట్లాడకుండా తీసుకున్నాడు. శ్యామలకు భర్తవైఖరి ఏమాత్రం అర్థం కాలేదు.

శ్రీరామ్మూర్తి నుదిటిమీద చిరు చెమటలు పడుతున్నాయి. ఎంతెంత మాట లనేశాడు ప్రకాశం!

'ఏమండీ ఇవాళ ఇలా ఉన్నారు ? ఏమయిందో చెప్పరూ?'

చీర చెంగుతో భర్త నుదిటిమీద స్వేద బిందువుల్ని తుడుస్తూ ప్రాధేయపడింది శ్యామల.

'ఏమీలేదు శ్యామలా! నిజం.! ఊరికే కొంచం డల్‌గా ఉన్నానంతే' ఏదీ త్వరగా తయారవు బీచ్‌కి పోదాం' చిరునవ్వు తెచ్చుకుంటూ భార్యను సముదాయించాడు శ్రీ రామ్మూర్తి.

బీచ్‌లో శ్యామల చెప్పే కబుర్లు వింటూ నడుస్తున్నాడు శ్రీరామ్మూర్తి.

'మూర్తిగారూ! నిమ్మల్నే మూర్తి గారూ!' అన్న పిలుపుతో 'శ్యామలతోబాటు శ్రీ రామూర్తి కూడా వెనక్కి తిరిగి చూశాడు. నిర్మల!

'ఏమండీ పిలుస్తున్నా వినిపించుకో కుండా వెళ్లిపోతున్నారే' అంటూ నవ్వు ముఖంతో దగ్గరగా వచ్చింది.

శ్రీ రామ్మూర్తికి క్షణంపాటు ఏం చెయ్యాలో తోచలేదు. శ్యామల ముఖం లోకి చూశాడు. ఆమె మొహంలో ఏ భావమూ కనిపించలేదు.

'అయామ్ సారీ నిజంగా వినిపించలేదు' నెమ్మదిగా అన్నాడు శ్రీ రామూర్తి.

నేనివాళ చాలా లక్కీ! మీ శ్రీమతి గారు కూడా కనుపించారు. అయినా మూర్తి గారూ ఇదేం మర్యాదండీ మీ శ్రీమతిని పరిచయం చెయ్యనే లేదు' అంటూనే 'నాపేరు నిర్మల మీ శ్రీవారి ఆఫీసులోనే నేనూ పనిచేస్తున్నాను' అని తనకుతానే పరిచయం చేసుకుంది నిర్మల.

'చాలా సంతోషం. నాపేరు శ్యామల. మా శ్రీవారికీమధ్య పరధ్యానం బాగా అల వాటయిందిలెండి' నవ్వుతూ అంటూ శ్రీరామ్మూర్తి మొహంలోకి చూపింది శ్యామల.

శ్రీ రామ్మూర్తి కళ్లప్పగించి చూస్తూ ఉండిపోయాడు.

'భార్యాభర్తలిద్దరూ షికారుకు వచ్చి నట్లున్నారు. మరి నేను వెళ్తాను. 'చేతులు జోడించి ఇద్దరికేసిచూస్తూ అంది నిర్మల.

'ఫర్వాలేదు రండి కాసేపు సరదాగా కాల క్షేపం చేద్దాం' చనువుగా అంది శ్యామల. ఏమనాలో తెలియక 'అవునేను' అన్నాడు శ్రీ రామ్మూర్తి.

శ్రీరామ్మూర్తిని మర్చిపోయినట్లుగా ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ నడవ సాగారు శ్యామలా నిర్మలాను. ఎంతోకాలం నుంచి స్నేహం ఉన్నట్లు కలిసిపోయారు, అనుకున్నాడు నెమ్మదిగా వాళ్లవెనకే నడుస్తున్న శ్రీరామ్మూర్తి. నిజానికి అతనికి చాలా కోపంగాఉంది నిర్మలమీద. ఎవరి నైతే మర్చిపోదామని భార్యను తీసుకుని బీచ్‌కి వచ్చాడో ఆమె బీచ్‌లో కనిపించడం మానుతున్న పుండును రేపినట్లయింది.

'ఇక్కడ కాసేపు కూర్చుందామా?'

భ్రమ

హఠాత్తుగా మధ్యలో ఆగి ప్రశ్నించింది శ్యామల వెనుక వస్తున్న భర్తనుద్దేశించి. అలాగే అన్నట్టు తలూపి ఇసుకలో కవాలబడ్డాడు శ్రీరామ్మూర్తి. వెళ్ళిపోతానన్న దాన్ని వెళ్ళనివ్వకుండా నిర్మలను ఆపినందుకు శ్యామలమీద కూడా మంటగానే ఉంది శ్రీరామ్మూర్తికి. భర్త వైఖరి గమనించనట్లుగానే నవ్వుతూ ఏమిటేమిటో మాట్లాడేస్తోంది శ్యామల నిర్మలతో.

'మూర్తిగారూ మరీ అలా మాట్లాడకుండా కూర్చున్నారేమిటి' నిశ్శబ్దంగా కూర్చున్న శ్రీరామ్మూర్తికేసి తిరిగి అంది నిర్మల. ఆమెకేసే చూస్తున్న శ్రీరామమూర్తి చటుక్కున చూపుమరల్చుకుంటూ 'మీరు మాట్లాడుకుంటుంటే వింటున్నానుగా. చూశారా సముద్రం ఎంతబాగుందో' అన్నాడు మరేం అనాలో తోచక.

'అవును! కెరటాలు వచ్చిపోతుంటే చాలా బావుందికదూ. ఏమండీ మనిద్దరం అలా నీళ్ళదగ్గరకు వెళ్దామా' అంది శ్యామల వెంటనే లెమ్మన్నట్లు నిర్మల చెయ్యిపట్టుకుంటూ.

'వద్దు వద్దు' అందామనుకున్నాడు శ్రీరామ్మూర్తి. అతనికి నీళ్ళంటే చాలా భయం. అంతలోకే నిర్మలా శ్యామలా ఒకళ్ళచేయి ఒకళ్ళు పట్టుకుని నీళ్ళదగ్గరగా వెళ్ళిపోయారు చిన్నపిల్లల్లా.

శ్రీరామమూర్తి వాళ్ళిద్దర్నీ చూస్తూ కూర్చున్నాడు. శ్యామల విషయం అతనికి అర్థంకాలేదు. తనను కాని అనుమానించడం లేదుకదా! అంత అనుమానమున్న మనిషైతే నిర్మలతో అంత చనువుగా ఎందుకుంటుంది. ఆలోచిస్తూ కూర్చున్న శ్రీరామ్మూర్తి ఒక్కసారి లేచి నిల్చున్నాడు. పెద్ద కెరటం ఒకటి వస్తోంది. శ్యామలకాని నిర్మలకాని అదేం గమనించలేదు. పరుగెత్తుకు ముందుకు వెళ్ళిన శ్రీరామ్మూర్తి అనాలోచితంగా ఇద్దర్నీ చెరో చెయ్యీ పట్టుకుని వెనక్కులాగాడు. ఐనా అప్పటికే వాళ్ళ బట్టలు చాలా తడిసిపోయాయి.

ఏం జరిగిందో తెలిసేసరికి నిర్మల సిగ్గుతో ముంచుకు పోయింది. శ్రీరామ్మూర్తి సరేసరి! భార్య ముఖంలోకి చూడలేక ఎటో చూస్తూ ఊరుకున్నాడు.

'సరిగ్గా సమయానికి ఆయన రాకపోతే మనిద్దరం పూర్తిగా స్నానాలు చేసేవాళ్ళం' వంగి కుచ్చిళ్ళు పిండుకుంటూ అంది శ్యామల.

'అమ్మయ్య!!' అనుకున్నాడు శ్రీరామ్మూర్తి.

నిర్మలను బస్సెక్కించి ఇంటికి బయల్దేరారు శ్యామలా శ్రీరామ్మూర్తీ.

'మీ నిర్మల చాలా మంచిదండీ' అంది శ్యామల భర్త ప్రక్కన సర్దుకుని కూచుంటూ రిక్షాలో.

గతుక్కుమన్నాడు శ్రీరామమూర్తి నవ్వు ముఖం పెట్టుకుని.

ఇంటికెళ్ళాక కూడా శ్యామల నిర్మలను పొగుడుతూనే ఉంది.

'మీరు చాలా మంచివారుట. నిర్మల చెప్పింది' అంది భర్త కంచంలో పెరుగు వడ్డిస్తూ.

శ్రీరామ్మూర్తికి మతిపోయింది. శ్యామల కాని తన్ను పరీక్ష చెయ్యడం లేదుకదా?

'ఆఫీసులో అందరూ అలాగే అనుకుంటారుటే' అన్నాడు నవ్వటానికి ప్రయత్నిస్తూ.

'అవునుకాని అసలు నిర్మల సంగతి నాకెప్పుడూ చెప్పనేలేదేమండీ' శ్రీరామ్మూర్తి గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్టయింది.

'భగవంతుడా ఇప్పుడేం దారి?' అనుకున్నాడు మనసులో.

'మాకుమట్టుకు పెద్ద పరిచయమేముంది శ్యామలా! ఏదో ఒకే ఆఫీసులో పని చేస్తున్నాం అంతే!'

ఈ సమాధానం శ్యామలకంతగా రుచించలేదు. శ్రీరామ్మూర్తి అదేమీ పట్టనట్టుగానే చెయ్యి కడుక్కుని లేచిపోయాడు.

రోజులు నెమ్మదిగా గడుస్తున్నాయి. ప్రకాశం ఏవో విసుర్లు విసురుతూనే ఉన్నాడు. శ్రీరామ్మూర్తి వింటూనే ఉన్నాడు. నిర్మల రెండుసార్లు శ్రీరామ్మూర్తి ఇంటికికూడా వెళ్ళివచ్చింది.

శ్యామల తరపు బంధువుల యింట్లో ఎవరికో పెళ్ళి అని శుభలేఖ వచ్చింది ఓనాడు. శ్యామలను తనన్నా కలిసి తప్పక రమ్మని ప్రత్యేకంగా ఉత్తరంకూడా వచ్చింది.

భ్రమ

శ్రీరామ్మూర్తికి [illegible] మాత్రం ఊరు పంపించాడు.

* * *

ఆరోజు పొద్దుటే ఆఫీసుకుపోయి తన సీటులో కూర్చుని పని చేసుకుంటున్న శ్రీరామ్మూర్తి, గాజుల చప్పుడు విని తల పైకెత్తి చూశాడు.

నిర్మల! తలంటిపోసుకున్న జుట్టు ఒదులుగా జడ వేసుకుంది. లేత నీలంరంగు షిఫాన్‌చీర. అదేరంగు జాకెట్‌తో చూడ ముచ్చటగా ముస్తాబయ్యింది. చిరునవ్వుతో నిలబడి ఉంది.

శ్రీరామ్మూర్తి అలాగే చూస్తూ ఉండిపోయాడు.

నిర్మల సిగ్గుపడింది. సిగ్గు భారంతో ఆమె కళ్ళు క్రిందికి వాలిపోయాయి. మరుక్షణంలో సర్దుకుంటూ 'మూర్తిగారూ ఈరోజు మా యింటికి రావాలి మీరు' అంది నెమ్మదిగా. శ్రీరామ్మూర్తి తేరుకున్నాడు.

'ఎందుకు నిర్మలా?'

నిర్మల చిరునవ్వుతో చెప్పింది తన పుట్టిన రోజని.

వెనకనుంచి ఎవరో దగ్గారు.

ఇద్దరూ ఒకేసారి వెనక్కిచూశారు.

ప్రకాశం! మళ్ళీ దగ్గి గొంతుక రాసుకుంటున్నాడు.

'మర్చిపోకండేం' అని చెప్పి నిర్మల తన సీట్లోకి వెళ్ళింది.

చూడద్దనుకుంటూనే ఆమె వెళ్ళినవైపు చూశాడు శ్రీరామ్మూర్తి.

'ఎంత అందంగా నడుస్తుంది' అనుకుని తన పనిలో మునిగాడు.

మధ్యాహ్నం పెర్మిషన్ తీసుకుని వెళ్ళిపోయింది నిర్మల. వెళ్తూ మరోసారి చెప్పిపోయింది శ్రీరామ్మూర్తికి తప్పకుండా రావాలని.

నిర్మల అటు వెళ్ళగానే ప్రకాశం శ్రీరామ్మూర్తి దగ్గర కొచ్చాడు.

'ఏంభాయ్ ఏమంటోంది చిలక!' బల్లమీద పైళ్ళు ప్రక్కకుతోసి కూర్చుంటూ అడిగాడు.

శ్రీరామ్మూర్తి ఏం మాట్లాడలేదు.

'ఇవాళ ఒంటరిగా తయారయిందేమి?' మళ్ళీ ప్రకాశమే అన్నాడు ఈ మాట బాగా పనిచేసింది శ్రీరామ్మూర్తిమీద.

'ఈ రోజు ఎంతబాగుంది నిర్మల!' తనలో తనే అనుకున్నాడు.

'ఏమయ్యా మాట్లాడవ్. కలల్లో మునిగి పోయావా ఏమిటి?'

'ప్రకాశం నువ్వు నీపనిచూసుకో పుణ్యముంటుంది.'

విసుగ్గా అన్నాడు శ్రీరామ్మూర్తి ఆలోచనలనుంచి తేరుకుంటూ. నవ్వుకుంటూ లేచిపోయాడు ప్రకాశం.

శ్రీరామ్మూర్తికిక పనితోచలేదు.

నిప్పులేనిదే పొగెందుకు వస్తుంది? ఏం లేందే ప్రకాశం ఎందుకిలా మాట్లాడతాడు పార్టీకి తనొక్కడినే ఎందుకు పిలిచింది? శ్రీరామ్మూర్తి బుర్రలో ఆలోచనలు రైలింజనులా పరుగెడుతున్నాయి

'తను అందగాడన్నమాట నిజమే. ఏ ఉద్దేశ్యమూ లేకపోతే ఎందుకంత ఇష్టం నిర్మలకు తనంటే? ఆ రోజు బీచ్‌లో సంఘటన గుర్తొచ్చిందది. ఆమెస్పర్శ ఎంత హాయిగా ఉంది. తప్పకుండా వెళ్ళాలి. ఈ రోజు సంగతేమిటో తేల్చుకోవాలి.'

ఆఫీసునుంచి త్వరగా ఇంటికెళ్ళి నీట్‌గా తయారయ్యాడు శ్రీరామ్మూర్తి. చాలా హుషారుగా బయల్దేరాడు నిర్మలింటికి.

గుమ్మంలోనే ఎదురయింది నిర్మల. చిరునవ్వుతో స్వాగతం చెప్పింది. మీకోసమే ఎదురు చూస్తున్నానంది. శ్రీరామ్మూర్తికి మాటలు ఎంతో హాయనిపించాయి.

కూర్చోండి మూర్తిగారూ అంటూ కుర్చీ చూపించింది. అంతసేపూ ఆమెనే చూస్తున్న శ్రీరామ్మూర్తి కూర్చున్నాడు మాట్లాడకుండా.

'అమ్మదంతా చాదస్తం. నాకోసం దేవుడికి దండంపెట్టి రావడానికి గుళ్ళోకి వెళ్ళింది.' అంది నిర్మల నవ్వుతూ.

శ్రీరామ్మూర్తికి చాలా సంతోషం కలిగింది.

'మాట్లాడకుండా కూర్చుండిపోయారేం ఉండండి టిఫిన్ పట్టుకొస్తాను' గబగబా లోపలికి వెళ్ళింది నిర్మల.

శ్రీరామ్మూర్తి తేరుకున్నాడు. అన్నట్లు తాను ప్రెజెంటేమీ తీసుకురాలేదు నిర్మలకేం ఇవ్వాలి? నేనే నీప్రెజెంటును నిర్మలా అనాలి అనుకున్నాడు సర్దుకుని కూర్చుంటూ.

ఒక ప్లేటులో ఏపిల్‌ముక్కలూ మరో ప్లేటులో స్వీట్, హాటూ పట్టుకొచ్చింది నిర్మల.

శ్రీరామ్మూర్తి ముందున్న బల్లమీద పెడుతూ 'తీసుకోండి మంచినీళ్ళు పట్టుకొస్తాను' అంటూ లోపలకు వెళ్ళింది.

శ్రీరామ్మూర్తి నవ్వుకున్నాడు. ఎంత తెలివైంది! అసలు తనే తెలివితక్కువవాడు. ఇన్నాళ్ళూ ఆమె అంతర్యం కనిపెట్టలేక పోయాడు.

నిర్మల మంచినీళ్ళు తీసుకు వచ్చి పెడుతూ 'అరే! అలాగే కూర్చుండి పోయారేం! తీసుకోండి' అంది ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ.

శ్రీరామ్మూర్తికి ఏం మాట్లాడాలో తెలియలేదు. 'మరి మీకో' అన్నాడెలాగో. 'నేనూ తెచ్చుకుంటా ముందు మీరు ప్రారంభించండి' ప్లేట్లు ముందుకు జరిపింది.

శ్రీరామ్మూర్తికి వళ్ళు తెలియలేదు.

వెనక్కి తీసుకుంటున్న నిర్మల చెయ్యి చటుక్కున పట్టుకున్నాడు.

'నువ్వు చాలా అందంగా ఉన్నావు నిర్మలా' అతని కంఠం వణుకుతోంది.

బిత్తరపోయింది నిర్మల. 'ఏమిటండీ ఇది' చెయ్యి విడిపించుకోబోయింది.

పట్టుకున్న చెయ్యి విడవకుండా లేచి నిల్చుని 'నిన్ను నేను ప్రేమిస్తున్నాను నిర్మలా' అన్నాడు ఆమెను దగ్గరకు లాక్కుంటూ.

ఒక్క ఉదుటున చెయ్యి విడిపించుకుంది నిర్మల. మరుక్షణంలో శ్రీరామ్మూర్తి ఎడమచెంప చురుక్కుమంది.

శ్రీరామ్మూర్తి కళ్ళు పూర్తిగా తెరుచుకున్నాయి.

నిర్మల కోపంతో వూగిపోతోంది. ఆమె కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి.

'సిగ్గులేదూ ఆమాటలనడానికి? మీకే

బుద్ధేలా పుట్టిందీ? పెద్దవాయనని నన్ను పెందు కింతవని పేస్తారా?'

నిరుత్తరు డయ్యాడు శ్రీరామ్మూర్తి.

'ఆఫీసులో ఉన్నవాళ్ళందరిలోకీ మంచి వారనుకున్నాను. ఒంటరిగా ఉన్న ఆడదంటే వినాకంత చులకనా? ఎప్పటికప్పుడు వెకిలి చేష్టలతో అవమానపరుస్తున్న వాళ్ళందరికీ వినాదేం తీసిపోయారు? నా నమ్మకాన్ని వెర్రిదిదపాలుచేసి నా జీవితం నాశనం చెయ్యా చూశారు. ఇది వింటే శ్యామల ఎంత బాధపడుతుందో ఆలోచించారా?'

శ్రీరామ్మూర్తి మైకం వదిలిపోయింది. ఎంతసని చేశాడు. ఎవరో వెధవలన్న మాట లతో మతిచలించిన వాడిలా ప్రవర్తించాడు.

'నన్ను క్షమించు నిర్మలా!' ఒక్క ఉదుటున ముందుకు వెళ్ళి ఆమె రెండు చేతులలా పట్టుకున్నాడు.

'నన్ను క్షమించు! ఈ క్షణం నుంచి నువ్వు నా చెల్లెలివి. నమ్ము నిర్మలా' దుఃఖ పూరిన కంఠంతో అన్నాడు.

నిర్మల చేతులు విడిపించుకుంది.

'నాకు బుద్ధి చెప్పావు నిర్మలా! నా కళ్ళను కప్పిన తెర తొలగిపోయింది. వెళ్ళొస్తాను' అంటూ ముందుకు నడిచాడు.

'ఆగండి నన్ను నిజంగా సోదరిగా ఎంచే మాటైతే ఫలహారం తిని నన్ను ఆశీర్వదించండి' కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ అంది నిర్మల.

శ్రీరామ్మూర్తి వెనక్కి వచ్చాడు నిర్మల తల మీద చెయ్యివేసి 'సౌభాగ్యవతిగా వర్ధిల్లు చెల్లీ! అన్నాడు ఆప్యాయతగా.

నిర్మల పెదవులమీద మందహాసం చిందులాడింది.

'రా అన్నయ్యా!' అంటూ శ్రీరామ్మూర్తి చెయ్యిపట్టుకుని కుర్చీలో కూర్చోబెట్టింది.

చటుక్కున మెలకువ వచ్చింది శ్రీరామ్మూర్తికి. గదిలో బెడ్‌లైట్ డిమ్‌గా వెలుగుతుంది. లేచి కూర్చున్నాడు.

'అమ్మయ్య! అంతా కలేకదా!'

దుప్పటి తీసి కప్పుకుంటూ 'వెధవ! నిద్రంతా పాడుచేశాడు' అని తిట్టుకున్నాడు ప్రకాశాన్ని.



నిజం

అడవి శివసుబ్రహ్మణ్యం

అప్పుడే చూచివచ్చిన హిందీ సినిమాలో పాట ఒకటి పాడుకుంటూ, ఇంటితాళం తెరుస్తున్న రఘునాథ్‌కి, ఇంటి వారబ్బాయి మురళి వచ్చి, ఒక టెలిగ్రాం కవరును అందించి, "ఇది మీకు-సాయంకాలం, ఆరు గంటలకు వచ్చిందండీ—ఇప్పటిదాకా మీకోసమే చూస్తున్నాం" అని చెప్పి వెళ్ళిపోయాడు.

"మై గుడ్నెస్!" అంటూ కవరునందుకొని, తలుపుతెరచి, తాళం జేబులోనే పెట్టి, కుర్చీలో కూలబడ్డాడు రఘు కవరు ఒకసారి పరిశీలనగా చూశాడు. దానిపైన తన చిరునామావుంది, ఎక్కడనుంచి వచ్చివుంటుంది? మనసులోని ఆతృతను అణచిపెట్టుకోలేక పోతున్నాడు.

ఆ రోజు సాయంకాలమే, రఘుకు అతడి మామ భానుమూర్తిగారి దగ్గరనుంచి ఒక ఉత్తరం వచ్చింది. "చి. సౌ ఉమ, నిన్న రాత్రి 11—30 గంటలకు మగబిడ్డను ప్రసవించింది. తల్లీ శిశువులు క్షేమం. వీలు చూసుకొని రావలెను" అని మరి ఈ టెలిగ్రాం మాట ఏమిటి? తన మామగారి దగ్గరనుంచి కాదుగదా, కొంపతీసి!...తనకు టెలిగ్రాం ఇచ్చేవారెవరున్నారు? ఊహూఁ.... తన కెవ్వరూ టెలిగ్రాం ఇవ్వరు. అయినా ఏమో - ఎవరు చెప్పగలరు? కాని. సాయంకాలం వచ్చిన కార్డు మాటేమిటి 'తల్లీ శిశువులు క్షేమం' అని? ఆ ఉత్తరం చూచుకుని, తను, రేపు శనివారం కాలేజికి వెళ్ళి సోమవారంనుంచి శెలవు పెట్టి మామ గారింటికి వెళ్ళవచ్చు ననుకొన్నాడు. ఆ ఉత్తరం చూచుకొనే, సాయంకాలం, తనకు ప్రథమంగా పుత్రుడు కలిగిన ఆనందంలో, మిత్రులందరకూ పార్టీకూడా చేశాడు. ఇంతలో ఈ టెలిగ్రాం..."ఊహూ...ఈ టెలిగ్రాం చదువకూడదు" అనుకొని, ఆకవరు చింపకుండానే జేబులో వేసుకొన్నాడు.

ఒక తెల్లకాగితం తీసుకుని, లీవులెటరు వ్రాసి, ఇంటివారబ్బాయి మురళికి ఇచ్చాడు, మరునాడు కాలేజీలో ఇవ్వమని. సూట్ కేసులో రెండుపాంటులు, రెండు షర్టులు, ఇంకా అత్యవసరమైన వస్తువులు కొన్ని వేసుకొన్నాడు. టైము పదకొండు గంటలైంది. మరొక అరగంటలో ఎక్స్‌ప్రెస్ వుంది. త్వరగా స్టేషనుకువెళ్ళి, అది ఎక్కినట్లైతే, ఉదయానికి బెజవాడ చేరుకో వచ్చును.

స్టేషను అట్టే దూరం లేదు. మళ్ళీ ఏ టాక్సీకోసమో ఎదురుచూస్తూ వుంటే, రైలు అందకపోవచ్చును. కాలినడకను వెళ్ళినా, అరగంటలోగా స్టేషను చేరుకో వచ్చును. సూట్ కేసు తీసుకుని, కాలినడకను బయలుదేరాడు, రఘునాథ్.

బయట చీకటి!

మనసులో ఆరాటం!

అర్ధరాత్రి అంధకారం నృత్యం చేస్తోంది. అక్కడక్కడ రోడ్డుప్రక్క నిలచివున్న దీపపు స్తంభాలు, చీకటితో పోటీపడి, గెలవాలని ప్రయత్నిస్తున్నాయి. ఎక్కడో అరుస్తున్న కుక్కల అరుపులు--ఉండి ఉండి ప్రక్కనుంచి దగాసుకుపోతున్న నిండు లారీలు-- అవేమీ పట్టకుండా, అప్పుడప్పుడు ఒక చేతిలోని సూట్ కేసును మరొక చేతిలోకి మార్చుకుంటూ, ముందుకు సాగిపోతున్నాడు, రఘునాథ్. బూటు కాలికి రాయి తగిలి, బోర్లా పడబోయి, నిలద్రొక్కుకున్నాడు ఒకసారి.

రఘునాథ్ స్టేషనుకు చేరుకొనేసరికి

కోలాహలంగా వుంది. మరొక అయిదు నిముషాలలో రైలు రాబోతోందని తెలిసింది. టిక్కెట్టు కొన్నాడు. రాత్రి అంతా రైల్లో గడపాలి. ఇంక నిద్ర పట్టదు. దగ్గర సిగరెట్లు అయిపోయాయి. 'పాన్—బీడా. అని అరుచుకొంటూ పోతున్న కుర్రవాడ్ని పిలిచి, 'బర్కిలీ పాకెట్ ఒకటియ్యి' అని తీసుకొన్నాడు. డబ్బులకోసం జేబులో చెయ్యి పెడితే—కవరు చేతికి తగిలింది. మళ్ళీ—అదే కవరు—అతడికి డబ్బులిచ్చి పంపేశాడు. ఆ కవరు—ఆ కవరు తన దగ్గర వుండి, మనశ్శాంతిని మాయం చేస్తోంది. ఏం చెయ్యాలి—ఏం చెయ్యాలి? స్టేషను దగ్గరలో మలుపు తిరిగిన పట్టాల మీదనుంచి, రైలుబండి లైటు కాంతి ఒక్కసారిగా వెలిగింది.

జనం అందరితోపాటుగా, తనూ రైలులో ఎక్కాడు. అయిదు నిముషాలే ఆగింది రైలు. గంట మ్రోగింది. కూత కూసి రైలు బయలుదేరింది. రైలులో జనం అంతగా లేరు

చేతిలో కవరు అలాగే వుంది...ఇది తన దగ్గర వుండకూడదు... ఏం చెయ్యాలి... వెంటనే ఒక నిర్ణయానికి వచ్చాడు. గోదావరి వరద పరవళ్ళలా, ఆలోచనల తరంగాలు అతడి మెదడులో కలవరాన్ని రేపుతున్నాయి. ఆ కవరును పర్రు మని చించాడు. మరొకసారి చించాడు. అలా చిన్న చిన్న ముక్కలుగా చేసి, కిటికీగుండా గాలిలోకి విసిరివేశాడు.

హమ్మయ్య! ఇప్పుడు మనస్సుకు శాంతిగా వుంది. జేబులోని ఉత్తరం మరొకసారి తీసి చదువుకున్నాడు. 'చి.సౌ. ఉమ, నిన్న రాత్రి 11—30 గంటలుకు మగబిడ్డను ప్రసవించింది. తల్లీశిశువులు క్షేమం. వీలు చూసుకొని, బయలుదేరిరావలెను.'' సంతృప్తిగా ఒకసారి ఊపిరి పీల్చుకొన్నాడు. సిగరెట్టు ఒకటితీసి, వెలిగించాడు. గట్టిగా రెండుదమ్ములు లాగినతర్వాత, మనస్సులో కొత్తగా ఉత్సాహం వెల్లివిరిసింది. దట్టమైన సిగరెట్టు పొగలో, ఉమరూపం, కన్నులముందు నిలిచింది.

* * *

ఎండలో ఆరబెట్టిన ఒడియాలు, కాకులు తినిపోకుండా, కాపలాకాస్తున్న పదేళ్ళ సుబ్బులు, చేతిలో సూట్‌కేసుతో రిక్షాదిగి, లోపలికి వస్తున్న రఘును చూసి, ''అమ్మా— అబ్బ మామయ్యొచ్చాడేవ్!'' అంటూ, ఇంట్లోకి పరుగెత్తింది. ఆమాట విని, లోపలనుంచి బయటకువచ్చిన జానకి, తమ్ముడ్నిచూసి, 'సుబ్బులూ—చెంబూనీళ్ళు పట్రామ్మా— మామయ్య కాళ్ళు కడుక్కుంటాడు'' అంది.

కాళ్ళు కడుక్కొని లోపలికి వస్తున్న రఘునాథ్‌కు కుర్చీవేసి, ''మంచినీళ్ళు కావాలా?'' అని అడిగింది.

'ఊః!' అన్నాడు రఘు, ఎండవేడికి కాస్త ఒగరుస్తూ.

జానకి కూజాలోని మంచి నీళ్ళుతెచ్చి, తమ్ముడకిచ్చి, ''ఏరా —ఉత్తరం ముక్కయినా రాయకుండా, ఉన్నట్టుండి ఊడిపడ్డావేమిటి?'' అంది.

'ఏమీలేదు. ఓనెల్లాళ్ళు శెలవుపెట్టి అందర్నీ చూచి పోదామని బయలుదేరాను' అన్నాడు.

జానకి లేచి, కాఫీపెట్టటానికి నిప్పు రాజేసింది. రఘుకూడావచ్చి, వంటింటి గడప దగ్గర పీటవేసుకొని కూర్చున్నాడు.

'కొంచెం అన్నంవుంది. తింటావా?' అని అడిగింది, జానకి.

'ఉహూఁ...తినేవచ్చాను. అది సరేకాని నీ ఆరోగ్యం ఎలావుంటోందక్కయ్యా ఈ మధ్య?' అన్నాడు.

జానకి కుంపటి విసరుతోంది. 'నా ఆరోగ్యం బాగానేవుంది. ఆసీనుగాడికి మొన్నటిదాకా కురుపులు, జ్వరం—మట్టిలో ఆడకురా అంటే వినడుకద—వెధవ—ఈ పిల్లలతో చెడ్డగొడవగావుంది. ఈ గొడవెప్పుడూ వుండేదేకాని, పూనాలో ఎలా వుంటున్నావు ఏమిటి—చెప్పు?' అంది.

'పూనాకేం—బ్రహ్మాండంగా వుంది. ఇక్కడలా, మనుషులను పెనం మీద వేయించినట్టుగా, ఎండలుండవు' అన్నాడు రఘు.

'ఎండలు సరే—అక్కడ తిండి—అది—ఎలా వుంటూంది—ఆమధ్య కొన్నాళ్ళు, వుండలేక పోతున్నానని ఉత్తరాలు రాసే వాడివికదూ!' అంది.

'ఇప్పుడా బెంగేంలేదు—అన్నం లేకపోయినా, పూర్తిగా చపాతీలతోనే కడుపు నింపుకోవటానికి అలవాటు పడ్డాను. అయినా, ఇంకెంతకాలం అక్కయ్యా—మహా అయితే, మరోసంవత్సరం—అంతేగా ఎం. కాం. కాస్త పూర్తి అవుతుంది అప్పటికి' అని చెప్పాడు రఘు.

''నువ్వు కాలేజికి ఎప్పుడు వెడతావు—ఆఫీసుకు ఎప్పుడు వెడతావు?—టయిము సరిపోతుందా?' అని ప్రశ్నవేసింది జానకి.

'ఉదయం ఏడుగంటలనుంచీ తొమ్మిది గంటలవరకూ కాలేజిలో వుంటాను. పది గంటలకు ఆఫీసుకు వెడతాను.'

ఇంతలో 'అబ్బ మామయ్యా— నాకేం తెచ్చావు, పూనానుంచి?' అంటూ, సుబ్బులు వచ్చి, కూర్చున్నరఘుభుజానికి జారబడింది.

రఘు లేచి, సూట్‌కేసు తెరచి, స్వీట్సు పాకెట్లు రెండుతీసి. 'నీకొకటి, సీనుగాడికొకటీ' అని చెప్పి, సుబ్బులుకు అందించాడు. తర్వాత, మరొక పాకెట్‌లో వున్న చీరతీసి, 'అక్కయ్యా—ఇది అవురంగాబాదు సిల్కుచీర —నీకోసం ప్రత్యేకంగా తెచ్చాను' అనిచెప్పి, జానకి కిచ్చాడు.

జానకి చేతులు కడుక్కునివచ్చి, ఆ చీరను విప్పిచూచి, 'బాగుందిరా తమ్ముడూ!' అంది సంతోషపడి.

సాయంకాలం బాంకునుంచి నారాయణ వచ్చాడు. వరండాలో కుర్చీలో కూర్చుని, పేపరు చదువుతున్న రఘునిచూచి, 'ఏరా బావా—ఎప్పుడు రావటం?' అని అడిగాడు.

'మధ్యాహ్నం వచ్చాను. బ్యాంకుకు వద్దామనుకున్నాను. ఎండగా వుందని రాలేదు' అన్నాడు రఘు.

ఫ్లాస్కులోని కాఫీగ్లాసులో పోసి ఇచ్చింది జానకి. కాఫీ చప్పరిస్తూ, రఘుపక్కన తనూ ఓకుర్చీ వేసుకొని కూర్చున్నాడు నారాయణ. 'ఏంబావా ఏమిటి—పూనాలో ఒంటరిగానే వుంటున్నావా?' అన్నాడు, శ్లేష ధ్వనించేలాగ.

'ఊహూఁ....'తల ఆడించాడు రఘు.

'మరి—?' నారాయణ ఆశ్చర్యపోయాడు.

'నేనూ—నా అప్పులూ!'

'హరి నీ—భలేవాడివే! నే నింకా ఏదో అనుకున్నాను' అని, జానకి వంక ఓరగా చూశాడు, నారాయణ.

'మా తమ్ముడేమీ, మీరనుకొనే లాంటి వాడు కాదులెండి' అంటూ, తమ్ముడ్ని వెనకేసుకొచ్చింది జానకి.

ఆ రోజు ఆదివారం.

నిజం

సాయంకాలం, నారాయణ, ఏవో సామా
నులు తేవాలని, బజారుకు బయలుదేరాడు.
తనూ వస్తానని గొడవచేసి, సుబ్బులు
అతన్ని అనుసరించింది.

'నువ్వూ వస్తావేమిట్రా బాబా?' అని అడిగాడు నారాయణ, ఏదో నవల చదువుతుంటున్న రఘుని.

'నువ్వు వెళ్ళొచ్చెయ్ బాబా—నవల మంచి పట్టుగా వుంది' అన్నాడు రఘు, దృష్టిని, చదువుతున్న పుస్తకంమీదనే నిలిపి.

వంటింట్లో అల్లరి చేస్తున్న సీనుని. జానకి కేకలు వేసింది. 'వెధవ అల్లరీ నువ్వూనూ—మామయ్య దగ్గరకు పోయి కూర్చో—వెళ్ళు' అని.

సీను, తన రెండవ తరగతి తెలుగు వాచకం, పెన్సిలు, తెల్లకాగితం తీసుకొని, రఘు దగ్గర కొచ్చి 'మామయ్యా! ఈ బొమ్మ గీసిపెట్టు' అంటూ, పుస్తకంలోని ఏనుగు బొమ్మను చూపించాడు.

కథ మంచి పట్టులో వుందేమో 'ఇప్పుడు కాదు—తర్వాత' అని చెప్పి, మళ్ళీ పుస్తకంలో లీనమైనాడు రఘు.

'ఊఁ! ఇప్పుడే కావాలి' అంటూ, రఘు భుజం పట్టుకొని వూపటం ప్రారంభించాడు సీను. రఘుకు కోపం వచ్చి! వాడి చేతిలోని పెన్సిలు లాక్కుని, దూరంగా విసిరేడు. దానితో, వాడికి కోపం వచ్చి, గది మూల వున్న రఘు చెప్పుల జతలో ఒకటి తీసి, వీధిలోకి విసిరేశాడు. వాడి మొండితనానికి కోపం వచ్చిన రఘు, సీను బుగ్గమీద గిల్లేడు.

నిజంగా సీనుకు నెప్పి కలిగినా, పైకి నవ్వుతూ 'నాకేం నెప్పెక్కలేదు లేవోయ్' అన్నాడు ధైర్యంగా.

'ఇప్పుడు?' కొంచెం గట్టిగా గిల్లి అడిగాడు రఘు.

'ఉహూఁ—'

ఈసారి మరికొంచెం గట్టిగా గిల్లేడు. ఆదెబ్బతో సీను, ఆరున్నొక్క రాగం ప్రారంభించాడు. వంటింట్లోనుంచి జానకి 'ఏమిటిరా అబ్బీ—నువ్వుకూడా కుర్ర వెధవతో సమానంగానూ' అంది, వాడి ఏడుపు విని.

'నేనేం చెయ్యలేదక్కయ్యా ఊరికే ఏడుస్తున్నాడు. సీనుగాడు' అని జానకితో చెప్పి, 'సీనూ నువ్వు ఇంకా ఏడుస్తే, నిన్ను బూచాడికి ఇచ్చేస్తాను. ఇంతలో

అక్కమ్మవచ్చి నిన్నే తంతుంది నాకేం!' అన్నాడు రఘు.

అదివిని, సీను, రాగాన్నింకాస్త పెంచాడు.

'సీనూ — నీకు బిళ్ళకొని పెడతాగాని, ఏడవకురాబాబూ!' అని బ్రతిమాలేడు, తన బెదిరింపు ఏమీ పనిచెయ్యకపోయేసరికి.

సీను ఒక్కసారిగా ఏడ్పు మానేసి, 'రా—కొనిపెట్టు' అన్నాడు.

'మరి, నువ్వు విసిరేసిన చెప్పు తీసుకురా.'

సీను బుద్ధిమంతుడిలా, చెప్పు తీసుకొచ్చి లోపలపెట్టాడు.

'బిళ్ళ రేపు కొనుక్కొందాంలే నువ్వు ఎంతో మంచివాడివి సీనూ'' అని బుజ్జగించాడు.

సీను మళ్ళీ ఏడుపు మొదలుపెట్టేసరికి తప్పదురా బాబూ అనుకొని, చదువుతున్న పుస్తకాన్ని మూసి, 'నీ అమ్మతో చెప్పిరా' అన్నాడు.

'నువ్వే చెప్పు' అన్నాడు సీను, బుంగ మూతిపెట్టి.

'అక్కయ్యా—నేనూ సీనూ అలా వీధిలోకి వెడుతున్నాం' అని, వంటింట్లో వున్న జానకిని ఉద్దేశించి చెప్పాడు రఘు.

'ఎందుకు?' వంటింట్లోనుంచే అడిగింది జానకి, మామిడికాయలను నీళ్ళల్లో కడుగుతూ.

సీను చెప్పవద్దని సైగచేస్తున్నా, 'సీనుకి బిళ్ళకొనటానికి' అని చెప్పేశాడు రఘు.

'వెధవకి—అస్తమానం బిళ్ళలేనా?—నేను పెడతానుగాని, నువ్విల్లారా' అని పిలిచింది జానకి.

రఘు వంటింట్లోకి వెళ్ళేడు. 'సుబ్బు, వాళ్ళనాన్నతో వెళ్ళింది, బజారుకు నువ్వు కొంచెం పక్కవాళ్ళింటికెళ్ళి ఆవకాయ కత్తిపీట ఒకసారి అడిగి పట్రా బాబూ!' అంది.

నాకు వాళ్ళెవరూ తెలియదు' అని సాకు చెప్పి, తప్పించుకోవాలని చూశాడు రఘు.

'తెలిసేదేముందిరా, నేనిమ్మన్నాననిచెప్పు, ఇస్తారు' అని చెప్పింది జానకి.

'సరే!' అని, రఘు, సీనును వెంటపెట్టుకొని, దగ్గరగావేసివున్న ప్రహరీగోడ తలుపు తెరచుకొని, పక్కయింటి కాంపౌండులోకి

అడుగుపెట్టాడు రఘు. అక్కడ నలుగురమ్మాయిలు ఆడుకుంటున్నారు. ఒకమ్మాయికి కళ్ళకు గంతలు కట్టేరు. మిగతా ముగ్గురూ ఆమెను తప్పించుకొని, పరుగెడుతున్నారు. ఆ ఆటనుచూస్తూ, గేటు దగ్గరనే బొమ్మలా నిలుచుండిపోయాడు రఘు.

కళ్ళగంతలున్న అమ్మాయి రఘును పట్టుకొని, 'అవును' అని అరచి, 'అమ్మదొంగా — ఎక్కడికి పారిపోతావు' అంది, ఒకచేత్తో కళ్ళకు కట్టివున్న గుడ్డను విప్పుకుంటూ. రఘుకు నోటమాట రాలేదు. అంతలో ఒక అమ్మాయి 'ఉమా!' అని గట్టిగా పిలిచింది.

ఉమ, కళ్ళు తెరచిచూచి, భయంగా ఇంట్లోకి పారిపోయింది. ఆ వెనుకే మిగతా ముగ్గురూ లోపలికి పరుగెత్తారు.

'రా మామయ్యా— లోపలికి వెడదాం' అంటున్నాడు సీను.

'మళ్ళీ వద్దాంలే!' అని చెప్పి, సీను చెయ్యిపట్టుకొని, వెనుకకు దారితీశాడు రఘు.

ఉట్టి చేతులతోవచ్చిన రఘునుచూసి, 'ఏరా ఇవ్వలేదావాళ్ళు?' అని అడిగింది జానకి.

'మామయ్య అసలు అడగనేలేదమ్మా!' అన్నాడు సీను.

'అదేమిట్రా!' ఆశ్చర్యపోయింది జానకి.

'పక్క ఇంటాయన పేరేమిటి?' అని అడిగాడు రఘు.

'భానుమూర్తిగారు—ఏం?'

'ఆయనకు ఆడపిల్లలున్నారా?'

'ఆగొడవంతా నీ కెందుకురా'

'ముందుచెప్పు'

'ఒక అమ్మాయివుంది.'

'ఆ అమ్మాయి పేరు?'

'ఉమ — ఇంతకీ సంగతేమిటి?' ఈ ప్రశ్నలన్నీ ఎందుకు అడుగుతున్నాడో అర్థం కాలేదు జానకికి.

'చచ్చాంపో ! ఆ ఉమ అన్న అమ్మాయివచ్చి, నా చేతిని గట్టిగా, ఉడుంలా పట్టుకొని, 'అమ్మ దొంగా —ఎక్కడికి పారిపోతావు?' అంది. అంతే – భయం వేసి, పారిపోయి వచ్చేశాను' అన్నాడు రఘు.

వస్తున్న నవ్వును ఆపుకోలేక, 'అదే

మి(ట్రా అంది జానకి.

'అది అంతే!' అని వూరుకున్నాడు, రఘు.

పీను అందుకొని, 'అమ్మా! మరేమోవే వాళ్లి ఉమేమో, కళ్లకు గుడ్డలు చుట్టుకొని, దాగుడుమూతాలాట ఆడుతోందే' అని చెప్పాడు తల్లికి.

పంగతి పూర్తిగా అర్థం చేసుకొన్న జానకి 'బాగానే వుంది. నేను వెళ్ళి తెస్తాను గాని, నువ్వు ఇక్కడే వుండి, కాస్త పొయ్యి విసురు' అని చెప్పి, భానుమూర్తిగారింటి కెళ్ళింది.

నిజం

భానుమూర్తిగారి భార్య ఆదిలక్ష్మమ్మ పచ్చడి రుబ్బుకుంటూ, జానకిని చూసి, 'రావమ్మా! అలా కూర్చో, పీట వాల్చుకొని' అంది.

'పొయ్యి మీద బియ్యం వదేసి ఇలా వచ్చాను అక్కయ్యగారూ! మీ ఆవకాయ కత్తిపీట ఒకసారి కావాలండీ' అంది.

'ఆ భాగ్యానికి నువ్వు రావాలటమ్మా, పిల్లను పంపితే ఇవ్వనూ, అమ్మలూ—పిన్నిగారికి ఆవకాయ కత్తిపీట తెచ్చి ఇయ్యమ్మా' అంది ఆదిలక్ష్మమ్మ.

ఉమ తీసుకువచ్చి ఇచ్చింది.

'మా సుబ్బు, వాళ్ళ నాన్నగారితో బజారుకు వెళ్ళింది. ఇందాకా మా తమ్ముణ్ణి పంపించాను మీ ఇంటికి, దీనికోసం. వాడికి ఆడపిల్లలంటే, తగని సిగ్గు. మీ పిల్లలు ఇక్కడ ఆడుకుంటున్నారట. అది చూసి, వెనక్కి వచ్చేశాడు. వస్తానండి' అంటూ, కత్తిపీట తీసుకుని, లేచింది జానకి.

జానకి చెప్పినదంతా విన్న ఉమ బుగ్గలు ఎరుపెక్కాయి సిగ్గుతో, తను చేసిన పనికి! గదిలోనుంచి, ఆమె తోటి స్నేహితురాళ్ళు కిల కిలా నవ్వటం జానకికి కూడా వినిపించింది.

'మీ తమ్ముడెవరమ్మా?' ఆదిలక్ష్మమ్మ అడిగింది.

'పూనాలో ఎం. కాం. చదువుకుంటూ, ఉద్యోగం చేస్తున్నాడండి. మొన్న మధ్యాహ్నమే వచ్చాడు' అని చెప్పి జానకి వచ్చేసింది.

రాత్రి భోజనాలదగ్గర, నారాయణతో, జరిగిన విషయం అంతా చెప్పింది జానకి. అదివిని, నారాయణ. నవ్వుతూ 'ఏమోయ్ బావ—ఫ్రెండ్! ఆ అమ్మాయి ఎన్నాళ్ళనుంచి ఎదురు చూస్తూందో నీకోసం—ఇవాళ్టికి దొరికావ్ పెళ్ళాడే సెయ్య కూడదూ!' అన్నాడు పరిహాసంగా.

* * *

లేబులువిరాదవున్న అద్దంలో, పిచిక, తన శత్రువును హతమార్చాలని శతవిధాల ప్రయత్నిస్తుంటే, వింతగా చూస్తున్నాడు రఘు. అక్కడనుంచే, తెరచివున్న పక్క ఇంటి కిటికీ, కిటికీగుండా జడ అల్లుకుంటున్న ఉమ—కనుపిస్తే, అటువైపుగా చూస్తూ కూర్చున్నాడు. అప్పుడే అక్కడకు నారాయణ రావటం, పిచిక ఎగిరిపోవటం—జరిగింది. బహుశః, అది గమనించిగావును, ఉమ, కిటికీదగ్గరనుంచి పక్కకు తప్పుకొంది. ఇంకా అటువైపుగా చూస్తూ కూర్చున్న రఘును, 'ఏం బావా—పిట్టని చూస్తున్నావేమిటి?' అని పలకరించాడు నారాయణ.

'ఆఁ.. ఏమిటి?' రఘు తడబడ్డాడు.

'అదే ... అదే .. పిచిక ఎగిరిపోయింది గదూ!.'

'అవును—'' చిరునవ్వు తెచ్చుకుంటూ అన్నాడు రఘు.

''పక్కవాళ్ళమ్మాయి మొన్ననే సెవెన్త్ ఫారం పరీక్షలు వ్రాసింది. ఖాళీగావుంది. చాలా బుద్ధిమంతురాలు పాపం! ఏం తోచటంలేదట. పెళ్ళిచేసుకుంటే ఏమన్నా తోస్తుందేమో నువ్వు కాస్త నడుంకట్టకూడదూ!' రఘు అవస్థచూసి, ఉచితంగా ఓ సలహా ఇచ్చాడు నారాయణ.

'నడుం ఎందుకులే బావా తాళే కడ్తాను' పరిహాసంగా అన్నాడు రఘు.

శలవు పూర్తికాగానే రఘు మళ్ళీ పూనా వచ్చి ఉద్యోగంలో చేరటం—యమ్. కామ్. పరీక్ష క్లాసులో పూర్తిచేయటం పూనాలో ఉద్యోగానికి రాజీనామానిచ్చి. ఆంధ్రదేశంలోనే, కాలేజి లెక్చరరుగా ఉద్యోగం సంపాదించటం, తొమ్మిదినెలలు గడచిపోవటం జరిగింది.

ఆతరువాత, ఒక శుభముహూర్తాన, జానకిని చేయూతగా తీసుకొని, తల్లిదండ్రుల సంపూర్ణ అంగీకారంతో ఉమకు నిజంగానే తాళికట్టి, తన అర్ధాంగిగా చేసుకొన్నాడు రఘు. సంవత్సరం తిరిగేసరికి, జంటగా ఒకపాపను కూడా తీసుకు రమ్మని, ఉమను ఒంటరిగా పుట్టింటికి పంపాడు.

ఈ సందర్భంలోనే, ఉమకు మగపిల్లవాడు కలిగాడని, భానుమూర్తిగారు వ్రాసిన ఉత్తరం అందుకున్నాడు రఘు.

* * *

సిగరెట్టుపొగలో, ఎదురుకుండా కన్నుల ముందు నిలచినది, ఉమ రూపం. అది చూస్తూ వుండిపోయాడు రఘు, కొన్ని కన్నీటిబొట్లు, చేతివేళ్ళకి సిగరెట్టు వేడితగిలి చురుక్కుమంది: సిగరెట్టు కిటికీలోనుంచి బయటకు విసిరేశాడు. కన్నులు బరువుగా, మత్తుగా వున్నాయి. చేతిమున్న వాచీ చూశాడు. రెండున్నరైంది.

రఘు, సూట్‌కేసు చేత్తో పట్టుకొని, రైలుదిగి, ప్లాటుఫారంమీద తనకోసం వెతుకుతున్న భానుమూర్తిగార్ని చూశాడు. ఆయనకళ్ళు ఎర్రగా వాచివున్నాయి.

'మావయ్యగారూ. ఉమ ఎల్లావుంది?' అని అడిగాడు నవ్వుతూ.

భానుమూర్తిగారు ఆశ్చర్యంగా ముఖం పెట్టి 'నేపంపిన టెలిగ్రాం అందలేదా నీకు?' అన్నారు.

'టెలిగ్రామా ?' తను చించిపారేసిన టెలిగ్రాం మళ్ళీ జ్ఞాపకం వచ్చింది రఘుకి.

'అవును...ఉమ, నిన్నమధ్యాహ్నం...' భానుమూర్తిగారి కంఠం రుద్ధమైంది. వాక్యం పూర్తి చెయ్యకుండానే భుజంమీది కండువాను, నోటిలో కుక్కుకున్నారు.

రఘు, తన చేతిలోని. సూటుకేసు క్రిందపెట్టి, భానుమూర్తిగారి చేతులు పట్టుకొని, 'నాకుతెలుసు మావయ్యగారూ...'అన్నాడు, దుఃఖాన్ని ఆపుకుంటూ.

'సార్—పక్కకు తప్పుకోండి—మిమ్మల్నే. అంటున్నాడు; ట్రాలీమీద సామాను తెస్తున్న పోర్టరు. రఘు ఉలిక్కిపడి, వెనుదిరిగి, చూశాడు. సామానుతో నిండివున్న ట్రాలీ మీద కొస్తోంది.

* * *

రఘు ఉలిక్కిపడి లేచాడు. తనను ఎవరో తట్టి లేపుతున్నారు. కళ్ళుతెరచి చూశాడు. ఎవరో ముసలాయన !—'బాబూ—ఏవూరు వెళ్ళాలి?' అని అడుగుతున్నాడు.

పీడకల — పీడుకల — అనుకొన్నాడు రఘు.

'ఏవూరు వెళ్ళాలిబాబూ?' మళ్ళీ అడిగాడు ముసలాయన.

ఏదో స్టేషనులో రైలు ఆగివుంది.

'విజయవాడ వెళ్ళాలి.'

'ఏలూరు వచ్చింది. మీరు నిద్రపోతున్నారు. ఇక్కడ దిగుతారేమోనని లేపాను' అంటూ, ఆ ముసలాయన రైలు దిగి వెళ్ళి

పోయాడో!

తన సూటుకేసు వైపు చూసుకున్నాడు రఘు. భద్రంగానే వుంది. కిటికీగుండా బయటకు చూశాడు. కొంచెం కొంచెంగా అంధకారం తొలగిపోయి, వెలుగు రేఖలు కనుపిస్తున్నాయి. ఇంకా, బెజవాడ చేరాలంటే, ఒక గంటకూడా పట్టదు. అయినా, అదే తన మనస్సుకొక యుగంలా వుంది. ఎలా గడపటం? సిగరెట్టు తీసి ముట్టించాడు. మానవ జీవితంలా, సిగరెట్టు తరిగి పోతోంది. దాగిన నిజంలా, నిప్పుపైన కాడి గట్టింది. రఘు, సిగరెటును విదిలించాడు. నుసి రాలిపోయి, నిప్పు బయట పడింది.

విజయవాడ స్టేషనులో దిగాడు రఘు. తనకోసం ఎవరన్నా వచ్చారేమోనని చూశాడు. రిక్షా ఎక్కి, 'గవర్నరుపేట పోనియ్'అన్నాడు.

భానుమూర్తిగారు పేపరు చూస్తూ, కాఫీ చప్పరిస్తూ, రిక్షాలోంచి దిగిన రఘుని చూసి, పక్కగది వైపు తిరిగి, 'అమ్మలూ, రఘు వచ్చాడు' అన్నారు.

రఘు తిన్నగా ఆ గది దగ్గరకు వెళ్ళాడు.

'ఉమా! బాబూ, నువ్వూ కులాసానా?' అన్నాడు, ఆత్రతగా.

ఉమ బలహీనంగా మంచంపైన పడుకొని వుంది. రఘు ఆత్రతను చూసి, నవ్వింది, వెన్నెల కురిసినట్లుగా. 'ఇస్సో— ఇటు చూడకండి, బాబుకు శాంతి చెయ్యాలి. అంతవరకూ మీరు చూడకూడదు' అంది కొంటెగా ముక్కు మీద వేలేసుకొని, చిన్న పిల్లలకు, 'తప్పు' అని చెప్పే విధంగా.

రఘు కూడా నిండుగా, తృప్తిగా నవ్వేడు.

బారసాల అయ్యే వరకూ వరా నూముగా (?) రింట్లోనే వుండి, ఉమను, మరికొన్నాళ్ళ పుట్టింటిలోనే వుంచటానికి నిశ్చయించుకొని, తిరిగి ఉద్యోగంలో చేరటానికి బయలు దేరాడు రఘు.

రైలు దిగి, ఇంటికి వచ్చి, తాళం తెరచిన రఘుకు ఒక కవరు, ఒక కార్డు కనుపించాయి


ముందు కార్డు చదివాడు రఘు.

డియర్ రఘూ!

నాకు కలకత్తానుండి మద్రాసుకు ట్రాన్స్‌ఫరు అయింది. మా శ్రీమతి సోయాను వెరీసారీ— సమేతంగా బయలుదేరాను. ఆ రోజునే నీకు టెలిగ్రాం ఇచ్చాను, ఎక్స్‌ప్రెస్‌కు స్టేషనుకువచ్చి కలుసుకోమని. నువ్వు స్టేషనుకు రాలేదు. నాకు టైములేక, దిగలేక

నీ మిత్రుడు,
అంజనేయులు.

రఘు చేతిలో, కార్డుతోపాటుగావున్న కవరు తెరవటానికి కొన్నిక్షణాలు పట్టింది.



'ఆమ్రపాలి'లో సునీల్‌దత్, వైజయంతీమాల.

చిత్రసమీక్ష:

ఆమ్రపాలి

చలన చిత్రాలు వినోదాత్మకంగా వుండాలనే తలంపు మంచిదే. ఇది సాంఘికాలకు చాలావరకు వర్తిస్తుంది. కట్టుకథల్లాంటి జానపదాలకు మరింతగా సరిపోతుంది. కాని, ఆధారంగా కల చరిత్రను చలన చిత్రంగా నిర్మించ దలచుకున్నప్పుడు కథకు గాని, పాత్రలకుగాని, పరిస్థితుల ప్రభావానికి గాని, చరిత్ర చాటిన ఆదర్శాన్ని గాని, దృష్టిలో వుంచుకోనట్టయితే అది అపచారం అవుతుంది. ఒకే కోణం నుంచి కథకు రసపుష్టిని కలగజేద్దామనుకుంటే అది సరికాదు. చారిత్రక ఆధారాన్ని ఏమరిచి, వరసవారీ నిర్మాణాల పక్కీలో చరిత్రను మలచడం ఎంతవరకు సత్ఫలితమో 'ఆమ్రపాలి' చిత్రం చూసిన తర్వాత తెలుస్తుంది!

ఈ చిత్రంలో ఆమ్రపాలి కేవలం ఒక ప్రేమికురాలుగా కనిపిస్తుంది. ఆమె వ్యక్తిత్వంలో ఔన్నత్యం కోసం, శౌర్యం కోసం, ఎటువంటి శ్రమా కనిపించదు. అజాతశత్రు అజ్ఞాతవాసాన్ని ప్రాతిపదిక చేసుకున్న కథ ఉన్నత శక్తినిగాని దగ్గరకు చేరనివ్వలేదు.

చిత్రానికి వైజయంతీమాల ప్రాణం. ఆమె రూపలావణ్యం ఆమ్రపాలి పాత్రకు చక్కగా అమరింది. సునీల్‌దత్ అజాతశత్రుగా పాత్రోచితమైన నటన చేశారు. నటీనటులంతరూ తమతమ పాత్రల్ని పోషించడానికి కృషిచేశారు. ఇతర పాత్రల్లో ప్రేమ్‌నాథ్, బిపిన్‌గుప్త, జాగీర్దార్, కె. యన్. సింగ్, మాధవి, బేలాబోస్ మొదలైనవారు కనిపిస్తారు.

చిత్రంలో కాలమాన పరిస్థితుల సహజత్వం మనోజ్ఞంగా వుండడానికి 'ఈస్ట్‌మన్‌కలర్' దోహదం చేసింది! శంకర్‌జైకిషన్ సంగీతం మనోహరంగా వుంది. లేఖ్‌టాండన్ దర్శకత్వం నిర్వహించిన ఈ చిత్ర నిర్మాత యఫ్. సి. మెహ్రా. నటులు, సాంకేతిక నిపుణుల పరస్పర సహకారం వున్నా ఏదో అస్పష్టత అడుగడుగునా కనిపిస్తుంది! కాలక్షేపానికి చక్కని వినోదం! ఆమ్రపాలి! మద్రాసులోని వికంసీ 'బ్లూడయమండ్'లోను, 'అశోక్'లో ప్రదర్శిస్తున్నారు.

-సీతరాజు.

చిత్రలహరి

సురేష్ కంబైన్స్‌వారి సాంఘికానికి 'ఆవారం' కథానాయకి కళ్యాణి (కృష్ణకుమారి) యింటి సెట్టుపై నాలుగు రోజుల పాటు పని జరిగింది. ఈ సెట్లో యన్. టి. రామారావు, కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, నాగయ్య పాల్గొన్నారు. సలీం, అనార్కలి నృత్య నాటికను కూడా యిటీవల యీ చిత్రంలోకి పద్మనాభం గీతాంజలి మీద చిత్రీకరించారు. ఈ గీత



'సాక్షి'లో విజయనిర్మల

రచన దాశరథి, సంగీత రచన: ఘంటసాల, కెమెరా - పి. నాగేశ్వరరావు, దర్శకుడు: కె. యస్. ప్రకాశరావు, నిర్మాత డి. రామానాయుడు.

* * *

'పిపీంద కోపంవచ్చింది నాకు అలిగాను,' అన్నారు డైరెక్టర్ కృష్ణ, పక్కనే వున్న బేబీ పద్మిని (పప్పి)ని చూస్తూ. 'ఇప్పుడు కెమెరా హేండిల్ చేస్తే బాగుంటుంది' అన్నది పప్పి నవ్వుతూ, 'నాకేన్ మీద లైటింగూ, మేకప్పూ లేవుగా!'

అన్నాడు కృష్ణ బుంగమూతిపెట్టి, అందుకే మరి, బాగుంటుందన్నది. నేను రల్ ఎఫెక్ట్ 'అంటూ నవ్వింది' వచ్చి, 'నువ్వెందుకొచ్చావు యిక్కడికి!' అని అడిగాను. 'నేనిలా నవ్వుగా యిందులో! నేనెక్కడ అలుగుతానో అని, అడ్వాన్సుగా నామీద కోపగించేశారు డైరక్టర్‌గారు!'... విజయావర్న్ మూవీస్‌వారి 'ఉపాయంలో అపాయం' సెట్‌మీద యిలా 13 మధ్యాహ్నం రెండుగంటలవేళ షూటింగ్‌కి ఏర్పాట్లు చేస్తున్న సందర్భంలో జరుగుతున్న ముచ్చటయిది. ఇంతలో టక్‌వెలో మెళ్లో పెళ్లిదండ, నొసటన వెడల్పున



'వసంతసేన'లో అంజలీదేవి

పాడవున కుంకుమబొట్టుతో అక్కడికి వచ్చాడు, హీరో కృష్ణ. 'ఏమిటిసార్, మరీ అంతబొట్టు పెట్టుకుని వచ్చారు?' అడిగింది వచ్చి. 'ఇది కళ్యాణం బొట్టురా!' అన్నాడు కృష్ణ సమాధానంగా. 'ఎంత కళ్యాణం అయితే మాత్రం మరీ అంతేమిటి సార్!' అన్నది. 'అదికాదే గడుగ్గాయ్, పెళ్లిబొట్టు అలానే వుంటుంది' 'మరి, పెళ్లికూతురు కనిపించదేం?' మళ్లీ అడిగింది 'పెళ్లికూతురు ఉండదు. అసలు ఏం జరుగుతుందంటే — నేను ఒకమ్మాయిని ప్రేమించానని నా మీద పెరిగిన మా అమ్మాయి (కాంచన) అమె

పెరికాడు (చంద్రమోహన్) కలిసి నన్ను ఏడిపించాలని 'కల్యాణమే, వైభోగమే' అని పాటపాడుతూ అల్లరి చేస్తారన్నమాట!' అంటూ ఆసందర్భం వివరించాడు కృష్ణ. 'హోహో, యిది ఏ చిత్రంలోసార్? 'శ్రీ ప్రొడక్షన్స్ కొత్త చిత్రంలో. పేరింకా పెట్టలేదు!' అంటూ లేచివెళ్లాడు కృష్ణ ఆ ఫ్లోర్‌లోకి.

*　　*　　*

గున్నమావి, పన్నజాజి కూడుకుంటే ఒకఅందం అన్నారు కాంతారావు. 'ఉహూ!' అంది వాణిశ్రీ 'మెరుపుతీగ, కారుమబ్బు ఒరుసుకుంటే ఒక అందం' అన్నారాయన మళ్లీ 'అలాగా!' అంటూ వాణిశ్రీ కళ్లు పెద్దవి చేసిచూసింది. 'నావెంట నువ్వుంటే నీ జంట నేనుంటే నీకేఅందం—నీకే అందం' కొనసాగిస్తూ కాంతారావు వాణిశ్రీని వాటేసుకోబోయారు. అమ్మాయి అంత సులభంగా చిక్కుతుందా? 'ఊఁ' అని తప్పించుకుంది. 'కట్' అన్నారు దర్శకుడు హనుమాన్ కృష్ణమూర్తి. 'బ్రహ్మాండం!' అన్నారు భావనారాయణ. గౌరీ ఆర్ట్ ఫిలిమ్స్‌వారు నిర్మిస్తున్న 'దేవుని గెలిచిన మానవుడు' జానపద చిత్రానికి సంబంధించిన యీ పాటకు 'చక్కిలిగిలి పెట్టాలనీ, చెక్కిలిని తట్టాలనీ—హాయిగా ఆడాలనీ, ఆశాశానా వున్నది' అనేది పల్లవి సి. నారాయణరెడ్డి రాశారు. పి. బి. శ్రీనివాస్, జానకి పాడిన యీ గీతానికి రాజన్ నాగేంద్ర సంగీతం సమకూర్చారు. ఇంతవరకు ఆరురీళ్లు తయారయింది యీ చిత్రం. కథ, సంభాషణలు: పాలగుమ్మి పద్మరాజు, పాటలు: సి. నారాయణరెడ్డి, ఫోటోగ్రఫీ, కళ: నరసింహారావు, కూర్పు: రాజన్, సహాయ దర్శకుడు: కె. గోపాలకృష్ణ, కెమెరా చంద్రు — కాంతారావు, వాణిశ్రీ, రాజనాల, చలం, గీతాంజలి, రామకృష్ణ, జయంతి, ఛాయాదేవి, మిక్కిలినేని, మాలతి మున్నగువారు నటిస్తున్నారు.

*　　*　　*

షాట్ అయింతర్వాత భావనారాయణగారిని 'మీరు వైజాగ్ వెళుతున్నారా?' అని అడిగారు కాంతారావు. 'అంటే మీరెవరూ రావడం లేదేమిటి? నీకూ, రాజనాలకీ టికెట్స్‌కూడ బుక్‌చేసేశానే!' అన్నారాయన. 'మేము వొస్తున్నాం. మీరు వొస్తున్నారో లేదోనని అడిగాను!—' అని ఆగి 'అక్కణ్నుంచి అలా అరకులోయ వెళదాం బావగారూ, నేనెప్పుడూ చూడలేదు!' అన్నారు కాంతారావు. భావనారాయణగారిని 'బావగారూ' అని పిలవడం ఆయనకి అలవాటు. ఆ బావగారు బదులు చెబుతూ 'ఈ ట్రిప్పులో కాదు, మనకి ఎలాగూ అవుట్‌డోర్ షూటింగ్ ఉందక్కడ అప్పుడువెళదాం!' అన్నారు 'అరకులోయ ఏమిటి. ఎక్కడుందది?' అడిగింది వాణిశ్రీ 'బ్యూటీ స్పాట్ విశాఖపట్నానికి అవతల వుంది' అన్నాను. 'అంత బాగుంటుందేమిటి?' అడిగింది మళ్లీ. 'బాగుండటమా, ప్రకృతి అద్భుత సౌందర్యాన్ని చూడాలంటే అక్కడే చూడాలి మరి!' అన్నారెవరో అపరిచిత వ్యక్తి.

*　　*　　*

శ్రీ జ్యోతి ప్రొడక్షన్స్ అనే కొత్త సంస్థ 'ముగ్గురు మరాఠీలు' జానపదచిత్రం నిర్మించనున్నది. గుమ్మడి, కృష్ణకుమారి, శోభన్‌బాబు, రాజశ్రీ, బాలయ్య, రామకృష్ణ, పద్మనాభం, ప్రభాకరరెడ్డి,



'వసంతసేన'లో పద్మిని

మిక్కిలినేని, పెరుమాళ్ళు, జి వరలక్ష్మి, జ్యోతి ముఖ్యభూమికలు పోషించేందుకు యింతవరకు ఎన్నుకోబడివారు. జయరాం అనే నూతన హాస్యనటుడు యీ చిత్రం ద్వారా పరిచయం చేస్తున్నారు. నిర్మాతలు. సీనుగుమాటి కోటయ్యచౌదరి, గుడివాడి కృష్ణస్వామి. సంభాషణలు: బి.యల్.ఎన్. ఆచార్య రాస్తున్నారు. కళ: వాలి, సంగీతం. టి. వి. రాజు నిర్వహించే యీ చిత్రానికి పి. సాంబశివరావు దర్శకత్వం వహిస్తున్నారు. మేనెలనుంచి యీ చిత్రం సెట్స్‌కు వెళుతుంది.

*　　*　　*

శ్రీ పి. సాంబశివరావు దర్శకత్వం నెరపుతున్న హైదరాబాద్ మూవీస్‌వారి 'అర్ధరాత్రి' చిత్రం పూర్తికావచ్చింది. కొత్త పోకడలతో, చక్కని కథా సంవిధానంతో రూపొందించబడుతున్న యీ చిత్రంలో జగ్గయ్య, భారతి, రాధిక, రావి కొండలరావు, చదలవాడ, పెరుమాళ్ళు, ప్రసాద్ మున్నగువారు నటిస్తున్నారు. రచన: ఆరుద్ర, సంగీతం: వేణు, కళ రాజేంద్రకుమార్, కెమెరా: జె. సత్యనారాయణ, నిర్మాణ - పి. గంగాధరరావు ఈ చిత్రం ఆంధ్రలో ప్రీమియర్ ఫిలిమ్స్ ద్వారా విడుదల అవుతుంది.

*　　*　　*

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిలిమ్ అవార్డులు ప్రకటించింది. 1966 వ సంవత్సరానికి బాబూసివారి 'రంగులరాట్నం' ఉత్తమ చిత్రంగా ఎన్నిక అయింది. ద్వితీయ ఉత్తమచిత్రంగా అన్నపూర్ణావారి 'చిలకా—గోరింక', తృతీయ ఉత్తమ చిత్రంగా జగపతీవారి 'ఆస్తిపరులు' ఎన్నుకోబడినవి. ఈమూడు చిత్రాలకు వరుసగా స్వర్ణనంది, రజితనంది, కాంస్యనంది బహూకరించబడుతవి.

ఉత్తమ కథారచయితగా శ్రీ పాలగుమ్మి పద్మరాజు (రంగులరాట్నం), ద్వితీయ ఉత్తమ కథారచయితలుగా శ్రీయుతులు ఆత్రేయ, ప్రత్యగాత్మ (చిలకా—గోరింక)లు ఎన్నుకోబడివారు.



'అందంకోసం పందెం'లో కాంతారావు, కాంచన

'రంగులరాట్నం' చిత్రానికి నిర్మాత దర్శకుడు బి యన్ రెడ్డి. నాయకి అంజలీదేవి, నాయకుడు చంద్రమోహన్. 'చిలకా గోరింక' చిత్రానికి నిర్మాత దర్శకుడు కె. ప్రత్యగాత్మ నాయకి కృష్ణకుమారి, నాయకుడు కృష్ణంరాజు. 'ఆస్తిపరులు' చిత్రానికి నిర్మాత వి బి రాజేంద్రప్రసాద్. దర్శకుడు: వి. మధుసూదనరావు. నాయకి జయలలిత, నాయకుడు నాగేశ్వరరావు.

ఈ అవార్డుల ఫంక్షన్ తెలుగు ఉగాది రోజున ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యాన రాజధానిలో జరుగవలసివుంది. కాని, ఆ సమయాన ఢిల్లీలో ముఖ్యమంత్రుల సభ జరుగుతున్నందున ఈనెల 19 వ శ్రీరామనవమి నాడు నిర్ణయించారు.

—మోహన్‌కుమార్



'పిక్నిక్'లో విజయలలిత, కృష్ణ　　(ఫోటో: రూప)

ప్రేమజ్యోతి

నవల. ఇద్దరు యువతీ యువకులు గాఢంగా ప్రేమించుకున్నారు. భవిష్యత్తును మధురంగా వూహించుకున్నారు. దురదృష్టం కొద్దీ తప్పిపోయారు. యుద్ధం వచ్చింది. మళ్ళీ కలుసుకున్నారు. నాయిక ఓల్గా ఇందులో వీరవనిత! దేశ సౌభాగ్యం కోసం ప్రాణాల నర్పించింది. 'ది లయిట్ ఆఫ్ ఎ డిస్టెంట్ స్టార్' అనే చెకోవ్‌స్కీ రచనకు ఇది శ్రీ రెంటాల గోపాలకృష్ణ అనువాదం. అనువాదం సరళంగాను సహజంగాను ఉంది. పుస్తకం చేత బుచ్చుకుంటే పూర్తిగా చదివించే నవల. 393 పేజీల నవల వెల నాలుగు రూపాయిలు. ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

పొతూరి పంచాంగం

శ్రీ పొతూరి సుబ్బరాయశాస్త్రి కృతమైన ప్లవంగనామ సంవత్సర పంచాంగం మా కార్యాలయం చేరింది. ఇందులో, సంవత్సర ఫలితాల దగ్గర్నుంచి శుభాశుభ సమయాలవరకు అన్నీ పొందుపరచారు. వెల తెలియదు. శ్రీ పొతూరి సుబ్బరాయ శాస్త్రి, 147—11 డి, బాలాజీనగర్, మద్రాసు—14, కు రాస్తే ప్రతి లభిస్తుంది.

—సికరాజు

గౌరీ శతకము

శ్రీమతి కె. లలితాంబ కమ్మని నూట ఎనిమిది కంద పద్యాల్లో గౌరిని స్తోత్రం చేశారు. రచయిత్రి తమకిది ప్రథమ ప్రయత్నమని చెప్పుకున్నా ఉత్తమమైన సాధన ఈ శతక రచనలో కనిపిస్తుంది. వెల తెలియదు. ప్రతులకు శ్రీమతి కె. లలితాంబ, 3/49, రెండవ రోడ్డు, అనంతపురం.

శ్రీ విశ్వనాథ - సుప్రభాతమ్

శ్రీ కణ్వమ్ దక్షిణమూర్తి సంపాదకత్వంతో ప్రకాశించిన 'శ్రీ విశ్వనాథ—సుప్రభాతం'లో కాశీ విశ్వేశ్వరుడు సంస్కృతంలో స్తుతింపబడ్డాడు. ఈశ్వర భక్తులు సదా దగ్గరుంచుకోవలసిన 23 పేజీల పాకెట్ సైజు పుస్తకం. ప్రతులకు శ్రీకంఠం నందీశ్వర్, గోస్పాడ్, వయా—నంద్యాల. (ఆం. ప్ర.)

వనితాలోకం

(31 వ పేజీ తరువాయి)

రేళ్లనుంచి నా తల్లి మీ వియోగానికి ఎంతగానో పరితపిస్తోంది. నన్ను చూసుకుని కొంతగా సంతృప్తిపడి ఓదార్పు నొందుతూ వుంది. నేను కూడా దూరాయితే ఆమె భరించలేదు. వెంటనే తిరిగి ఇథియోపియా వెళ్ళిపోవాలి. నన్ను క్షమించండి'

—మూన్‌లిక్.

[మూన్‌లిక్ ఇథియోపియా తిరిగిరాగానే షీబారాణి కుమారుడికి రాజ్యాన్ని పట్టం గట్టింది. అతను సోలమాన్ వంశోద్ధారకుడు. అతని రాజ్యంలో ప్రజలందరూ నిత్యకల్యాణం పచ్చతోరణంగా జీవించారు. ఇథియోపియా రాజ్యంలో ప్రసిద్ధమైనది ఈ రాజవంశ చరిత్రయే. భారతదేశంలో భారతరామాయణాల్లా ఆదేశంలో ఈచరిత్రను చెప్పుకుంటారు. ఈ చరిత్రగ్రంథంలో ప్రతిపేజీలోను షీబారాణి గొప్పతనము, సోలమాన్ రాజు ప్రతిభ ప్రస్ఫుటమవుతుంది.]

'దేవుడి దయవల్ల ఇథియోపియా రాజ్యానికి నేను ఇప్పుడు చక్రవర్తి నయ్యాను. మూడువేల సంవత్సరాల నుంచి స్థిరమైన చరిత్ర నిలుపుకున్న దేశం ప్రపంచంలో ఇదొక్కటే. ఫ్రాన్సు, జర్మనీ కలిస్తే ఎంతో, మా రాజ్యం అంత. కొండకోనల్లోనూ, విశాల ప్రదేశాల్లోను వికసితమయిన మా రాజ్యం ప్రకృతి రమణీయకతకు ప్రతిబింబమై వుంది. అంతకంటే మించిన మా ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాన్ని తలుచుకున్నప్పుడు పరవశం కలుగుతూ వుంటుంది. హీబ్రూ సాహిత్యంలో 'బుద్ధికి బృహస్పతి' వంటివాడని లోకవ్యాప్తంగా కీర్తిని గడించుకున్న సోలమాన్‌రాజు మా వంశానికి చెందినవాడని గర్విస్తూ వుంటాము!'

—హైలె సెలేషియా.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S.Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

